




www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

# నవభూమి

ANUKSHANAM

NAVABHOOMI TELUGU DAILY

నవతరం తెలుగు దినపత్రిక








Published from Hyderabad and Vijayawada


ఎడిటర్ : అజీద్

హైదరాబాద్ | 25 సోమవారం | ఆగస్టు 2025 | పేజీలు 12 | వెల: రూ.6 | సంపుటి:2 సంచిక: 341

Navabhoomi daily fallows..

Circulated at: Hyderabad, Rangareddy, Adilabad, Karimnagar,Warangal,Khammam, Nalgonda, Mahabubnagar,Medak, Nizamabad, Krishna,Guntur,Easrt Godavari, West Godavari,Prakasam, Nellore,Srikakulam,Vizianagaram,Visakhapatanam,Kurnool,Chittoor,Kadapa,and Anantapur


## అంతరిక్షం నుంచి భారత్ చాలా అందంగా కనిపించింది: శుభాన్షు



3

## వరకట్న మరణం కేసులో నిందితుడిపై పోలీసుల కాల్పులు



3

## బుల్లెట్ బండిపై బిహార్ వీధుల్లో రాహుల్ గాంధీ, తేజస్వి యాదవ్..



3

# అంతర్జాతీయ స్థాయికి తెలుగు సినిమా

- పరిశ్రమలో వ్యవస్థలను నియంత్రిస్తామంటే సహించం: సీఎం రేవంత్
- సినిమా పరిశ్రమకు మానిటరింగ్ అవసరమని సీఎం సూచన
- వివిధ అంశాల్లో నైపుణ్యాల పెంపు కోసం ఒక కార్పస్ ఫండ్ ఏర్పాటు
- కార్మికుల సమ్మె విరమణకు చొరవ చూపి పరిష్కరించా
- నిర్మాతలు, కార్మికులు, ప్రభుత్వం కలిసి ఒక పాలసీ తీసుకురావాలి
- సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన తెలుగు సినిమా నిర్మాతలు, దర్శకులు



2

హైదరాబాద్-నవభూమిబ్యూరో

తెలుగు సినిమా పరిశ్రమ అంతర్జాతీయ స్థాయికి వెళ్లిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. సినిమా పరిశ్రమకు మానిటరింగ్ అవసరమని సూచించారు. పరిశ్రమకు ఏం కావాలో ఒక కొత్త పుస్తకాన్ని రాసుకుందామని చెప్పుకొచ్చారు. పరిశ్రమలో వ్యవస్థలను నియంత్రిస్తామంటే తమ ప్రభుత్వం సహించదని.. అందరూ చట్ట పరిధిలో పని చేయాల్సిందేనని స్పష్టం చేశారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.

ఆదివారం జూబ్లీహిల్స్ నివాసంలో సీఎం రేవంత్‌రెడ్డిని తెలుగు సినిమా నిర్మాతలు, దర్శకులు కలిశారు. వారితో పాటు సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు ఉన్నారు. నిర్మాతలు అల్లు అరవింద్, డి.సురేష్ బాబు, జెమిని కిరణ్, స్రవంతి రవికిశోర్, నవీన్ ఎర్నేని, వంశీ, బాపినీడు, డీవీవీ దానయ్య, వంశీ, గోపీ, చెరుకూరి సుధాకర్, సాహు, అభిషేక్ అగర్వాల్, విశ్వ ప్రసాద్, అనిల్ సుంకర, శరత్ మరార్, ఎన్వీ ప్రసాద్, ఎస్కేన్, రాధామోహన్, దాము, దర్శకులు త్రివిక్రమ్ శ్రీనివాస్, బోయపాటి శ్రీనివాస్, కొరటాల శివ, సందీప్ రెడ్డి వంగా, వంశీ పైడిపల్లి, అనిల్ రావిపూడి, వెంకీ కుడుముల, తదితరులు కలిసిన వారిలో ఉన్నారు.

**సినిమా పరిశ్రమకు పూర్తి సహకారం...**

'సినిమా పరిశ్రమలో చక్కటి పని వాతావరణం ఉండాలి. సినిమా కార్మికులను కూడా పిలిచి మాట్లాడుతా. ప్రభుత్వం నుంచి సినిమా పరిశ్రమకు పూర్తి సహకారం ఉంటుంది. పరిశ్రమలోకి కొత్తగా వచ్చే వారికి నైపుణ్యాలు పెంచేలా చర్యలు తీసుకోవాలి. పరిశ్రమలో వివిధ అంశాల్లో నైపుణ్యాల పెంపు కోసం ఒక కార్పస్ ఫండ్ ఏర్పాటు చేస్తే బాగుంటుంది. స్కిల్ యూనివర్సిటీలో సినిమా పరిశ్రమ కోసం కావాల్సిన ఏర్పాట్లు చేస్తాం. తెలంగాణలో ముఖ్యమైన పరిశ్రమ సినిమా పరిశ్రమ. పరిశ్రమలో వివాదం వద్దనే కార్మికుల సమ్మె విరమణకు చొరవ చూపించాను. పరిశ్రమలో నిర్మాతలు, కార్మికుల విభాగంలో సంస్కరణలు అవసరం. కార్మికుల విషయంలో నిర్మాతలు మానవత్వంతో వ్యవహరించాలి. నిర్మాతలు, కార్మికులు, ప్రభుత్వం కలిసి ఒక పాలసీ తీసుకువస్తే బాగుంటుంది. సినీ కార్మికులను, నిర్మాతలను కూడా మా ప్రభుత్వం కాపాడుకుంటుంది. పరిశ్రమ విషయంలో నేను న్యూట్రల్‌గా ఉంటా. హైదరాబాద్‌లో అంతర్జాతీయ సినిమాల చిత్రీకరణ కూడా జరుగుతోంది. తెలుగు సినిమాల చిత్రీకరణ ఎక్కువగా తెలంగాణ రాష్ట్రంలోనే జరిగేలా

# ఆవిష్కరణలకు కేంద్రంగా తెలంగాణ

- బయోడిజైన్స్, లైఫ్ సైన్సెస్, మెడికల్ టెక్నాలజీలకు తెలంగాణ హబ్
- 'తెలంగాణ రైజింగ్ 2047' నినాదంతో ఆర్థిక శక్తి దిశగా అడుగులు
- గచ్చిబౌలిలో ఏఐజీ ఆసుపత్రిలో బయోడిజైన్ సమ్మిట్ ఘన ప్రారంభం
- ఇన్నోవేషన్ ఆఫ్ భారత్ - ది బయోడిజైన్ బ్లూప్రింట్ ఆవిష్కరణ
- స్వదేశీ పరిశోధనల ద్వారానే ఆరోగ్య సమస్యలకు పరిష్కారం
- విద్యా సంస్థలు-పరిశోధన కేంద్రాల అనుసంధానంపై సీఎం దృష్టి
- లైఫ్ సైన్సెస్ రంగంలో తెలంగాణ ప్రత్యేక గుర్తింపు సాధన
- డయాగ్నస్టిక్స్, సర్జికల్ ఎక్విప్‌మెంట్స్‌లో భారీ పెట్టుబడుల ప్రవాహం

2

హైదరాబాద్-నవభూమిబ్యూరో

హైదరాబాద్‌లోని ఏఐజీ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఆసియా పసిఫిక్ బయో డిజైన్ ఇన్నోవేషన్ సమ్మిట్ 2025' శనివారం ఘనంగా ప్రారంభమైంది. ఈ సమ్మిట్‌లో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్రం బయోటెక్నాలజీ, ఫార్మా, మెడికల్ టెక్నాలజీ రంగాల్లో ఆవిష్కరణలకు అన్ని విధాల మద్దతు ఇవ్వడానికి నిబద్ధతతో పని చేస్తుందని స్పష్టం చేశారు. ఈ వేదికగా ముఖ్యమంత్రి "ఇన్నోవేషన్ ఆఫ్ భారత్ ది బయోడిజైన్ బ్లూప్రింట్" ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. "భారతదేశంలో ఆరోగ్య సమస్యల పరిష్కారానికి స్వదేశీ పరిశోధనలు అత్యవసరం. హైదరాబాద్ ఇప్పటికే మాన్యుఫాక్చరింగ్, మెడికల్ రీసెర్చ్ రంగాల్లో కేంద్రంగా ఎదుగుతోంది. ఇప్పుడు బయోడిజైన్ విధానం ద్వారా క్లినికల్ అవసరాలను తీర్చే



పరికరాలు, డిజిటల్ హెల్త్ సొల్యూషన్లు, శస్త్రచికిత్స పరికరాలు అభివృద్ధి చేయగలుగుతాం" అని అన్నారు. విద్యా సంస్థలు, పరిశోధన కేంద్రాలు, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, కార్పొరేట్ భాగస్వామ్యంతో అనుసంధానం చేస్తాం. ఇప్పటి వరకు మన ప్రతిభ ఇతర దేశాల కోసం పనిచేసింది. ఇకపై మన మేధస్సు దేశ ప్రజల ఆరోగ్య భద్రతకు ఉపయోగపడాలి అని అన్నారు. అలాగే.. తెలంగాణ ఇప్పటికే లైఫ్ సైన్సెస్ రంగంలో జాతీయస్థాయిలో ప్రత్యేక



# సురవరానికి తుది వీడ్కోలు

- సురవరానికి తుది వీడ్కోలు
- ప్రజల సందర్శనార్థం సీపీఐ ఆఫీసులో భౌతికకాయం
- రేవంత్, చంద్రబాబు, వెంకయ్య సహా ప్రముఖుల నివాళి
- అధికార లాంఛనాలతో అంతిమ యాత్ర
- గాంధీ వైద్య కళాశాలకు భౌతిక కాయం అప్పగింత
- సురవరం పేరు నిలిచిపోయేలా చేస్తాం: సీఎం రేవంత్
- సుధాకర్‌రెడ్డి మృతి తీరని లోటు: ఏపీ సీఎం చంద్రబాబు

2



# మేడిపల్లిలో దారుణం

**భార్యను చంపి రంపంతో శరీరాన్ని ముక్కలు ముక్కలు చేసి మూసీలో పారేసిన దుర్మార్గుడు**

- ప్రేమ పేరుతో వివాహం - కొన్నేళ్లకే దారుణం
- ఐదు నెలల గర్భిణీ అయిన భార్యను రంపంతో నరికి హతమార్చిన భర్త
- ముక్కలుగా చేసి కవర్లలో పెట్టి మూసీ నదిలో వదిలిన శరీర భాగాలు
- మొండం ఇంట్లో ఉండటంతో బయటపడిన అమానవీయ నేరం
- స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరిక
- నిందితుడు మహేందర్ రెడ్డి అరెస్టు - ప్రణాళికాబద్ధ హత్య అనుమానం
- ప్రేమించి పెళ్లి చేసుకున్నా.. పెళ్లి తర్వాత చిత్రహింసలే మిగిలిన జీవితం



2

మేడిపల్లి(హైదరాబాద్)- నవభూమి:

గర్భవతని చూడకుండా.. రంపంతో ముక్కలు ముక్కలుగా నరికి.. మేడిపల్లిలో భర్త దారుణం.. మేడ్చల్ జిల్లా జరిగిన అమానవీయ ఘటన కలకలం రేపుతోంది. మేడిపల్లి పరిధిలోని బాలాజీహిల్స్ కాలనీలో నివసిస్తున్న ఓ వ్యక్తి గర్భిణీ అయిన భార్యను అతి క్రూరంగా హతమార్చిన ఘటన స్థానికులను తీవ్రంగా కలచివేస్తోంది. రంపంతో భార్యను ముక్కలు ముక్కలుగా కోసి శరీర భాగాలను మూసీ నదిలో పడేశాడు. దంపతుల మధ్య కొన్నాళ్లుగా చెలరేగుతున్న కలహాలే హత్యకు దారి తీశాయని పోలీసులు అనుమానిస్తున్నారు. వికారాబాద్ జిల్లా కామారెడ్డి గూడకు చెందిన ఈ దంపతులు కొన్నాళ్ల కిందటే హైదరాబాద్‌లోని బోడుప్పల్ ప్రాంతానికి వలస వచ్చారు. వికారాబాద్ జిల్లా కామారెడ్డిగూడకు చెందిన స్వాతి (వయస్సు 25), మహేందర్ రెడ్డి ఇరువురూ ప్రేమించి

ప్రస్తుతం జరుగుతున్న ఉపరాష్ట్రపతి ఎన్నికల వేళ బీజేపీ నాయకత్వం వైసీపీ మద్దతు కోరటం.. వెంటనే జగన్ ఆమోదించటం ఏపీ రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది. బీజేపీ నాయకత్వంలోని కూటమి లో టీడీపీ, జనసేన భాగస్వాములుగా ఉన్నాయి. %ూఙజవతీఅంవఎవత్ ౹ాశీషవతీవస ఎఎ: 00:14 ాశ్రీంశీ =ఘుఙ ఋజ%-2025 కౌన్సిలింగ్, నియామకాలపై ప్రభుత్వం తాజా నిర్ణయం..!! దీంతో.. జగన్ మరింత ముందుకు వెళ్లే ప్రయత్నాలు చేస్తున్నారు. వైసీపీ సోషల్ మీడియా విభాగం మరింత పటిష్ఠం చేయాలని నిర్ణయించారు. సెప్టెంబర్ తొలి వారంలో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేయాలని డిసైడ్ అయ్యారు. ఇదే సమయంలో ఢిల్లీ కేంద్రంగానూ వైసీపీ కొత్తగా ఐటీ విభాగం ఏర్పాటు చేసింది. ప్రత్యేకంగా సిబ్బందిని కేటాయించింది. ఈ కేంద్రం నిర్వహణా బాధ్యత లను ఎంపీ గురుమూర్తికి అప్పగించారు. ఏపీలో కూటమి ప్రభుత్వం నిర్ణయాలు..

# బాలకృష్ణకు అరుదైన అంతర్జాతీయ గౌరవం

- తొలి భారతీయ నటుడిగా రికార్డ్
- హీరోగా 50 ఏళ్లు పూర్తి చేసుకున్నందుకు ఈ పురస్కారం
- వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ నుంచి గోల్డ్ ఎడిషన్ గుర్తింపు
- ఈ ఘనత అందుకున్న తొలి భారతీయ నటుడిగా రికార్డ్
- ఆగస్టు 30న హైదరాబాద్‌లో ఘన సన్మాన కార్యక్రమం




హైదరాబాద్-నవభూమిబ్యూరో

నటసింహం నందమూరి బాలకృష్ణ తన సుదీర్ఘ సినీ ప్రస్థానంలో ఒక అరుదైన అంతర్జాతీయ గౌరవాన్ని అందుకున్నారు. భారతీయ సినీ పరిశ్రమలో కథానాయకుడిగా 50ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా, బ్రిటన్ కు చెందిన ప్రతిష్ఠాత్మక 'వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్' ఆయనకు 'గోల్డ్ ఎడిషన్ రికగ్నిషన్' పురస్కారాన్ని ప్రకటించింది. ఈ మైలురాయిని చేరుకుని, ఈ గౌరవాన్ని పొందిన తొలి భారతీయ నటుడిగా బాలకృష్ణ చరిత్ర సృష్టించారు. యాభై ఏళ్ల పాటు హీరోగా కొనసాగడం అనేది భారతీయ చలనచిత్ర పరిశ్రమలో అరుదైన విషయం. ఈ విశేషమైన ఘనతను గుర్తించిన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ, బాలకృష్ణ సినీ ప్రయాణాన్ని ప్రశంసిస్తూ ఈ పురస్కారాన్ని ప్రకటించినట్లు తెలుస్తోంది. ఈ చారిత్రాత్మక విజయాన్ని పురస్కరించుకుని ఆగస్టు 30వ తేదీన హైదరాబాద్‌లో ఒక భారీ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ వేడుకలో బాలకృష్ణకు అధికారికంగా పురస్కారాన్ని అందజేయనున్నారు. ఈ వార్త తెలియగానే ఆయన అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# పంజాబ్‌లో పేలిన గ్యాస్ ట్యాంకర్.. ఏడుగురు దుర్మరణం

- ట్రక్కును ఢీకొట్టడంతో పేలుడు
- భారీగా ఎగిసిపడ్డ మంటలు
- ఘటనా స్థలంలోనే ఇద్దరు, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఐదుగురు మృతి




2

పంజాబ్-నవభూమి ప్రతినిధి

పంజాబ్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. శుక్రవారం రాత్రి ఓ ఎల్పీజీ గ్యాస్ ట్యాంకర్, ట్రక్కు ఢీ కొన్నాయి. దీంతో గ్యాస్ ట్యాంకర్ పేలిపోయింది. భారీగా మంటలు ఎగిసిపడ్డాయి. ఈ ఘటనలో ఇద్దరు అక్కడికక్కడే చనిపోయారు. ఆదివారానికి మృతుల సంఖ్య ఏడుకు చేరింది. గాయాలపాలైన మరో పదిహేను మంది ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. హెూషియార్‌పూర్ జిల్లాలోని మండియాలాలో ఈ ఘోర ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంపై డిప్యూటీ కమిషనర్ ఆషికా జైన్ స్పందిస్తూ.. ప్రమాద సమాచారం అందిన వెంటనే వేగంగా స్పందించామన్నారు. ఘటనాస్థలానికి అగ్నిమాపక వాహనాలు, అంబులెన్స్‌లు పంజాబ్ పోలీసులు చేరుకుని బాధితులకు సాయం అందించారు. గాయపడిన వారిని అంబులెన్స్‌లలో సమీప ఆసుపత్రులకు తరలించినట్లు వెల్లడించారు. ట్రక్కును ఢీ కొట్టడంతో ట్యాంకర్ నుంచి

# క్రికెట్‌కు వీడ్కోలు పలికిన పుజారా

- అన్ని ఫార్మాట్ల నుంచి రిటైర్మెంట్ తీసుకుంటున్నట్లు ప్రకటన
- క్రికెట్ జర్నీలో సహకరించిన ప్రతీ ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు
- వంద టెస్టులు ఆడి 7 వేలకు పైగా పరుగులు చేసిన వెటరన్ క్రికెటర్



2

న్యూఢిల్లీ-నవభూమి ప్రతినిధి


భారత క్రికెట్ జట్టు మాజీ ఆటగాడు ఛతేశ్వర్ పుజారా రిటైర్మెంట్ ప్రకటించాడు. అన్ని ఫార్మాట్లకూ వీడ్కోలు పలుకుతున్నట్లు సోషల్ మీడియా వేదికగా వెల్లడించాడు. భారత జట్టుకు ఆడాలన్న కలను నెరవేర్చుకోవడంలో తనకు సహకరించిన ప్రతీ ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నాడు.

**పుజారా వీడ్కోలు సందేశం ఇదే..**

"భారత జెర్సీ ధరించడం, మైదానంలో జాతీయ గీతం ఆలపించడం, జట్టు కోసం అత్యుత్తమ ప్రదర్శన ఇచ్చేందుకు ప్రయత్నించడం.. ఇవన్నీ గర్వకారణం. అయితే, ఏదో ఒకరోజు వీటికి ముగింపు పలకాల్సిందే. ఆ సమయం వచ్చేసింది. అన్ని ఫార్మాట్ల క్రికెట్ నుంచి రిటైర్ అవుతున్నా. రాజ్‌కోట్ పట్టణం నుంచి కుటుంబంతో కలిసి వచ్చిన ఓ కుర్రాడు.. భారత క్రికెట్‌లోకి అడుగు పెట్టాలనే కలను నెరవేర్చుకున్నాడు. ఈ ప్రయాణంలో ఎన్నో అనుభవాలు, ఎందరో సహకరించారు.. ప్రతీ ఒక్కరికీ నా ధన్యవాదాలు. బీసీసీఐ, సౌరాష్ట్ర క్రికెట్ అసోషియేషన్‌కు

# ఎరువుల బ్లాక్ మార్కెట్‌పై చంద్రబాబు సీరియస్..

**ధరలు పెంచితే కఠిన చర్యలే!**



అమరావతి-నవభూమి ప్రతినిధి

రాష్ట్రంలో ఎరువుల ధరలను కృత్రిమంగా పెంచి రైతులను ఇబ్బందులకు గురిచేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులు నష్టపోకూడదని, ఎరువుల బ్లాక్ మార్కెట్‌పై ఉక్కుపాదం మోపాలని అన్నారు. ఆదివారం రాష్ట్రంలో ఎరువుల లభ్యత, సరఫరా పరిస్థితిపై ఆయన ఉన్నతాధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీతో పాటు వ్యవసాయ, విజిలెన్స్

2లో

# ఒకే ఇంట్లో నలుగురు అక్కాచెల్లెళ్లకు ప్రభుత్వ ఉద్యోగాలు

- పేదరికాన్ని జయించిన గౌరమ్మ కుటుంబం
- భర్త మరణంతో బాధ్యతలతో పోరాడిన తల్లి
- కూలి పనులతో పిల్లల చదువు ముందుకు నడిపిన గౌరమ్మ
- అక్క వీణా - కుటుంబంలో తొలి కానిస్టేబుల్
- వాణి - 2016లో టీచర్ ఉద్యోగం సాధన
- వనజాక్షి -ఇటీవల కానిస్టేబుల్‌గా ఎంపిక
- శిరీష -డీఎస్సీ పరీక్షలో ఎస్జీటీ పోస్టుకు ఎంపిక
- నలుగురూ ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి చరిత్ర సృష్టి

2



చిత్తూరు- నవభూమిబ్యూరో

ప్రభుత్వ ఉద్యోగం సాధించడమనేది నేటి యువతకు ఒక కల. అయితే ఒకే ఇంట్లో ఇద్దరు అక్కాచెల్లెల్లు.. లేదా ఇద్దరు అన్నదమ్ములు లేదా అక్కాతమ్ముడు.. భార్యాభర్తలు.. ఇలా ఓ కుటుంబంలో ఏకంగా ముగ్గురు.. కూడా గవర్నమెంట్ ఉద్యోగాలకు ఎంపిక అయిన సంఘటనలు చూశాం. కానీ ఒకే కుటుంబంలో ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది ఎంపిక కావడం మాత్రం చాలా తక్కువ గానే చూసుంటాం. ఈ అసాధారణ విషయాన్ని చేసి చూపించారు ఆంధ్రప్రదేశ్ లోని చిత్తూరు జిల్లా వాసులు. ఒకే కుటుంబంలో ముగ్గురు, నలుగురు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపిక కావడం అరుదుగా జరిగే అద్భుతం.

## నవ వార్త



# సురవరానికి తుది వీడ్కోలు

హైదరాబాద్-నవభూమిబ్యూరో
సీపీఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్‌రెడ్డికి ప్రభుత్వం అధికార లాంఛనాలతో తుది వీడ్కోలు పలికింది. గచ్చిబౌలిలోని కేర్ ఆస్పత్రి నుంచి ఉదయం 10 గంటలకు హిమాయత్‌నగర్‌లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయం మఖ్దూం భవన్‌కు ఆయన భౌతిక కాయాన్ని తీసుకువచ్చారు. అక్కడ ప్రజలు, కార్యకర్తల సందర్శనార్థం ఉంచారు. రాజకీయాలకు అతీతంగా వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజా సంఘాల నాయకులు, ప్రముఖులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సుధాకర్‌రెడ్డి భౌతిక కాయానికి నివాళులర్పించారు. మధ్యాహ్నం 3 గంటలకు సురవరం భౌతిక కాయానికి పోలీసులు గౌరవ వందనం చేశారు. అనంతరం సుధాకర్‌రెడ్డి భౌతిక కాయాన్ని గాంధీ వైద్య కళాశాలకు అప్పగించేందుకు అంతిమ యాత్ర మొదలైంది. ఇందులో భాగంగా హిమాయత్‌నగర్ వై జంక్షన్ వరకు పోలీసుల మార్చ్ సాగింది. అక్కడి నుంచి రెడ్ వాలంటీర్లు కవాతు చేశారు. నారాయణగూడ చౌరస్తా, చిక్కడపల్లి, ఆర్టీసీ క్రాస్‌రోడ్స్, ముషీరాబాద్ మీదుగా యాత్ర సాగింది. సాయంత్రం 4.45 గంటలకు సురవరం భౌతిక కాయాన్ని గాంధీ మెడికల్ కాలేజీకి అప్పగించారు. ఈ సందర్భంగా విప్లవ జోహార్లు అంటూ కార్యకర్తలు పాటలు పాడుతూ సుధాకర్‌రెడ్డికి కడసారి వీడ్కోలు పలికారు.
సీపీఐ దిగ్గజ నేత సురవరం సుధాకర్ రెడ్డి పేరును శాశ్వతంగా గుర్తుండేలా చేస్తామని, ఈ మేరకు క్యాబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రజలకు ఆదర్శంగా నిలిచిన వారిని తమ ప్రభుత్వం గుర్తిస్తుందన్నారు. మఖ్దూం భవన్‌లో సుధాకర్‌రెడ్డి భౌతిక కాయానికి రేవంత్ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు.

## జ్ఞానానికే అంకితమైన జీవితం..



శ్రీరంగపట్టణం-నవభూమి:కర్ణాటక రాష్ట్రం శ్రీరంగపట్టణం తాలూకా హరళహళ్లిలో ఒక ప్రత్యేకమైన ఇల్లు ఉంది. సాధారణంగా అది ఇల్లు మాత్రమే కాదు, లక్షలాది పుస్తకాలతో నిండిన జ్ఞాన భాండాగారం. పరిశోధకులు, రచయితలు, ఉపాధ్యాయులు, విమర్శకులు, పోటీ పరీక్షల అభ్యర్థులు ఎప్పుడూ కిటకిటలాడే ఈ స్థలం.. నిజంగా ఒక సజీవ విశ్వవిద్యాలయంలా అనిపిస్తుంది. ఇక్కడ నవలలు, సాహిత్యం, పురాణాలు, విజ్ఞానం, టెక్నాలజీ, సినిమాలు, క్రీడలు ఇలా ఏ రంగమైనా పుస్తకం లభిస్తుంది. 8 విదేశీ భాషల్లోనూ, 22 భారతీయ భాషల్లోనూ సుమారు 15 లక్షల పుస్తకాలు ఈ గ్రంథాలయంలో ఉన్నాయి. ఈ మహా సంపదను సేకరించింది ఒక్కరే మండ్య జిల్లా కెన్నాళ్లు గ్రామానికి చెందిన అంకేగౌడ (76). -పుస్తకాలపై పుట్టిన మక్కువ కాలేజీ రోజుల్లో పుస్తకాలు సులభంగా దొరకకపోవడంతో, "నాకు సొంతంగా పుస్తకాలు ఉండాలి" అనే ఆలోచన అంకేగౌడలో చిగురించింది. ఆ చిన్న కోరిక క్రమంగా అతని జీవిత లక్ష్యమైంది. 21 ఏళ్ల వయసులో మొదలైన ఈ పుస్తకాల సేకరణ, ఇప్పుడు ఐదు దశాబ్దాల మహాయజ్ఞంగా మారింది. -కష్టాల్లోనూ పుస్తకాల కోసం కృషి మండ్య చక్కెర పరిశ్రమలో 30 ఏళ్లు కార్మికుడిగా పనిచేసిన అంకేగౌడ, తన జీతంలో 80 శాతం పుస్తకాలకే ఖర్చు పెట్టేవారు. కొందరు దాతలు, పాఠకులు కూడా సహాయం చేస్తూ తమ వద్ద ఉన్న పుస్తకాలను ఇస్తుంటారు. అయినప్పటికీ, ఈ ప్రైవేట్ గ్రంథాలయం నడవడానికి సహాయకులను పెట్టుకునే స్తోమత లేకపోవడంతో, కుటుంబ సభ్యులే నిర్వహణ బాధ్యతలు చేపట్టారు. పుస్తకాల ఇల్లు ప్రజల గ్రంథాలయం ప్రతిరోజూ స్వయంగా పుస్తకాలను శుభ్రం చేయడం, సక్రమంగా పేర్చడం ఇవన్నీ అంకేగౌడే చేస్తారు. పాఠకుల కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, తన ఇల్లు జ్ఞానాన్ని పంచే గృహమయ్యేలా చూసుకుంటున్నారు. సమాజంలో చాలా మంది తమ సొంత ఆస్తులు, భవనాలు సేకరించడానికి జీవితాన్ని అర్పిస్తారు. కానీ అంకేగౌడ మాత్రం పుస్తకాలకే జీవితాన్ని అంకితం చేశారు. ఆయన కృషి వల్ల హరళహళ్లిలోని ఈ పుస్తకాల ఇల్లు, పుస్తక ప్రియులకు ఒక ఆశ్రయం, పరిశోధకులకు ఒక ఆభరణం, తెలుగు సహా అనేక భాషల అభ్యాసకులకు ఒక వరం అయింది.

## ఆ జిల్లాకు మహర్దశ.. 2 లైన్ల రోడ్లు 4 లైన్లుగా.. 4 లైన్ల రోడ్లు 6 లైన్లుగా.. జిల్లా చుట్టూ నేషనల్ హైవేలే..



వరంగల్-నవభూమి:గ్రేటర్ వరంగల్ చుట్టూ జాతీయ రహదారుల వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందుతోంది. గతంలో డబుల్ రోడ్లుగా ఉన్న జాతీయ రహదారులు ఇప్పుడు నాలుగు లైన్ల మార్గాలుగా మారనున్నాయి. ఇప్పటికే వరంగల్-హైదరాబాద్ జాతీయ రహదారి అంతక ముందు 4 లైన్లు ఉండి.. ప్రస్తుతం 6 లైన్ల మార్గంగా మారి వాహనదారులకు మెరుగైన ప్రయాణ అనుభవాన్ని అందిస్తోంది. దీనితో పాటు.. త్వరలో వరంగల్-కరీంనగర్ జాతీయ రహదారి కూడా నాలుగు లేన్‌ల రహదారిగా మారనుంది. ఇటీవలే వరంగల్-ఖమ్మం జాతీయ రహదారిని కూడా నాలుగు లేన్‌లుగా విస్తరించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విస్తరణ పనులు పూర్తయితే.. వరంగల్ ప్రాంతంలో రవాణా వ్యవస్థ గణనీయంగా మెరుగుపడుతుంది.

**వరంగల్ గుండా కొత్త ప్రాజెక్టులు..**

వరంగల్ మీదుగా వెళ్లే జాతీయ రహదారులు నగరానికి కనెక్టివిటీని పెంచుతున్నాయి. హైదరాబాద్ నుంచి వరంగల్ వెళ్ళే జాతీయ రహదారి-163, ఇప్పుడు ఆరు లేన్‌లుగా విస్తరించబడింది. ఈ మార్గం ఛత్తీస్‌గఢ్, వరంగల్, హైదరాబాద్ మీదుగా కొడంగల్ వరకు విస్తరించి ఉంది. ఇక.. వరంగల్ నుంచి కరీంనగర్ వెళ్ళే జాతీయ రహదారి-563ని కూడా నాలుగు లేన్‌లుగా విస్తరిస్తున్నారు. ఈ రహదారి జగిత్యాల, కరీంనగర్ జిల్లాలను కలుపుతూ ఖమ్మం వైపు వెళుంది.వరంగల్‌ను కేంద్రంగా చేసుకుని.. మహారాష్ట్ర నుంచి ఆంధ్రప్రదేశ్‌కు వెళ్ళే గ్రీన్‌ఫీల్డ్ హైవే కూడా నిర్మిస్తున్నారు. ఈ హైవే నాగ్‌పూర్ నుంచి విజయవాడ వరకు వెళ్తుంది. దీని మొత్తం పొడవు సుమారు 405 కిలోమీటర్లు. ఈ ప్రాజెక్టును రూ. 14,666 కోట్లతో నిర్మిస్తున్నారు. ఈ హైవే కుమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, హనుమకొండ జిల్లాల గుండా వెళ్తూ వరంగల్ను అనుసంధానిస్తుంది. ఈ ప్రాజెక్టులు పూర్తయితే.. వరంగల్ తెలంగాణకు మాత్రమే కాకుండా.. దేశవ్యాప్తంగా ఒక ముఖ్యమైన రవాణా కేంద్రంగా మారుతుంది.

**వరంగల్-ఖమ్మం హైవేకు గ్రీన్ సిగ్నల్..**

ఇటీవల వరంగల్-ఖమ్మం మధ్య ఉన్న జాతీయ రహదారి-563ని నాలుగు లేన్‌లుగా విస్తరించడానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మార్గంలో ట్రాఫిక్ నిరంతరం పెరుగుతోంది. ముఖ్యంగా మామునూరు ఎయిర్‌పోర్ట్ నిర్మాణం జరుగుతుండటంతో ట్రాఫిక్ మరింత పెరిగే అవకాశం ఉంది. ఈ మార్గం మామునూరు, వర్ధన్నపేట, తొర్రూర్ వంటి ప్రాంతాలను కలుపుతూ ఖమ్మం వరకు వెళ్తుంది. ఈ ప్రాజెక్టుల వల్ల వరంగల్ ప్రాంతంలో భూముల ధరలు పెరగడంతో పాటు.. ఉద్యోగ అవకాశాలు కూడా పెరుగుతాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇలా గ్రేటర్ వరంగల్ చుట్టూ నేషనల్ హైవేలే కనిపిస్తున్నాయి.

## బంగాళాఖాతంలో అల్పపీడనం.. రెండురోజులు భారీ వర్షాలు..

హైదరాబాద్-నవభూమి: తెలంగాణలో రాగల నాలుగు రోజులు తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వెల్లడించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. వాయువ్య బంగాళాఖాతం, ఒడిశా-పశ్చిమ బెంగాల్ తీర ప్రాంతాల్లో రాబోయే 24గంటల్లో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని చెప్పింది. ఈ క్రమంలో ఆదివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశాలున్నాయని చెప్పింది.
సోమవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు వర్షాలు పడే సూచనలున్నాయని పేర్కొంది.

## తెలంగాణలో గణేశ్ మండపాలకు ఉచిత విద్యుత్.. వీరికి మాత్రమే..



హైదరాబాద్-నవభూమి:తెలంగాణ ప్రభుత్వం ఎల్లప్పుడూ భక్తుల సౌకర్యం కోసం ముందుంటోంది. రాష్ట్ర వ్యాప్తంగా గణేశ్, దుర్గామాత మండపాలకు ఉచిత విద్యుత్ అందించాలన్న నిర్ణయం ఈ క్రమంలో తీసుకుందే. అనుమతి పొందిన ప్రతి మండపానికి లైటింగ్, భక్తుల రాకపోకలకు అవసరమైన విద్యుత్ వినియోగం పూర్తిగా ఉచితంగా ఇవ్వబడనుంది. భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి చేసిన విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకుని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం విశేషం.ఆదేశాల ప్రకారం 2025 ఆగస్టు 27 నుంచి సెప్టెంబర్ 6 వరకు జరిగే గణేష్ నవరాత్రి ఉత్సవాలు (11 రోజులు), అలాగే సెప్టెంబర్ 24 నుంచి అక్టోబర్ 2 వరకు జరిగే దుర్గామాత నవరాత్రి వేడుకలు (9 రోజులు) పూర్తిగా ఉచిత విద్యుత్‌తో కొనసాగనున్నాయి. దీని కోసం అన్ని సూపరింటెండింగ్ ఇంజినీర్లు, అకౌంట్స్ అధికారులకు స్పష్టమైన సర్క్యులర్ జారీ చేశారు. అదనంగా... మండపాల నిర్వాహకులు సంబంధిత రిజిస్ట్రేషన్ స్లిప్‌లు సమర్పించాల్సి ఉంటుంది. విద్యుత్ వినియోగానికి సంబంధించిన ఖర్చు లెక్కలు ప్రొఫార్మా-1, ప్రొఫార్మా-2 రూపాల్లో సమర్పించాలని సూచనలు జారీ చేశారు.అయితే విద్యుత్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో భద్రతా జాగ్రత్తలు మరింత కీలకంగా మారాయి. ఇటీవల రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో కరెంట్ షాక్ కారణంగా విషాద ఘటనలు చోటు చేసుకున్నాయి. మండపాల్లో వైర్లు, కనెక్షన్లు సరిగ్గా అమర్చకపోవడం, రక్షణ లేకుండా ప్లగ్ పాయింట్లు వదిలేయడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. కాబట్టి నిర్వాహకులు కచ్చితంగా నాణ్యమైన వైర్లు, ఎర్తింగ్ సదుపాయాలు ఏర్పాటు చేసి.. ఫ్యూజ్ వ్యవస్థలు తప్పనిసరిగా వాడాలని అధికారులు సూచిస్తున్నారు. భక్తులు కూడా జాగ్రత్తగా ఉండి, తడి చేతులతో విద్యుత్ పరికరాలను తాకరాదని హెచ్చరికలు జారీ చేస్తున్నారు.ప్రభుత్వం పండుగలకే కాకుండా గృహ వినియోగదారులకూ సౌకర్యాలను కల్పిస్తోంది. ప్రత్యేకంగా చిన్న కుటుంబాలకు, మధ్యతరగతి వర్గాలకు ఉపశమనం కల్పించే విధంగా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకం అమల్లో ఉన్న సంగతి తెలిసిందే. ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీల్లో ఎక్కువగా వినియోగించుకున్న పథకం ఉచిత విద్యుత్ పథకమే.

## 17 ఏళ్ల బాలికపై సామూహిక అత్యాచారం..?

### ఆటోలో తీసుకెళ్లి.. కూల్ డ్రింక్‌లో మత్తు మందు కలిపి..



భద్రాచలం-నవభూమి: కూకట్‌పల్లి బాలిక సహస్ర హత్య కేసు విషాదం ఇంకా మనసుల్లో నుంచి ఇంకా బయటకు పోలేదు. ఆ బాధను మర్చిపోక ముందే.. మరో దారుణం జరిగింది. భద్రాచలం ఏజెన్సీలో జరిగిన ఈ ఘటన మానవత్వాన్ని మళ్ళీ ప్రశ్నిస్తోంది. 17 ఏళ్ల ఆదివాసీ బాలికపై జరిగిన ఈ సామూహిక అత్యాచారం ఘటన, సమాజంలో మహిళలకు భద్రత లేదనే చేదు నిజాన్ని మరోసారి రుజువు చేసింది. ఒక అభం శుభం తెలియని బాలిక తన బంధువుల ఇంటికి వెళ్లాలనే ఆశతో బయలుదేరింది. ఆ ప్రయాణమే ఆమె జీవితాన్ని నరకం చేసింది.

**మానవత్వం మరచిన మృగాళ్లు..**

శనివారం సాయంత్రం, చత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందిన ఆ బాలిక చర్ల మండల కేంద్రానికి చేరుకుంది. అక్కడి నుంచి వాజేడు వెళ్లడానికి ఒక ఆటో ఎక్కింది. ఆటో డ్రైవర్లు మనుషులుగా కాకుండా మృగాలుగా మారారు. ఆమెకు మత్తు కలిపిన కూల్‌డ్రింక్ ఇచ్చి, అపస్మారక స్థితిలోకి వెళ్ళిన తర్వాత ఆమెపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ దారుణం గురించి తెలిసిన తర్వాత.. స్థానికులు వెంటనే ఆమెను ఒక సంరక్షణ కేంద్రానికి తరలించి మానవత్వం చాటారు. ఆ బాలిక శరీరంపై పంటి గాట్లు, గాయాలు చూసి పోలీసులు కూడా చలించిపోయారు. ఈ ఘటనపై తీవ్రంగా స్పందించిన ఎస్పీ రోహిత్ రాజు.. చర్ల, దుమ్ముగూడెం, పాల్వంచ స్టేషన్ల నుంచి పోలీసు బృందాలను రంగంలోకి దించారు. నిందితులను పట్టుకోవడానికి గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. అత్యాచారం కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు. అయితే... ఎన్ని చట్టాలు ఉన్నా, ఎంత కఠిన శిక్షలు విధించినా, ఇలాంటి ఘటనలు ఎందుకు జరుగుతున్నాయనే ప్రశ్న ప్రజలను వేధిస్తోంది. ఒక ఆడపిల్ల ఒంటరిగా బయటకు వెళ్ళాలంటే భయపడే పరిస్థితి నెలకొంది. నిందితులకు కఠిన శిక్ష పడితేనే.. ఇలాంటి నేరాలను కొంతవరకైనా అరికట్టవచ్చని ప్రజలు కోరుకుంటున్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ మహిళల భద్రతకు బాధ్యత వహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.భద్రాచలం ఘటన సమాజంలోని ఇంకా లోపాలను సూచిస్తుంది. మహిళలపై గౌరవం లేకపోవడం, ఇటువంటి నేరాలకు కఠిన శిక్షలు తక్కువగా ఉన్నాయనే భావన ఇలాంటి నేరాలకు దారితీస్తున్నాయనే చెప్పుకోవాలి. వీటిపై ప్రజలకు అవగాహన కల్పించడం, కఠిన చట్టాలను అమలు చేయడం ద్వారా మాత్రమే ఇలాంటి నేరాలను ఆపవచ్చు.

## కిషన్‌రెడ్డి అసత్యాలు ప్రచారం చేస్తున్నారు.. మంత్రి తుమ్మల ఫైర్




హైదరాబాద్-నవభూమి: యూరియా పక్కదారి పట్టిందనే కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యలను తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తీవ్రంగా ఖండించారు. వాస్తవాలు పక్కదారి పట్టేలా కిషన్ రెడ్డి వ్యాఖ్యలు ఉన్నాయని ధ్వజమెత్తారు. ఆదివారం తెలంగాణ సచివాలయంలో మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మీడియాతో మాట్లాడారు. 11ఏళ్లుగా లేని యూరియా కొరత ఇప్పుడు ఎందుకు వచ్చిందో కిషన్ రెడ్డికి తెలియదా? అని ప్రశ్నల వర్షం కురిపించారు మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు.
యూరియా సరఫరాలో జియో పాలిటిక్స్, రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ఎర్ర సముద్రంలో నౌకాయనం నిలవడంతో యూరియా ఇంపోర్ట్ ఆగిపోయిందని చెప్పుకొచ్చారు. కిషన్ రెడ్డి డిమాండ్‌కు తగ్గ స్థాయిలో సరఫరా లేదని చెబుతూనే మరోపక్క యూరియా పక్కదారి పడుతోందని ఆరోపణలు చేయడం వారి ద్వంద వైఖరికి నిదర్శనమని మండిపడ్డారు. యూరియా దిగుమతులు లేక దేశీయంగా ఉత్పత్తి డిమాండ్‌కు తగ్గ స్థాయిలో లేక నెలకొన్న కొరతపై వాస్తవాలు దాచిపెడుతున్నారని ఫైర్ అయ్యారు.
కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంతో యూరియా కొరత నెలకొంటే రాష్ట్ర ప్రభుత్వంపై బురద జల్లడం కిషన్ రెడ్డి స్థాయికి తగదని మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# టార్గెట్.. కారు, కమలం

## రేవంత్ ద్విముఖ వ్యూహాలు

- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై రేవంత్ స్పష్టత
- స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రత్యేక బిల్లుతో ముందడుగు
- కేసీఆర్ తెచ్చిన చట్టం బీసీలకు అన్యాయమని విమర్శ
- అడ్డంకుల తొలగింపుకు ఆర్డినెన్స్ నిర్ణయం
- గవర్నర్ కేంద్రానికి పంపిన బీసీ రిజర్వేషన్ ఆర్డినెన్స్
- రాహుల్ గాంధీ హామీని నెరవేర్చుతామని రేవంత్ భరోసా
- బీహార్‌లో రాహుల్ గాంధీ పాదయాత్రలో రేవంత్ పాల్గొననున్నారు




హైదరాబాద్-నవభూమిబ్యూరో
అధికార కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు అంశాలను ప్రస్తావించారు. బీసీ రిజర్వేషన్లు, ఓట్ చోరీపై ఉద్యమించాలని నిర్ణయించారు. ఈ క్రమంలో ఈ నెల 26వ తేదీన రేవంత్ రెడ్డి బీహార్ కు వెళ్లనున్నారు. లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నిర్వహించ తలపెట్టిన ఓట్ చోరీ పాదయాత్రలో పాల్గొననున్నారు. రాహుల్ గాంధీ, పార్టీ ఆదేశాల ప్రకారం రాష్ట్రంలో కులగణన చేపట్టామని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. బీసీలకు విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తు మంత్రివర్గంలో తీర్మానాన్ని ఆమోదించామని, అసెంబ్లీలో బిల్ సైతం పాస్ చేసుకున్నామని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తు విడిగా మరో బిల్ తీసుకొచ్చామని అన్నారు. రూ.375 కోట్లను మంజూరు చేసిన రేవంత్ రెడ్డి" స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు 50 శాతం మించకుండా కేసీఆర్ గతంలో చట్టం తెచ్చారని, ఈ అడ్డంకిని తొలగించడానికి ఆర్డినెన్స్ ఇచ్చామని రేవంత్ రెడ్డి చెప్పారు. కేసీఆర్ తెచ్చిన చట్టాన్ని సవరించడానికి తెచ్చిన ఆర్డినెన్స్ ను గవర్నర్ కేంద్రానికి పంపారని చెప్పారు. బీసీలకు అన్ని రంగాల్లో, అన్ని రకాలుగా మేలు జరగాల్సిం దేనని రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలులో ఎదురవుతున్న అడ్డంకు లను న్యాయ ప్రక్రియ ద్వారా తొలగించడానికి అందుబాటులో ఉన్న మార్గాలను అన్వేషిస్తు న్నామని అన్నారు. బీసీలకు రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని నెరవేర్చి తీరుతామని అన్నారు. ఈ విషయంలో రాహుల్ గాంధీ మాట నిలబడాలని వ్యాఖ్యానించారు. కేసీఆర్ తెచ్చిన చట్టం ప్రకారం బీసీ లకు ఒక్క శాతం రిజర్వేషన్ కూడా రాదని రేవంత్ స్పష్టం చేశారు. 90 రోజుల్లో రాష్ట్రపతి బిల్లులను ఆమోదించాలన్న అంశంపై సుప్రీంకోర్టు లో రాష్ట్ర వాదనలు వినిపించడం కోసం ఇద్దరు న్యాయవాదులను నియమించామని పేర్కొన్నారు. దేశంలో అత్యధిక క్రిమినల్ కేసులున్న సీఎంగా రేవంత్ రెడ్డి.. అందులోనే రాష్ట్రపతి దగ్గర ఉన్న మన బీసీ బిల్లు అంశం ప్రస్తావనకు వస్తుందని అన్నారు. విడిగా సుప్రీంకోర్టుకు వెళ్తే పిటీషన్ లిస్టింగ్ కు రావడానికి చాలా సమయం పడుతుందని పేర్కొన్నారు. బీహార్ లో రాహుల్ గాంధీ నిర్వహిస్తున్న ఓట్ చోరీ పాదయాత్రకు ఈ నెల 26వ తేదీన హాజరవుతున్నానని రేవంత్ చెప్పారు. బీఆర్ ఎస్, బీజేపీ కలిసి యూరియా కొరతపై డ్రామాలు ఆడుతున్నాయని, యూరియా ఇచ్చే పార్టీకే ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో మద్దతు ఇస్తానని కేటిఆర్ చెప్పడం లోనే వాళ్ల తీరు అర్థమౌతోందని చెప్పారు. యూరియా కోసం నాలుగుసార్లు కేంద్రమంత్రులు జేపీ నడ్డా, అనుప్రియా పటేల్ ను కలిశానని గుర్తు చేశారు. తెలంగాణకు చెందిన సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బీ సుదర్శన్ రెడ్డిని ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపిక చేసినందుకు ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి.. సోనియా గాంధీ, మల్లికార్జున ఖర్గే, ఇండియా కూటమిలోని ఇతర పార్టీలకు ధన్యవాదం తెలిపారు. దీనిపై ఓ తీర్మానాన్ని ఆమోదించారు.

## ఒకే ఇంట్లో నలుగురు అక్కాచెల్లెళ్లకు ప్రభుత్వ ఉద్యోగాలు

(1వపేజీ తరువాయి)ఈ అసాధారణ విజయాన్ని సాధించి, పేదరికాన్ని చదువుతో జయించవచ్చని నిరూపించింది గౌరమ్మ కుటుంబం. వేపమాకుల పల్లికి చెందిన గౌరమ్మకు నలుగురు కూతుళ్లు. పదేళ్ల క్రితం భర్త మరణించిన తర్వాత కుటుంబ బాధ్యత మొత్తం ఆమె భుజాలపై పడింది. ' అయినా మొక్కవోని దీక్షతో గౌరమ్మ కూలీ పనులు చేస్తూ, తన పిల్లలను చదువులో ముందుకు నడిపించారు. పేదరికం, సామాజిక సమస్యలు ఎదురైనా కానీ వారు చదువుపై అంకితభావంతో భవిష్యత్తును కాపాడుకున్నారు. గౌరమ్మ నలుగురు కూతుళ్లు కష్టపడి చదువుకొని ప్రభుత్వ ఉద్యోగాలను సాధించి తల్లి కలను నిజం చేశారు. నలుగురు కూతుళ్ల సక్సెస్ స్టోరీ.. వీణ.. 2014లో కానిస్టేబుల్‌గా ఎంపికైంది. ఈ కుటుంబంలో ప్రభుత్వ ఉద్యోగం సాధించిన మొదటి వ్యక్తి ఆమె. " వాణి.. 2016లో (సెకండరీ గ్రేడ్ టీచర్) గా ఉద్యోగం పొందింది. వనజాక్షి.. ఇటీవల కానిస్టేబుల్ ఉద్యోగాన్ని సాధించింది. శిరీష.. నలుగురిలో చివరి అమ్మాయి అయిన శిరీష కూడా ఇటీవల విడుదలైన డీఎస్సీ (డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ఆఫ్ టీచర్స్) పరీక్షలో ఈ విధంగా ఒకే కుటుంబం నుంచి నలుగురు కూతుళ్లు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి ఒక స్ఫూర్తిదాయకమైన ఉదాహరణగా నిలిచారు. కష్టపడితే సాధించలేనిది ఏదీ లేదని ఈ కుటుంబం నిరూపించింది. గౌరమ్మ కుటుంబం చూపించిన ఈ విజయం కేవలం చదువు మాత్రమే కాకుండా, కష్టపడే తత్వం, పట్టుదల, అంకితభావం విజయానికి ఎంత ముఖ్యమో తెలియజేస్తుంది. ఎలాంటి ఆర్థిక అండ లేకపోయినా, ఈ పిల్లలు విద్యార్జనకు కట్టుబడి కృషి చేసి ప్రభుత్వ ఉద్యోగాలను సాధించడం ద్వారా పేదరికాన్ని అధిగమించారు. ఇప్పుడు ఈ విషయం వెలుగులోకి రావడంతో వారికి సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

## మేడిపల్లిలో దారుణం

(1వపేజీ తరువాయి)వివాహం చేసుకున్నారు. హైదరాబాద్ వచ్చి నెల కూడా అవలేదు. మహేందర్ ర్యాపిడో నడుపుతుంటాడు. అయితే, కొంతకాలంగా దంపతులు ఇరువురూ తరచూ గొడవపడుతున్నట్లు తెలుస్తోంది. మూడు రోజుల క్రితం మధ్యాహ్న సమయంలో ఐదు నెలల గర్భవతిగా స్వాతిని ఆమె భర్త మహేందర్ రెడ్డి అత్యంత దారుణంగా హతమార్చినట్టు పోలీసులు వెల్లడించారు. మృతదేహాన్ని ముక్కలుగా నరికి కవర్లలో పెట్టి వాటిని మూసీ నదిలో పడేసే ప్రయత్నం చేశాడు. తల, చేతులు, కాళ్లు వేరు చేసి విభిన్న ప్రాంతాల్లో వదిలిపెట్టినట్లు అతడు అంగీకరించినట్టు తెలుస్తోంది. మొండాన్ని మాత్రం ఇంట్లోనే ఉంచడంతో దుర్వాసన వచ్చి స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు.ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కవర్లను పరిశీలించగా మహేందర్ ఇంట్లో స్వాతి మొండెం కనిపించింది. దీంతో నిందితుడు మహేందర్ రెడ్డిని పోలీసులు వెంటనే అరెస్టు చేశారు.స్వాతి తల్లి మాట్లాడుతూ, తమ కూతురు డిగ్రీ చదువుతున్న సమయంలో మాయమాటలతో ఆకర్షించి మహేందర్ ఇంట్లోంచి తీసుకెళ్లి ప్రేమ వివాహం చేసుకున్నాడని తెలిపింది. మాట వినకుండా పెళ్లి చేసుకున్నప్పటికీ కొన్నాళ్ల తర్వాత బంగారం కూడా ఇచ్చామంది. కానీ పెళ్లి తర్వాత మహేందర్ పూర్తిగా మారిపోయాడని.. నా కూతుర్ని చిత్రహింసలు పెట్టేవాడని.. కనీసం ఫోన్‌లో కూడా మాట్లాడనిచ్చేవాడు కాదంటూ కన్నీటిపర్యంతమైంది. నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసింది. కాగా, ఈ హత్య పూర్తిగా ప్రణాళికాబద్ధంగానే జరిగిందని పోలీసులు భావిస్తున్నారు. మిగిలిన శరీర భాగాల కోసం మూసీ నదిలో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. కేసు తీవ్రతను దృష్టిలో ఉంచుకుని లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.

## పంజాబ్‌లో పేలిన గ్యాస్ ట్యాంకర్..

(1వపేజీ తరువాయి)గ్యాస్ లీక్ అయిందని, దీంతో పేలుడు సంభవించిందని చెప్పా రు. ఆసుపత్రిలో చికిత్స పొందు తున్న వారిని పంజాబ్ మంత్రి రవ్‌జోత్ సింగ్ పరామర్శించారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం తరఫున ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

## ఆవిష్కరణలకు కేంద్రంగా తెలంగాణ

(1వపేజీ తరువాయి)గుర్తింపు సాధించిందని, ముఖ్యంగా డయాగ్నస్టిక్స్, ఇమేజింగ్, ఇంప్లాంట్ టెక్నాలజీ, సర్జికల్ ఎక్విప్‌మెంట్స్, డిజిటల్ హెల్త్ రంగాల్లో భారీ పెట్టుబడులు వచ్చాయని వివరించారు. సుల్తాన్‌పూర్‌లో ఏర్పాటు చేసిన దేశంలోనే అతిపెద్ద మెడికల్ డివైజెస్ పార్క్ ఇప్పటికే 60కి పైగా సంస్థలకు ఆవాసమైందని చెప్పారు.ప్రభుత్వం 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యంతో ముందుకు సాగుతోందని ఆయన స్పష్టం చేశారు. ఈ సమ్మిట్‌లో ఏఐజీ హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ డి. నాగేశ్వర రెడ్డి, బయోడిజైన్ ఇన్నోవేషన్ సమ్మిట్ చైర్మన్ డాక్టర్ రాజేశ్ కలపల, హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ జీవీ రావు, స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ సెంటర్ ఫర్ బయోడిజైన్ డైరెక్టర్ డాక్టర్ అనురాగ్ మైరల్‌తో పాటు పలు దేశాల వైద్య పరిశోధకులు, నిపుణులు పాల్గొన్నారు.

## క్రికెట్ కు వీడ్కోలు పలికిన పుజారా

(1వపేజీ తరువాయి)కృతజ్ఞతలు. కుటుంబం, సహచర క్రికెటర్లు, సపోర్ట్ స్టాఫ్, నెట్ బౌలర్లు, అనలిస్టులు, లాజిస్టిక్‌లు, అంపైర్లు, గ్రౌండ్ స్టాఫ్, స్కోరర్లు, మీడియా పర్సనల్, స్పాన్సర్లు, పార్టనర్స్, మేనేజ్‌మెంట్ సహకారం మరువలేనిది. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. ఇకపై నా కుటుంబం కోసం మరింత సమయం వెచ్చించేందుకు ప్రయత్నిస్తా" అని పుజారా వెల్లడించాడు.

## అంతర్జాతీయ స్థాయికి

(1వపేజీ తరువాయి)చూడాలి. అంతర్జాతీయ స్థాయిలో తెలుగు సినిమా పరిశ్రమను ఉంచడమే నా ధ్యేయం' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

**ఢిల్లీకి సీఎం రేవంత్‌రెడ్డి**


తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సోమవారం ఢిల్లీకి వెళ్లనున్నారు. ఏఐసీసీ ముఖ్యనేతలను సీఎం రేవంత్ కలిసే అవకాశాలు ఉన్నాయి. ఎల్లుండి(మంగళవారం) ఢిల్లీ నుంచి బిహార్ వెళ్లనున్నారు సీఎం రేవంత్‌రెడ్డి. ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ ఓట్ చోరీ యాత్రలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొననున్నారు.

### సీఎంకి ధన్యవాదాలు తెలిపిన సినీ ప్రముఖులు

హైదరాబాద్-నవభూమి: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సినీ ప్రముఖులు ధన్యవాదాలు తెలిపారు. సినీ పరిశ్రమ కార్మికుల సమ్మె కారణంగా ఇటీవల దాదాపు రెండు వారాలకు పైగా షూటింగ్‌లు నిలిచిపోయిన విషయం విదితమే. ఈ క్రమంలో పలు సినిమాల నిర్మాణాలు ఆగిపోవడంతో సినిమాల విడుదలలు కూడా వాయిదా పడ్డాయి. సినీ పరిశ్రమలోని పెద్దలు, నిర్మాతలు, సంబంధిత యూనియన్ నేతల మధ్య పలు దఫాలు చర్చలు జరిగినా ఏకాభిప్రాయం కుదరకపోవడంతో సమ్మె రెండు వారాలకు పైగా కొనసాగింది.ఈ పరిస్థితుల్లో సీఎం రేవంత్ రెడ్డి జోక్యం చేసుకోవడం, ఆయన సూచనలతో ప్రభుత్వ ప్రతినిధులు చర్చలు జరిపి కార్మికుల సమ్మె విరమణకు చర్యలు తీసుకోవడంతో పరిశ్రమకు భారీ ఊరట లభించింది.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
3
హైదరాబాద్
సోమవారం
25 । ఆగస్టు । 2025

## అంతరిక్షం వెళ్లిన తొలి వ్యక్తి హనుమాన్ అన్న బీజేపీ ఎంపీ అనురాగ్ ఠాకూర్.. ట్రోల్స్ చేస్తున్న నెటిజన్లు




**న్యూఢిల్లీ-నవభూమి:** అంతరిక్షంలోకి వెళ్లిన తొలి వ్యక్తి హనుమాన్ అని కేంద్ర మాజీ మంత్రి, బీజేపీ ఎంపీ అనురాగ్ ఠాకూర్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం వివాదానికి దారి తీశాయి. హిమాచల్ ప్రదేశ్‌లోని ఉనా జిల్లాలో ఓ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో అనురాగ్ ఠాకూర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ.. అంతరిక్షంలోకి వెళ్ళిన మొదటి వ్యక్తి ఎవరు? అని ప్రశ్నించాడు. దీనికి విద్యార్థులందరూ "నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్" అని సమాధానం ఇస్తారు. అయితే పిల్లలిచ్చిన సమాధానాన్ని ఠాకూర్ ఖండిస్తూ.. నాకు తెలిసి అంతరిక్ష యాత్ర చేసిన తొలి




వ్యక్తి హనుమాన్ జీ అంటూ చెప్పుకొచ్చాడు. దీంతో విద్యార్థులందరూ ఒక్కసారిగా షాక్ తిన్నారు. అంతేగాకుండా ఠాకూర్ మాట్లాడుతూ.. మనకు వేల సంవత్సరాల నాటి మన సంప్రదాయం, జ్ఞానం, సంస్కృతి తెలియకపోతే, ఆంగ్లేయులు మనకు చూపించినదే మనం చూస్తాం అందుకే పురాణల గురించి కూడా తెలుసుకోండి అంటూ ఠాకూర్ తెలిపాడు. అనంతరం, ఉపాధ్యాయులను ఉద్దేశించి.. పాఠ్యపుస్తకాలకు మాత్రమే పరిమితం కాకుండా, మన వేదాలు, సంప్రదాయాలు, జ్ఞానం వైపు దృష్టి సారిస్తే మనకు చాలా విషయాలు తెలుస్తాయి అని సూచించారు. అయితే ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో, అనురాగ్ ఠాకూర్ పై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

## అంతరిక్షం నుంచి భారత్ చాలా అందంగా కనిపించింది: శుభాన్షు శుక్లా



అంతరిక్షంలోకి అడుగుపెట్టిన రెండవ భారతీయ వ్యోమగామిగా చరిత్ర సృష్టించిన గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా.. ఇటీవల తన యాత్రను విజయవంతంగా ముగించుకుని తిరిగి ఇండియాకు వచ్చారు. నాసాకు చెందిన ఆక్సియమ్-4 మిషన్‌లో భాగంగా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లిన ఆయన.. తన అసాధారణమైన అనుభవాలను తాజాగా భారత ప్రజలతో పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంతరిక్షం నుంచి భారతదేశాన్ని చూసినప్పుడు 'నిజంగా చాలా అందంగా' కనిపించిందని చెప్పారు. ఢిల్లీలో జరిగిన 'గగన్ యాత్రల అభినందన సభ'లో పాల్గొన్న శుభాన్షు శుక్లా.. తన అంతరిక్ష ప్రయాణ అనుభవాలను వివరించారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం నుంచి భారత దేశాన్ని వీడియో తీశానని.. ఆ దృశ్యం తనకు ఎప్పటికీ గుర్తుండిపోతుందని అన్నారు. ముఖ్యంగా రాత్రిపూట హిందూ మహాసముద్రం మీదుగా వెళున్నప్పుడు భారత దేశం ప్రత్యేకమైన ఆకారం, రాత్రిపూట వెలిగే నగరాల కాంతులు ఒక అద్భుతమైన దృశ్యాన్ని ఆవిష్కరించాయని తెలిపారు. ఆ దృశ్యం ఏ వ్యోమగామి అయినా చూడగలిగే అత్యంత అందమైన దృశ్యాలలో ఒకటిగా తాను భావిస్తున్నానని చెప్పారు. ఆయన తన ప్రసంగంలో గురుత్వాకర్షణ లేని అంతరిక్ష వాతావరణంలో జీవితం ఎలా ఉంటుందో వివరించారు. 'అంతరిక్షం నుంచి మన భూమిని చూడడం ఒక విలక్షణమైన అనుభూతినిస్తుంది. భూమిని తలక్రిందులుగా చూసినప్పుడు, ఆక్సిజన్ కారణంగా అది పచ్చని కాంతితో మెరిసిపోతూ కనిపించింది' అని ఆయన వివరించారు. ఈ ప్రెజెంటేషన్‌లో ఆయన బెంగళూరు, హైదరాబాద్ వంటి నగరాలు ఎలా స్పష్టంగా కనిపించాయో చిత్రాలతో సహా చూపించారు. అంతరిక్షంలో ప్రతిరోజూ 16 సార్లు సూర్యోదయాన్ని చూసే అవకాశం లభిస్తుందని.. ఆ దృశ్యం చూసి తాను ఎప్పుడూ అలసిపోలేదని తెలిపారు. శుభాన్షు శుక్లా అంతరిక్షయానం భారత దేశానికి అంతరిక్ష పరిశోధన రంగంలో ఒక మైలురాయిగా నిలిచింది. ఈ మిషన్‌లో ఆయన పైలట్‌గా కీలక పాత్ర పోషించారు. క్రూ డ్రాగన్ సిస్టమ్స్‌తో సమన్వయం చేసుకుంటూ.. భారతీయ పరిశోధకులు రూపొందించిన శాస్త్రీయ ప్రయోగాలను విజయవంతంగా నిర్వహించారు. ఈ ప్రయోగాలు గగన్‌యాన్ మిషన్ వంటి భవిష్యత్ అంతరిక్ష కార్యక్రమాలకు ఎంతో ఉపయోగపడతాయని ఇస్రో శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా తన యాత్రను 'మొత్తం దేశం యొక్క మిషన్'గా అభివర్ణించారు. భారతదేశ ప్రజల కలలు, ఆశలు తనతో పాటు అంతరిక్షంలోకి వెళ్లాయని ఆయన అన్నారు. ఈ ప్రయాణం యువతలో సైన్స్, టెక్నాలజీ పట్ల ఆసక్తిని పెంచుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అంతరిక్ష రంగంలో భారతదేశం వేగంగా పురోగమిస్తున్న తరుణంలో.. శుభాన్షు శుక్లా వంటి వ్యోమగాముల అనుభవాలు దేశ భవిష్యత్ అంతరిక్ష ప్రయాణాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని నిపుణులు చెబుతున్నారు.

## 'స్పైడర్ మ్యాన్' డ్రెస్‌లో బైక్‌పై వ్యక్తి స్టంట్లు.. భారీగా జరిమానా విధింపు



**భువనేశ్వర్-నవభూమి:** ఒక వ్యక్తి 'స్పైడర్ మ్యాన్' తరహా దుస్తులు ధరించాడు. రోడ్డుపై వేగంగా వెళ్లడంతో పాటు బైక్‌పై స్టంట్లు చేశాడు. ట్రాఫిక్ పోలీసులు అతడ్ని అడ్డుకున్నారు. ఆ బైక్‌ను స్వాధీనం చేసుకోవడంతోపాటు భారీగా జరిమానా విధించారు. ఒడిశాలోని రూర్కెలాలో ఈ సంఘటన జరిగింది. ఆగస్ట్ 20న ఒక వ్యక్తి 'స్పైడర్ మ్యాన్' డ్రెస్ ధరించాడు. పెద్ద శబ్దంతో బైక్‌ను వేగంగా నడిపాడు. అలాగే రోడ్డుపై ప్రమాదకరంగా విన్యాసాలు చేశాడు. కాగా, ట్రాఫిక్ పోలీసులు ఆ వ్యక్తిని అడ్డుకున్నారు. అతడి బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. హెల్మెట్ ధరించకుండా మోటార్ సైకిల్ నడపడం, వేగ పరిమితిని ఉల్లంఘించడం, మోడిఫైడ్ సైలెన్సర్‌ను ఉపయోగించడం వంటి అభియోగాలపై భారీగా జరిమానా విధించారు. ఆ వ్యక్తికి రూ.15,000 మేర చలాన్ జారీ చేశారు.

## బీజేపీ-రాహుల్‌గాంధీ నాటకాన్ని నమ్మొద్దు.. బీహార్ ఓటర్లకు ప్రశాంత్ కిషోర్ హెచ్చరిక



**బీహార్-నవభూమి:** బీహార్ ఓటర్లను ప్రతిపక్ష కాంగ్రెస్ అధికార బీజేపీ పార్టీలు తప్పుదోవ పట్టిస్తున్నాయని ఎన్నికల వ్యూహకర్త, జన్ సూరజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిశోర్ విమర్శించారు. ఆ రెండు పార్టీలు ప్రజలు ఎదుర్కొంటున్న నిజమైన సమస్యలను వదిలేసి 'ఓట్ చోరీ పైనే పరస్పరం ఆరోపణలు చేసుకుంటున్నాయని మండిపడ్డారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆర్జేడీ సూచనల ప్రకారమే నడుచుకుంటున్నారని, బీహారీల సమస్యలపై మాత్రం ఆయన దృష్టి పెట్టడంలేదని ప్రశాంత్ కిషోర్ ఆరోపించారు. ఎన్నికల వేళ రాహుల్ గాంధీని ప్రధాని నరేంద్ర మోదీ, ప్రధాని నరేంద్ర మోదీని రాహుల్ గాంధీ పరస్పరం విమర్శించుకుంటున్నారని ప్రశాంత్ కిషోర్ చెప్పారు. అదంతా ఆ రెండు పార్టీలు ఆడుతున్న నాటకమని, ఆ నాటకం ఉచ్చులో మీరు పడొద్దని ప్రజలకు పిలుపునిచ్చారు. పేదరికం, నిరుద్యోగం, వలసలు, సరైన విద్యా సౌకర్యాలు లేకపోవడం లాంటివి బీహార్‌లో అసలైన సమస్యలని, ప్రధాన పార్టీలు ఈ సమస్యలను గాలికి వదిలేశాయని ప్రశాంత్ కిశోర్ విమర్శించారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకే ప్రధాన పార్టీలకు ప్రత్యామ్నాయంగా తాను 'జన్ సూరజ్ పార్టీ' ని స్థాపించానని చెప్పారు.

## బీహార్ ఓటర్ల జాబితాలో పాకిస్థానీ జాతీయులు.. దర్యాప్తునకు ఆదేశం



**పాట్నా-నవభూమి:** ఓటర్ల జాబితాలో పాకిస్థానీ జాతీయుల పేర్లు ఉన్నాయి. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో కూడా వారి ఓటర్ కార్డులను ధృవీకరించారు. అయితే ఆ వ్యక్తులు పాక్ జాతీయులని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ గుర్తించింది. ఈ నేపథ్యంలో ఓటర్ల జాబితా నుంచి వారి పేర్లు తొలగించడంతోపాటు దర్యాప్తునకు ఆదేశించింది. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న బీహార్‌లో ఈ సంఘటన జరిగింది. భాగల్పూర్ జిల్లా భికాన్‌పూర్‌లోని ట్యాంక్ లేన్‌లో వృద్ధులైన ఇద్దరు ముస్లిం మహిళలు నివసిస్తున్నారు. కాగా, పాకిస్థాన్‌కు చెందిన ఫిర్దౌసియా ఖానం 1956 జనవరి 19న మూడు నెలల వీసాపై భారత్‌కు వచ్చింది. అలాగే ఇమ్రానా ఖానం అలియాస్ ఇమ్రానా ఖాతూన్ కూడా మూడు సంవత్సరాల వీసాపై భారత్‌కు వచ్చింది. వారి వీసా గడువు ముగిసినప్పటికీ పాకిస్థాన్‌కు తిరిగి వెళ్లలేదు. భికాన్‌పూర్‌లోని ట్యాంక్ లేన్‌లో నివసించే ముస్లిం వ్యక్తులను పెళ్లి చేసుకుని స్థిరపడ్డారు. మరోవైపు ఇబ్తుల్ హసన్ భార్య అయిన ఇమ్రానా ఖానం, మహ్మద్ తఫ్జీల్ అహ్మద్ భార్య అయిన ఫిర్దౌసియా ఖానం చాలా ఏళ్లుగా బీహార్‌లో జరిగే అన్ని ఎన్నికల్లో ఓటు వేస్తున్నారు. ఓటరు జాబితాలో ఉన్న ఈ వృద్ధ మహిళల పేర్లను స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ప్రక్రియలో కూడా ధృవీకరించారు. అయితే వారిద్దరూ పాకిస్థాన్ జాతీయులని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ తాజాగా గుర్తించింది. ఈ నేపథ్యంలో ఓటర్ల జాబితా నుంచి వారి పేర్లు తొలగించడంతోపాటు దర్యాప్తు చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీని ఆదేశించింది. ఈ ఆదేశాల మేరకు ఓటర్ జాబితా నుంచి వారి పేర్లను తొలగించే ప్రక్రియను చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ వెల్లడించారు.


## భారత పర్యటనకు ఉక్రెయిన్ అధ్యక్షుడు.. త్వరలో తేదీల ఖరారు



**న్యూఢిల్లీ-నవభూమి:** ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్ స్కీ త్వరలో భారత్ లో పర్యటించనున్నారు. ఈ విషయాన్ని ఉక్రెయిన్ రాయబారి ఒలెక్సాండర్ పోలిష్ చుక్ వెల్లడించారు. ఇరు దేశాల మధ్య సంబంధాలను మెరుగుపర్చుకోవడమే ఈ పర్యటన ఉద్దేశమని ఆయన చెప్పారు. జెలెన్ స్కీ భారత పర్యటనకు సంబంధించి తేదీలను ఖరారు చేయడంపై కసరత్తు జరుగుతున్నట్లు పోలిష్ చుక్ తెలిపారు. గత ఏడాది ఆగస్టులో కీవ్‌ను సందర్శించిన ప్రధాని మోదీ.. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీని భారత్‌కు ఆహ్వానించారు. ప్రధాని ఆహ్వానం మేరకు జెలెన్ స్కీ త్వరలో భారత్‌కు రానున్నారు. కాగా ప్రధాని మోదీ పలు సందర్భాల్లో ఉక్రెయిన్, రష్యా దేశాల మధ్య శాంతిని కోరుకుంటున్నట్లు చెప్పారు. ఆ రెండు దేశాల మధ్య శాంతిని కాంక్షిస్తూ ఒకానొక సందర్భంలో 'ఇది యుద్ధ యుగం కాదు' అని నొక్కి చెప్పారు. పుతిన్, జెలెన్ స్కీతో టెలిఫోన్ సంభాషణలు కూడా జరిపారు. భారతదేశం రెండు దేశాల మధ్య శాంతిని కోరుకుంటుందని చెప్పారు. ఇదిలావుంటే రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కూడా ఈ ఏడాది చివరలో భారత్‌కు రాబోతున్నారు.

## నోయిడా ఎన్‌కౌంటర్

## వరకట్న మరణం కేసులో నిందితుడిపై పోలీసుల కాల్పులు



**నోయిడా-నవభూమి:** : ఉత్తర ప్రదేశ్‌లోని గ్రేటర్ నోయిడాలో పోలీసులు సంచలనం సృష్టించారు. వరకట్న వేధింపుల హత్య కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న నిఖీ భర్త విపిన్.. పోలీసుల అదుపులో ఉండగా పారిపోయేందుకు ప్రయత్నించాడు. దీంతో పోలీసులు అతడిపై కాల్పులు జరిపారు. ఈ ఘటనలో నిందితుడు కాలికి బుల్లెట్ గాయాలు కాగా.. ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూనే.. తనకు భార్య హత్యతో ఎలాంటి సంబంధమూ లేదని చెబుతున్నాడు. అందరి ఇళ్లల్లో భార్యాభర్తలు తగువులాడుకుంటారని.. తమది కూడా అలాంటి గొడవేనని చెప్పాడు. ఈక్రమంలోనే నిఖీయే ఆత్మహత్య చేసుకుందని వివరిస్తున్నాడు. గ్రేటర్ నోయిడాలోని సిర్సా గ్రామంలో నిఖీ అనే మహిళను ఆమె భర్త, అత్తమామలు కలిసి కట్నం కోసం దారుణంగా హత్య చేసిన విషయం తెలిసిందే. ఈ హత్యాకాండకు నిఖీ ఐదేళ్ల కుమారుడు ప్రత్యక్ష సాక్షిగా నిలిచాడు. 'అమ్మను నాన్నే లైటర్‌తో కాల్చి చంపేశారు' అని ఆ చిన్నారి చెప్పిన మాటలు దేశవ్యాప్తంగా అందరినీ కలచివేశాయి. ఆ కేసులో నిఖీ భర్త విపిన్‌ను పోలీసులు ప్రధాన నిందితుడిగా అరెస్టు చేశారు. హత్యకు ఉపయోగించిన సాక్ష్యాలను స్వాధీనం చేసుకోవడానికి అతడిని పోలీసులు తమ అదుపులోకి తీసుకున్నారు. అయితే విపిన్‌ను అదుపులోకి తీసుకున్న తర్వాత దర్యాప్తులో భాగంగా పోలీసులు అతడిని సిర్సా చౌరహా సమీపంలోని ఓ ప్రదేశానికి తీసుకెళ్లారు. ముఖ్యంగా నిఖీని చంపడానికి ఉపయోగించిన పెట్రోల్ బాటిల్‌ను స్వాధీనం చేసుకునేందుకు పోలీసులు అక్కడకు తీసుకెళ్లగా.. విపిన్ పోలీసుల కళ్లు గప్పి పారిపోవడానికి ప్రయత్నించాడు. ఈక్రమంలోనే ఒక పోలీసు అధికారి వద్ద ఉన్న పిస్టల్‌ను లాక్కోవడానికి కూడా యత్నించాడు. అప్రమత్తమైన పోలీసులు అతడిని పట్టుకోవడానికి ప్రయత్నించారు. పోలీసులు పదేపదే హెచ్చరించినా విపిన్ ఆగకుండా పారిపోవడానికి ప్రయత్నించగా.. గత్యంతరం లేక పరిస్థితుల్లో పోలీసులు అతడిపై కాల్పులు జరిపారు. ఈక్రమంలోనే ఓ బుల్లెట్ విపిన్ కాలికి తగలడంతో కింద పడిపోయాడు. వెంటనే పోలీసులు అతడిని అదుపులోకి తీసుకుని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతడు ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా.. మీడియా ప్రతినిధులు అతడిని సవాలక్ష ప్రశ్నలు అడుగుతున్నారు. ఈక్రమంలోనే అతడు తానేమీ నిఖీని చంపలేదని.. అందరి ఇళ్లల్లో అయినట్లుగానే తమ ఇంట్లోనూ భార్యాభర్తల మధ్య గొడవ జరిగిందని వివరిస్తున్నాడు. అయితే ఈ గొడవ తర్వాత నిఖీ తనంతట తానే నిప్పంటించుకుని ఆత్మహత్య చేసుకుందని.. తామే దగ్గరుండి ఆస్పత్రిలో చేర్పించామని వివరిస్తున్నాడు. కావాలనే తనను ఇరికిస్తున్నారని కూడా చెప్పుకొచ్చాడు. మరోవైపు ఈ ఘటనపై స్పందించిన నిఖీ తండ్రి.. పోలీసులు సరైన పని చేశారని పేర్కొన్నారు. 'నేరస్థులు ఎప్పుడూ పారిపోవడానికి ప్రయత్నిస్తారు. అందుకే పోలీసులు తప్పకుండా కఠినంగా వ్యవహరించాలి' అని అన్నారు. తమ కుమార్తెకు జరిగిన అన్యాయానికి న్యాయం జరగాలని కోరారు. ఈ ఘటనతో గ్రేటర్ నోయిడాలో కట్నం హత్య కేసు మరోసారి వార్తల్లో నిలిచింది. పారిపోవడానికి ప్రయత్నించిన నిందితుడిని కాలికి కాల్చి పట్టుకోవడంపై పోలీసులు అభినందనలు అందుకుంటున్నారు.

## బుల్లెట్ బండిపై బిహార్ వీధుల్లో రాహుల్ గాంధీ, తేజస్వి యాదవ్..



**న్యూఢిల్లీ-నవభూమి:** భారత రాజకీయాలు ఎప్పుడూ ఊహించని మలుపులతో ఆసక్తికరంగా ఉంటాయి. ప్రజాకర్షణ కోసం నాయకులు కొత్త కొత్త పద్ధతులను అనుసరిస్తూ ఉంటారు. తాజాగా బిహార్‌లో జరిగిన ఓ ర్యాలీలో కాంగ్రెస్ నాయకులు.. దేశ ప్రజలందరి దృష్టిని ఆకర్షించారు. ముఖ్యంగా భారత కూటమి నాయకులు రాహుల్ గాంధీ, తేజస్వీ యాదవ్ ఇద్దరూ కలిసి.. బుల్లెట్ బైకుపై ప్రయాణించారు. తమ 'ఓటర్ అధికార్ యాత్ర'కు సరికొత్త ఉత్సాహాన్ని తీసుకొచ్చారు. రాహుల్ గాంధీ, తేజస్వి యాదవ్‌లు కలిసి ఓటర్ అధికార్ యాత్ర చేపట్టారు. రాష్ట్రంలో ఓటర్ల జాబితాలో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ.. ఈ యాత్రను ప్రారంభించారు. ఓటర్ల జాబితాను సరిచేయాలని, అర్హత ఉన్న ఓటర్లు అందరికీ ఓటు హక్కు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. 16 రోజుల పాటు ఈ యాత్ర సుమారు 1,300 కిలో మీటర్ల మేర సాగనుంది. ఆగస్టు 17న ససారామ్ నుంచి ప్రారంభమైన ఈ యాత్ర మొత్తంగా 20కి పైగా జిల్లాలను కవర్ చేస్తూ.. సెప్టెంబర్ 1న పట్నాలో భారీ బహిరంగ సభతో ముగియబోతుంది. ఈయాత్రలో భాగంగానే రాహుల్ గాంధీ, తేజస్వీ యాదవ్ ఇద్దరూ అరేరియాలోకి ప్రవేశించగా.. వారు తీసుకున్న నిర్ణయం అందరినీ ఆశ్చర్యపరిచింది. ఇద్దరూ కలిసి బుల్లెట్ బైక్‌లపై ప్రయాణించారు. తేజస్వి యాదవ్, రాహుల్ గాంధీలు బైక్ నడుపుతుండగా.. వెనుక కార్యకర్తలు కూర్చున్నారు. ఇద్దరు నాయకులు ఒకరి వెనుక మరొకరు బైక్‌పై వెళ్లడం చూసిన ప్రజలు సంభ్రమాశ్చర్యాలకు గురయ్యారు. ఇందుకు సంబంధించిన వీడియోలు, ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో.. జాతీయ స్థాయిలో ఈ యాత్రకు మరింత ప్రచారం లభించింది. వీరు ప్రయాణించిన మార్గాల్లో భారీ సంఖ్యలో ప్రజలు గుమిగూడి తమ అభిమానాన్ని చాటుకున్నారు. అయితే ఈ బైక్ యాత్రకు విమర్శలు కూడా వచ్చాయి. జైలులో ఉన్న ఆర్జేడీ నేత లాలూ ప్రసాద్ యాదవ్ పెద్ద కుమారుడు, ఆర్జేడీ బహిష్కృత ఎమ్మెల్యే తేజ్ ప్రతాప్ యాదవ్ ఈ బైక్ యాత్రపై ఘాటుగా స్పందించారు. బీజేపీకి చెందిన పలువురు నాయకులు కూడా దీనిపై విమర్శలు గుప్పించారు. రాజకీయ ప్రయోజనాల కోసం, కేవలం ప్రచారం కోసమే ఇలాంటి విన్యాసాలు చేస్తున్నారని విమర్శించారు. అయితే ప్రజల దృష్టిని ఆకర్షించడంలో ఈ బైక్ రైడ్ విజయం సాధించిందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఈ యాత్ర బిహార్ రాజకీయాల్లో ఒక కొత్త చర్చకు తెరలేపింది. మొత్తంగా ఈ బైక్ రైడ్ 'ఓటర్ అధికార్ యాత్ర'కు ఒక కొత్త ఉత్సాహాన్ని ఇచ్చి ప్రజల్లోకి చొచ్చుకుపోయింది.


## అమెరికాలో భారతీయ టూరిస్ట్‌ల బస్సుకు ప్రమాదం.. ఐదుగురు మృతి



**న్యూఢిల్లీ-నవభూమి:** అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ప్రర్యాటకులతో వెళ్తోన్న బస్సు అదుపుతప్పి బోల్తాపడింది. న్యూయార్క్ సమీపంలోని బఫెలో వద్ద చోటుచేసుకున్న ఈ ప్రమాదంలో ఓ భారతీయుడు సహా ఐదుగురు మృతిచెందగా.. పదుల సంఖ్యలో గాయపడ్డారు. నయాగరా జలపాతం సందర్శన అనంతరం 54 మందితో కూడి టూర్ బస్సు న్యూయార్క్‌కు వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. మృతుల్లో బిహార్‌కు చెందిన శంకర్ కుమార్ ఝా (65), న్యూజెర్సీకి చెందిన పింకి ఛంగ్రానీ, చైనా, ఫిలిప్పీన్స్ పౌరులు షై హంగ్జూ (22), జాంగ్ షైలన్ (55), జియాన్ మింగ్లీ (55)గా గుర్తించారు. వీరంతా న్యూజెర్సీ రాష్ట్రంలో ఉంటున్నారని అధికారులు తెలిపారు. ఈ దుర్ఘటన స్థానిక కాలమానం ప్రకారం.. శుక్రవారం మధ్యాహ్నం 12.22 గంటలకు బఫెలో సమీపంలోని పెమ్‌బ్రోక్ ఇంటర్‌స్టేట్ 90 వద్ద జరిగినట్టు న్యూయార్క్ పోలీసులు తెలిపారు. నయాగరా జలపాతం చూసేందుకు పర్యాటకులు సహా బస్సు కంపెనీ ఉద్యోగులు మొత్తం 54 మంది వెళ్లినట్టు పేర్కొన్నారు. నయాగరా జలపాతం సందర్శన అనంతరం న్యూయార్క్‌కు వస్తుండగా ప్రమాదం జరిగినట్టు పేర్కొన్నారు. ప్రయాణికుల్లో ఎక్కువ శాతం భారతీయులు, చైనీయులు, ఫిలిప్పీన్స్ పౌరులే అధికంగా ఉన్నట్టు న్యూయార్క్ స్టేట్ పోలీస్ ట్రూపర్ జేమ్స్ ఓ కలాఘన్ వెల్లడించారు. బస్సు తూర్పువైపు వెళుతుండగా వాహనం నియంత్రణ కోల్పోయి రహదారి పక్కనే ఉన్న గుంతలో పడిందని ఆయన అన్నారు. ఈ ప్రమాదం కారణంగా కొద్ది గంటల పాటు రహదారిని మూసివేశారు. సాయంత్రం తర్వాత తూర్పువైపు ఉన్న లేన్‌లను రాత్రి 8.30 గంటల ప్రాంతంలో తిరిగి తెరిచారు, పశ్చిమ వైపు ఉన్న లేన్‌లను సాయంత్రం 5 గంటల తర్వాత తిరిగి తెరిచినట్టు ది బఫెలో న్యూస్ నివేదించింది.

బోల్తా పడిన వెంటనే బస్సు అద్దాలు పూర్తిగా ధ్వంసమై అందులో నుంచి చాలా మంది ప్రయాణికులు రోడ్డుపై తూళిపడ్డారని న్యూయార్క్ రాష్ట్ర పోలీసు ట్రూప్ టి కమాండర్ మేజర్ ఆండ్రీ రే తెలిపారు. ఐదుగురు వ్యక్తులు ఘటనా స్థలంలోనే మరణించారని, చాలామంది ఇప్పటికీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని చెప్పారు. బస్సులో ఏడాది నుంచి 74 ఏళ్ల వయసు మధ్య ఉన్నవారు ఉన్నారని పేర్కొన్నారు. ప్రమాదంలో చిన్నారి ఒకరు చనిపోయినట్టు తొలుత ప్రచారం జరిగినా.. తర్వాత అదంతా ఫేక్ అని తేలింది. ప్రమాదానికి కారణాలు సాంకేతిక వైఫల్యం, డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నట్టు జరిగిన ప్రచారాన్ని తోసిపుచ్చారని బఫెలో న్యూస్ నివేదించింది. బస్సులో ఉన్న ప్రయాణికులందరికీ గాయాలైనట్టు అధికారులు

## గగన్‌యాన్ దిశగా ఇస్రో మరో ముందడుగు.. విజయవంతంగా ఎయిర్ డ్రాప్ టెస్ట్..



**న్యూఢిల్లీ-నవభూమి:** ప్రతిష్ఠాత్మక గగన్‌యాన్ మిషన్ దిశగా భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ మరో కీలక మైలురాయిని అధిగమించింది. మానవసహిత అంతరిక్ష యాత్రలో వ్యోమగాముల భద్రతకు అత్యంత ముఖ్యమైన పారాచూట్ వ్యవస్థ పనితీరును పరీక్షించేందుకు చేపట్టిన 'ఇంటిగ్రేటెడ్ ఎయిర్ డ్రాప్ టెస్ట్-01' ను విజయవంతంగా పూర్తి చేసినట్లు ఇస్రో ప్రకటించింది. %ఈ ప్రయోగం గగన్‌యాన్ మిషన్ విజయానికి చాలా కీలకమైనదిగా శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. అంతరిక్షం నుంచి భూమికి తిరిగి వచ్చే క్రమంలో వ్యోమగాములు ఉండే మాడ్యూల్ వేగాన్ని నియంత్రించి, దానిని సురక్షితంగా దించడం కోసం ఈ పారాచూట్ వ్యవస్థను ఉపయోగిస్తారు. ఈ వ్యవస్థ మొదటి నుంచి చివరి వరకు ఎలా పనిచేస్తుందో సమగ్రంగా నిరూపించేందుకే తాజా పరీక్షను నిర్వహించారు. ఈ పరీక్ష ద్వారా పారాచూట్ వ్యవస్థ పనితీరును విజయవంతంగా ప్రదర్శించినట్లు ఇస్రో వర్గాలు వెల్లడించాయి. ఈ కీలక ప్రయోగం ఇస్రో ఒక్కదానితో మాత్రమే కాకుండా దేశంలోని ప్రముఖ రక్షణ, పరిశోధనా సంస్థల సమష్టి కృషితో సాధ్యమైంది. భారత వైమానిక దళం డీఆర్‌డీవో, భారత నౌకాదళం ఇండియన్ కోస్ట్ గార్డ్ ఈ పరీక్షలో ఇస్రోతో కలిసి పాలుపంచుకున్నాయి. ఈ సంస్థలన్నీ సమన్వయంతో పనిచేసి క్లిష్టమైన ప్రయోగాన్ని విజయవంతం చేశాయి. కాగా గగన్‌యాన్ మిషన్ ద్వారా వ్యోమగాములను సురక్షితంగా అంతరిక్షంలోకి పంపి, తిరిగి భూమికి తీసుకురావడమే లక్ష్యంగా ఇస్రో ముందుకు సాగుతోంది.

## గుట్కా కోసం డబ్బులు ఇచ్చేందుకు భర్త నిరాకరణ.. పిల్లలతో కలిసి ఆత్మహత్యకు పాల్పడిన భార్య



**లక్నో-నవభూమి:** గుట్కాకు అలవాటుపడిన మహిళ వాటి కోసం భర్తను డబ్బులు అడిగింది. అతడు నిరాకరించడంతో వారిద్దరి మధ్య గొడవ జరిగింది. ఈ నేపథ్యంలో తనతో పాటు పిల్లలకు విషమిచ్చి ఆత్మహత్యకు పాల్పడింది. ఉత్తరప్రదేశ్‌లోని చిత్రకూట్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. మజ్‌గవాన్ ప్రాంతానికి చెందిన 26 ఏళ్ల జ్యోతి గుట్కాకు బానిస అయ్యింది. అయితే అనారోగ్యం కలిగించే గుట్కా అలవాటు మానాలని భర్త బబ్బు యాదవ్ చెబుతుండేవాడు. ఈ నేపథ్యంలో ఈ విషయంపై భార్యాభర్తల మధ్య తరచుగా గొడవలు జరుగుతున్నాయి. కాగా, శనివారం ఉదయం గుట్కా కొనేందుకు భర్త బబ్బు యాదవ్‌ను జ్యోతి డబ్బులు అడిగింది. అతడు నిరాకరించడంతో వారిద్దరి మధ్య గొడవ జరిగింది. డ్రైవర్‌గా పని చేసే బబ్బు యాదవ్ డ్యూటీ కోసం ఇంటి నుంచి వెళ్లిపోయాడు. ఆ రోజు సాయంత్రం జ్యోతి తన ముగ్గురు పిల్లలకు విషం కలిపిన ఆహారం తినిపించింది. ఆమె కూడా ఆ విషాహారం తిన్నది. మరోవైపు పని తర్వాత బబ్బు ఇంటికి తిరిగి వచ్చాడు. నాలుగేళ్ల కుమారుడు నొప్పితో రోదిస్తూ కనిపించాడు. తల్లి తనకు చేదు ఆహారం తినిపించిందని చెప్పాడు. ఏడాది వయస్సున్న కుమార్తె అప్పటికే మరణించింది. జ్యోతి, ఇద్దరు పిల్లల పరిస్థితి విషమంగా ఉండటంతో వారిని వెంటనే కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు తరలించారు. కాగా, మెరుగైన వైద్యం కోసం సత్నా జిల్లా ఆసుపత్రికి వారిని రిఫర్ చేశారు. అక్కడకు తరలిస్తుండగా జ్యోతి, నాలుగేళ్ల కుమార్తె చంద్రమ్మ మార్గమధ్యలో మరణించారు. ఐదేళ్ల దీప్‌చంద్ ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్నాడు. చికిత్స పొందుతున్న ఆ బాలుడి పరిస్థితి కూడా విషమంగా ఉన్నట్లు డాక్టర్లు తెలిపారు. ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సోదరిని వేధిస్తున్న వ్యక్తి.. ఆమె కేక్ కట్ చేసిన కత్తితో పొడిచి చంపిన సోదరుడు




**భోపాల్-నవభూమి:** ఒక మహిళను తెలిసిన వ్యక్తి పెళ్లి పేరుతో వేధిస్తున్నాడు. ఈ విషయాన్ని సోదరుడికి ఆమె చెప్పింది. దీంతో తన స్నేహితులతో కలసి ఆ వ్యక్తిని హత్య చేశాడు. సోదరి బర్త్ డే రోజున కేక్ కట్ చేసేందుకు వినియోగించిన కత్తితో అతడ్ని పొడిచి చంపాడు. మధ్యప్రదేశ్‌లోని గుణ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. 21 ఏళ్ల అభిషేక్ టింగా సోదరి పుట్టిన రోజు ఇటీవల జరిగింది. పొడవైన కత్తితో కేక్ కట్ చేసింది. కాగా, ఆ మహిళతో పరిచయం ఉన్న అనిల్ ఆమె వెంటపడి వేధిస్తునాడు. తనను పెళ్లి చేసుకుంటే బంగారం, వెండి ఆభరణలు కొని ఇస్తానంటూ అనుచితంగా ప్రవర్తిస్తున్నాడు. ఆ మహిళ ఈ విషయాన్ని సోదరుడైన అభిషేక్‌కు చెప్పింది. దీంతో తన సోదరి పట్ల అగౌరవంగా, అసభ్యకరంగా ప్రవర్తించిన అనిల్‌ను హత్య చేయాలని అతడు భావించాడు. తన స్నేహితులతో కలిసి ప్లాన్ వేశాడు. అనిల్ కదలికలపై నిఘా పెట్టాడు. ఆన్‌లైన్‌లో కొన్ని కత్తులను ఆర్డర్ చేశాడు. మరోవైపు ఆగస్ట్ 22న అనిల్ ఒక చోట మద్యం సేవిస్తున్నట్లు అభిషేక్‌కు తెలిసింది. దీంతో తన స్నేహితులతో కలిసి అక్కడకు వెళ్లాడు.

## ఆధునిక ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థను విజయవంతంగా పరీక్షించిన డీఆర్‌డీఓ



**భువనేశ్వర్-నవభూమి:** అత్యాధునిక ఇంటిగ్రేటెడ్ ఎయిర్ డిఫెన్స్ వెపన్ సిస్టమ్ తొలి విమాన పరీక్షలను రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ విజయవంతంగా నిర్వహించింది. దేశీయంగా అభివృద్ధి చేసిన వాయు రక్షణ వ్యవస్థను శనివారం మధ్యాహ్నం 12.30 గంటలకు ఒడిశా తీరంలో పరీక్షించింది. వివిధ పొరలతో కూడిన వాయు రక్షణ వ్యవస్థ ఐఏడీడబ్ల్యూఎస్.. ఉపరితలం నుంచి గగనతలానికి క్షిపణులు, వాయు రక్షణ వ్యవస్థ క్షిపణులు, అధిక శక్తిగల లేజర్ ఆధారిత డైరెక్ట్ ఎనర్జీ వెపన్స్ వ్యవస్థను కలిగి ఉంది. ఈ నేపథ్యంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ డీఆర్‌ఎస్‌డీఓ, సాయుధ దళాలను ఎక్స్ వేదికగా అభినందించారు. ఐఏడీడబ్ల్యూఎస్‌ను ఆగస్టు 23న 12.30 గంటల సమయంలో ఒడిశా తీరం నుంచి డీఆర్‌డీఓ విజయంతంగా పరీక్షించిందని చెప్పారు. ఇది బహుళ అంచెల ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ అని, ఇందులో భారత్ అభివృద్ధి చేసిన క్విక్ రియాక్షన్ సర్ఫేస్ టు ఎయిర్ మిసైల్ అడ్వాన్స్‌డ్ వెరీ షార్ట్ రేంజ్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌మిసైల్స్, హైపవర్ లేజర్ ఆధారిత డైరెక్ట్ ఎనర్జీ వెపన్స్ (%ణజుఔ%) ఉన్నాయన్నారు. ఐఏడీడబ్ల్యూఎస్‌ను విజయవంతంగా అభివృద్ధి చేసిన డీఆర్డీఓ, సైనిక దళాలను అభినందిస్తున్నానని చెప్పారు. ఈ ప్రత్యేకమైన పరీక్ష బహుళ అంచెల గగనతల రక్షణ వ్యవస్థ సామర్థ్యాన్ని తెలియజేసిందన్నారు. శత్రువులు ప్రయోగించే గగనతల ఆయుధాల నుంచి ఆయా ప్రాంతాల రక్షణను ఇది బలోపేతం చేయనుందని వెల్లడించారు.



## మన విద్యార్థులను 'ఏఐ'కు సిద్ధం చేయాలి!

కృత్రిమ మేధస్సును (ఏఐ) ప్రాథమిక, మాధ్యమిక విద్యలో ప్రవేశపెట్టడం నేటి ఆధునిక బోధనా విధానాలలో కీలక అవసరం. దేశాలు తమ విద్యార్థులను ఏఐ ఆధారిత భవిష్యత్తుకై సిద్ధం చేయడానికి పోటీపడుతున్నాయి. ఈ నేపథ్యంలో వివిధ దేశాలు ప్రత్యేకమైన విధానాలను, అమలు వ్యూహాలను అభివృద్ధి చేశాయి. చైనా ఏఐ విద్యలో ముందంజలో ఉంది. మూడవ తరగతి నుంచే తప్పనిసరి ఏఐ పాఠ్య ప్రణాళికను ప్రవేశపెట్టడం చైనా ప్రత్యేకత. విద్యార్థులకు మెషీన్ లెర్నింగ్, కంప్యూటర్ విజన్, స్పీచ్ రికగ్నిషన్ వంటి అంశాలను పరిచయం చేస్తూ ప్రత్యేక పాఠ్య పుస్తకాలను రూపొందించారు. టెక్నాలజీ కంపెనీల సహకారంతో ఏఐ లెర్నింగ్ ప్లాట్‌ఫామ్‌లను అభివృద్ధి చేశారు. వీటి ద్వారా చిన్న పిల్లలకు క్లిష్టమైన ఏఐ అంశాలను అర్థమయ్యేలా బోధిస్తున్నారు. ఏఐ ఆధారిత స్మార్ట్ తరగతి గదులను కూడా అభివృద్ధి చేశారు. దక్షిణ కొరియా ప్రాథమిక స్థాయి నుంచే కంప్యూటేషనల్ థింకింగ్‌పై ఎక్కువ శ్రద్ధతో సాధారణ విషయాలలోకి ఏఐ అక్షరాస్యతను ప్రవేశపెట్టడం ద్వారా సమగ్ర విద్యా విధానాన్ని రూపొందించింది. సింగపూర్ మాధ్యమిక స్థాయిలో ఏఐ విద్యను నిర్మాణాత్మకంగా అమలు చేసింది. ఏఐ అక్షరాస్యత, ప్రోగ్రామ్, కోడ్ ఫర్ ఫన్ వంటి కార్యక్రమాలు విద్యార్థులకు ప్రయోగిక అనుభవాన్ని అందిస్తున్నాయి. ఉపాధ్యాయ శిక్షణ, పరిశ్రమ భాగస్వామ్యం ద్వారా ఏఐ విద్యను సమర్థంగా బోధించేలా చర్యలు తీసుకున్నారు. అమెరికా రాష్ట్రాల వారీగా ఏఐ విద్యను అమలు చేస్తోంది. స్థానిక అవసరాలకు అనుగుణంగా ఏఐ విద్యా కార్యక్రమాలను రూపొందించింది. స్టెమ్ విధానం, నైతిక ఏఐ వినియోగంపై అమెరికా శ్రద్ధచూపుతోంది. గూగుల్, ఐబీఎం వాట్సన్, మైక్రోసాఫ్ట్ వంటి ప్రైవేటు రంగ సంస్థలు ఏఐ విద్యా కార్యక్రమాలను అభివృద్ధి చేయడంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయి. భారతదేశంలో ఏఐ విద్యా ప్రణాళికను దశల వారీగా అమలు చేయడం సమర్థవంతమైన మార్గంగా భావించాలి. ప్రాథమిక స్థాయిలో (1-3 తరగతులు) విద్యార్థులకు ఏఐ పరిచయం చేసే విధానం పునాది స్థాయిలో ఉండాలి. పిల్లలకు ఆకర్షణీయమైన అభ్యాస (ప్రాక్టికల్) విధానాల ద్వారా కంప్యూటేషనల్ థింకింగ్‌ను పరిచయం చేయాలి. విజువల్ ప్రోగ్రామింగ్ టూల్స్, రోబోట్- ఆధారిత విద్య ద్వారా ప్రాథమిక ప్రోగ్రామింగ్, లాజికల్ థింకింగ్ నైపుణ్యాలను అభివృద్ధి చేయాలి. ఉన్నత ప్రాథమిక విద్య (4-6 తరగతులు)లో విద్యార్థులకు సరైన పాఠ్య ప్రణాళిక, ప్రాక్టికల్ ఉదాహరణలు, సరళమైన మెషిన్ లెర్నింగ్ ప్రాజెక్టుల ద్వారా మౌలిక ఏఐ భావనలను బోధించాలి. చిన్న చిన్న మెషీన్ లెర్నింగ్ ప్రాజెక్టులు, ఇంటరాక్టివ్, సూపర్‌వైజ్డ్ లెర్నింగ్ ప్రయోగాల ద్వారా మరింత లోతుకు తీసుకువెళ్లాలి. ఏఐ నైతికత గురించి అవగాహన పెంచాలి. మాధ్యమిక స్థాయిలో తరగతులు) గణనీయమైన మార్పులు తీసుకురావాలి. విద్యార్థులు పైథాన్ వంటి భాషలను నేర్చుకోవాలి. డేటా విశ్లేషణ, మెషీన్ లెర్నింగ్ అల్గారిథమ్‌లను ప్రాక్టికల్ ప్రాజెక్టుల ద్వారా అధ్యయనం చేయాలి. ఈ దశలో ఏఐ సామాజిక ప్రభావంపై అవగాహన పెంచాలి. 10-12 తరగతులు ఏఐ విద్యకు మరింత ప్రాముఖ్యతను తెచ్చే దశ. అధునాతన ప్రోగ్రామింగ్, పరిశ్రమ సహకార ప్రాజెక్టులు ఇందులో భాగం కావాలి. విద్యార్థులు ఏఐ అభివృద్ధి వినియోగంపై నైతిక అవగాహన పెంచుకునేలా చర్యలు తీసుకోవాలి. ఏఐ విద్యా ప్రణాళిక విజయవంతంగా అమలవ్వాలంటే తగిన మౌలిక సదుపాయాలు ఉండాలి. దీనిలో అధిక వేగం గల ఇంటర్నెట్, కంప్యూటింగ్ పరికరాలు, ఏఐ లెర్నింగ్ ప్లాట్‌ఫామ్‌లు, స్మార్ట్ తరగతి గదులు ముఖ్యమైనవి. ఉపాధ్యాయులు సాంకేతిక పరిజ్ఞానం కలిగి ఉండాలి. వారి శిక్షణ కోసం ప్రత్యేక కార్యక్రమాలను అమలు చేయాలి. పరిశ్రమ మెంటర్ల సహకారం విద్యార్థులకు ఉపయుక్తం. సాంప్రదాయ పాఠ్య ప్రణాళికలో ఏఐను సమర్థంగా అనుసంధానించాలి. గణితంలో స్టాటిస్టికల్ కాన్సెప్ట్స్, సైన్స్‌లో డేటా అనాలిసిస్, భాషా పాఠాలలో సహజ పద్ధతిలో నేర్చుకునే (ఎన్‌ఎల్‌పీ) అంశాలు ఉండాలి.

ఏఐ నైతికత, సంఘంపై ప్రభావాన్ని సామాజిక శాస్త్రాల బోధనలో భాగం చేయాలి. విద్యార్థుల పురోగతిని మూల్యాంకనం చేయడానికి ప్రాజెక్ట్-ఆధారిత, నిరంతర మూల్యాంకన విధానాలను అనుసరించాలి. భారతదేశం ఏఐ విద్యను విజయవంతంగా అమలు చేయాలంటే అంతర్జాతీయ ఉత్తమ పద్ధతులను గణనలోకి తీసుకొని, స్థానిక విద్యా అవసరాలకు అనుగుణంగా ప్రణాళికను రూపొందించాలి.

మన జాతి భవిష్యత్తు మనం భావితరాలకు అందించే విద్యపై ఆధారపడి ఉంది. ప్రపంచ దేశాలలో అగ్రగామిగా నిలవడానికి విద్యలో ఏఐ చేర్చడం లాంటి సంస్కరణలను వెంటనే చేపట్టడం ఇప్పుడు తక్షణావసరం.

## మొదటి డిజిటల్ అక్షరాస్యతా రాష్ట్రంగా కేరళ ఎలా ఉదయించింది ?



కేరళ భారతదేశంలో మొదటి డిజిటల్ అక్షరాస్యత కలిగిన రాష్ట్రంగా మారడం కేవలం సాంకేతికతను స్వీకరించడం మాత్రమే కాదు. ఇది సామాజిక సాధికారత, వ్యూహాత్మక దృష్టి, నిరంతర కృషికి సంబంధించిన ఒక గొప్ప కథ. డిజిటల్ అంతరం తరచుగా ఉన్న సామాజిక-ఆర్థిక అసమానతలను ప్రతిబింబించే దేశంలో, కేరళ వయసు, లింగం లేదా నేపథ్యంతో సంబంధం లేకుండా ఏ పౌరుడూ డిజిటల్ విప్లవంలో వెనుకబడి ఉండకుండా ఒక మిషన్‌ను చేపట్టింది. ఈ గొప్ప విజయం మానవ అభివృద్ధికి రాష్ట్ర దీర్ఘకాలిక నిబద్ధతకు నిదర్శనం. నిజమైన అక్షరాస్యత సమాజం దాని అన్ని కోణాలలో నైపుణ్యం కలిగి ఉండాలని ఇది నిరూపిస్తుంది.

**డిజిటల్ నిరక్షరాస్యుల గుర్తింపు:**
వంతెనను నిర్మించే ముందు, అగాధాన్ని అర్థం చేసుకోవాలి. కేరళ విజయం పునాది ఒక ఖచ్చితమైన, అపూర్వమైన భారీ సర్వే కారణం. అదే డిజిటల్ నిరక్షరాస్యుల గుర్తింపు. ఇది కేవలం ఉన్నత స్థాయి ఆదేశం కాదు. ప్రతి గ్రామం, ఇంటిని చొచ్చుకుపోయిన ఒక అట్టడుగు ఉద్యమం. సుదీర్ఘ వారసత్వం ఉన్న రాష్ట్ర అక్షరాస్యత మిషన్, 83 లక్షల కుటుంబాలతో మాట్లాడటానికి అంకితమైన వాలంటీర్ల సైన్యాన్ని సమీకరించింది. వారు కేవలం వ్యక్తులను లెక్కించలేదుబీ వారి నిర్దిష్ట సవాళ్లను అర్థం చేసుకున్నారు. డిజిటల్ నిరక్షరాస్యులలో గణనీయమైన సంఖ్యలో మహిళలు, వృద్ధులు ఉన్నారని వారు కనుగొన్నారు, వారికి సాంకేతికత భయంకరంగా అసంబద్ధంగా అనిపించింది. ఈ సమగ్ర మ్యాపింగ్ రాష్ట్రానికి ఒక ఖచ్చితమైన రోడ్‌మ్యాప్‌ను అందించింది. ఇది సవాలు స్థాయిని మాత్రమే కాకుండా, దాని మానవ కోణాన్ని కూడా హైలైట్ చేసింది.




**ఒక సమగ్ర శిక్షణా కార్యక్రమం:**
సర్వే నుండి వచ్చిన డేటా సమగ్ర శిక్షణా కార్యక్రమంకు ఇంధనంగా పనిచేసింది. ఇది సృజనాత్మకంగా, కలుపుగోలుగా ఉంది. ఈ పాఠ్యప్రణాళికను దూరపు విద్యావేత్తలు కాకుండా, ప్రజల నిజ ప్రపంచ అవసరాలను అర్థం చేసుకున్న స్థానిక నిపుణులు అభివృద్ధి చేశారు. "డిజి కేరళం" అని పిలవబడే ఈ కార్యక్రమం ప్రాథమిక కంప్యూటర్ నైపుణ్యాలకు మించిపోయింది. స్థానిక కమ్యూనిటీ కేంద్రాలు, గృహాలలో తరచుగా నిర్వహించబడే శిక్షణ మాడ్యూల్స్, ఆచరణాత్మకమైన, జీవితాన్ని మార్చే నైపుణ్యాలపై దృష్టి సారించాయి. పాల్గొనేవారు స్మార్ట్‌ఫోన్‌ను ఎలా ఆపరేట్ చేయాలో, యుటిలిటీ బిల్లుల కోసం సురక్షితమైన ఆన్‌లైన్ చెల్లింపులు చేయడం, కె - స్మార్ట్ వంటి పోర్టల్స్ ద్వారా ప్రభుత్వ సేవలను ఉపయోగించడం, డిజిటల్ మోసాన్ని ఎలా గుర్తించి నివారించాలో నేర్చుకున్నారు. ఈ కార్యక్రమం వినియోగదారు కేంద్రీకృత రూపకల్పనలో ఒక మాస్టర్‌క్లాస్. ఇది సాంకేతికతను సులభంగా చేరుకోగలిగేలా పౌరుల దైనందిన జీవితాలకు నేరుగా సంబంధం కలిగి ఉండేలా చేసింది. ఈ శిక్షణ పూర్తిగా డిజిటల్ ప్రక్రియల ద్వారా పూర్తయింది. బహుళ-స్థాయి "సూపర్-చెక్" వ్యవస్థ ద్వారా ధృవీకరించబడింది. ఇది ఈ ప్రాజెక్ట్ స్వంత సాంకేతిక సమగ్రత గురించి చాలా చెబుతుంది.

**వృద్ధులు - వెనుకబడిన వర్గాల ఏకీకరణ:**
ఈ ప్రయాణంలో అత్యంత స్ఫూర్తిదాయకమైన అధ్యాయం వృద్ధులు, వెనుకబడిన వర్గాల ప్రత్యేక ఏకీకరణ. చాలా డిజిటల్ అక్షరాస్యత కార్యక్రమాలు యువ జనాభాపై దృష్టి సారిస్తుండగా, కేరళ మిషన్ ఎవరినీ వదిలిపెట్టలేదు. వృద్ధుల డిజిటల్ సాధికారత కేవలం సౌలభ్యం కోసం మాత్రమే కాకుండా, గౌరవం, అనుసంధానం కోసం కూడా అని రాష్ట్రం గుర్తించింది. వారి మనవరాళ్లకు వీడియో కాల్ చేయడం నేర్చుకుంటున్న వృద్ధుల కథలు, ఆత్మవిశ్వాసంతో ఆన్‌లైన్‌లో తమ బిల్లులు చెల్లిస్తున్న సీనియర్ సిటిజన్ల కథలు వెలుగులోకి వచ్చాయి. అట్టప్పాడి, ఎడమలకుడి వంటి మారుమూల గిరిజన ప్రాంతాలలో భౌగోళిక ఒంటరితనం గణనీయమైన సవాళ్లను సృష్టించినప్పుడు, శిక్షణ స్థానిక పరిస్థితులు, భాషలకు అనుగుణంగా మార్చబడింది. సమ్మిళితత్వం పట్ల ఈ అచంచలమైన నిబద్ధత సాంకేతికతను కొద్దిమందికి మాత్రమే ఉన్న ఒక హక్కు నుండి అందరికీ ఒక హక్కుగా మార్చింది.

**ప్రభావం - ప్రయోజనాలు:**
ఈ డిజిటల్ చైతన్యం ప్రయోజనాలు ఇప్పటికే కేరళ సమాజంలో అల్లుకుపోయాయి. విస్తృత డిజిటల్ నైపుణ్యాలు ఇ-గవర్నెన్స్‌కు ప్రాప్యతను సులభతరం చేసింది. ఇది ప్రభుత్వ సేవలను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా చేసింది. ప్రజలు డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో పాల్గొనడానికి, ఆర్థిక సేవలను పొందేందుకు వీలు కల్పించడం ద్వారా ఇది ఆర్థిక సమ్మిళితత్వాన్ని ప్రోత్సహించింది. స్పష్టమైన ప్రయోజనాలకు మించి, ఇది వార్తలు, ఆరోగ్య సమాచారం, విద్యా వనరులను అపూర్వమైన సులభంగా యాక్సెస్ చేయగల మరింత సమాచారవంతమైన నిమగ్నమైన పౌరసమాజాన్ని పెంపొందించింది.

**జాతీయ డిజిటల్ అక్షరాస్యత రేటుతో పోలిస్తే ఇది** దాదాపు 38%గా ఉంది. కేరళ దాదాపు 100% డిజిటల్ అక్షరాస్యత సాధించడం ఒక పదునైన శక్తివంతమైన వ్యత్యాసంగా నిలుస్తుంది. ఇది కేవలం సంఖ్యల పోలిక కాదు. ఇది రెండు ప్రాథమికంగా భిన్నమైన విధానాల ప్రతిబింబం. మిగతా రాష్ట్రాల కృషి ఎక్కువగా మౌలిక సదుపాయాలు విస్తృత విధానంపై దృష్టి సారించగా, కేరళ విజయం దాని అట్టడుగు స్థాయి, మానవ కేంద్రీకృత నమూనాలో ఉంది. డిజిటల్ సాధికారతను సార్వత్రిక విద్యలో తదుపరి తార్కిక దశగా చూసే ఒక వ్యవస్థను నిర్మించడానికి కేరళ తన ప్రస్తుత బలాన్ని ఉపయోగించుకుంది. వాటిని చూస్తే దీని బలాలు అధిక అక్షరాస్యత రేటు, స్థానిక స్వయం పరిపాలన సంస్థల బలమైన నెట్‌వర్క్, సామాజిక సంక్షేమ సంస్కృతి. కేరళ తన స్వంత డిజిటల్ అంతరాన్ని తగ్గించడమే కాకుండా, మిగతా భారతదేశానికి ఒక ప్రతిరూపణీయ బ్లూప్రింట్‌ను కూడా అందించింది. నిజమైన డిజిటల్ దేశానికి మార్గం ఒక మెగా-ప్రాజెక్ట్‌తో ప్రారంభం కాదు, ఒక సాధారణ, శక్తివంతమైన ఆలోచనతో ప్రారంభమవుతుంది అని ఇది నిరూపిస్తుంది.

**జనక మోహన రావు దుంగ**
**8247045230**

## కమ్యూనిస్ట్ యోధుడు సురవరం సుధాకర్‌రెడ్డి



భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమంలో పలు దశలు గడిచాయి. స్వాతంత్ర్యానంతర కాలంలో, ముఖ్యంగా తెలంగాణా ప్రాంతం నుంచి అనేకమంది నాయకులు ఈ ఉద్యమాన్ని ప్రజలకు దగ్గర చేయడంలో, పల్లెల్లో, పట్టణాల్లో వేర్లు వేసేలా చేయడంలో విశిష్ట పాత్ర పోషించారు. ఆ మహానుభావులలో ఒకరు సురవరం సుధాకర్‌రెడ్డి. ఆయన కేవలం ఒక రాజకీయ నాయకుడు మాత్రమే కాకుండా, కమ్యూనిస్టు సిద్ధాంతాల పట్ల అచంచలమైన నిబద్ధత, ప్రజల కష్టాలకు అంకితభావం, త్యాగం, క్రమశిక్షణలతో నిండిన జీవితాన్ని గడిపారు.

**బాల్యం, విద్యాభ్యాసం**
సుధాకర్‌రెడ్డి ఒక మధ్యతరగతి కుటుంబంలో జన్మించారు. చిన్ననాటి నుంచే ఆయనలోని మానవతా గుణాలు, సామాజిక అసమానతలపై వ్యతిరేక దృక్పథం స్పష్టంగా కనిపించేవి. విద్యాభ్యాసం సమయంలోనే ఆయనపై ఎడమవాద ఆలోచనల ప్రభావం చూపింది. ఆయన కాలేజీ రోజులలోనే విద్యార్థి ఉద్యమాలలో పాల్గొని, స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా ప్రజా సమస్యలపై పోరాటాలు మొదలుపెట్టారు.

ఈ సమయంలో ఆయన వ్యక్తిత్వం ఒక నాయకుడిగా రూపుదిద్దుకుంది. ఆయనలోని క్రమశిక్షణ, మాట్లాడే తీరు, ప్రజలను ఆకర్షించే సామర్థ్యం, ఆలోచనల పటిమ - ఇవన్నీ ఆయనను పార్టీకి ఒక ఆభరణంగా మార్చాయి.

**రాజకీయ ప్రవేశం**
భారత కమ్యూనిస్టు పార్టీలో సుధాకర్‌రెడ్డి మొదట విద్యార్థి విభాగం ద్వారా ప్రవేశించారు. అక్కడి నుంచి ఆయన క్రమంగా ప్రజా ఉద్యమాల నాయకుడిగా ఎదిగి, తర్వాత శాసనసభ, పార్లమెంటు స్థాయిలో కూడా నిలబడ్డారు.

తెలంగాణా రైతాంగ సమస్యలు, కార్మిక వర్గ సమస్యలు, నిరుద్యోగ యువత కష్టాలు - వీటన్నింటినీ ఆయన ప్రధానంగా ఎంచుకున్నారు. ఆయన రాజకీయ శైలి ఒక వైపు సూత్రనిబద్ధతతో ఉండగా, మరో వైపు ప్రజలకు అర్థమయ్యేలా సరళమైన భాషలో చెప్పగలగడం.

**పార్లమెంటు-ప్రజాప్రతినిధి పాత్ర**
సురవరం సుధాకర్‌రెడ్డి రెండు సార్లు నల్లగొండ లోక్‌సభ సభ్యుడిగా ఎన్నికయ్యారు. 1998లో మరియు 2004లో ఆయన విజయాన్ని సాధించారు. పార్లమెంటులో ఉన్నప్పుడు ఆయన ఎల్లప్పుడూ పేదల సమస్యలు, రైతు ఆత్మహత్యలు, నిరుద్యోగం, సామాజిక అసమానతలు, విద్యా, వైద్య రంగాలలో ప్రభుత్వ వైఫల్యాలు వంటి విషయాలపై ధైర్యంగా గొంతెత్తారు.

ఆయన ప్రశ్నలు, ప్రసంగాలు ఎల్లప్పుడూ ప్రజా కోణంలో ఉండేవి. పార్లమెంటులో ఆయన నిరాడంబరమైన కానీ బలమైన వాదనలతో గౌరవం పొందారు.

**పార్టీ నిర్మాణం నాయకత్వం**
సుధాకర్‌రెడ్డి జీవితంలో ఒక ప్రధాన ఘట్టం ఆయన భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక కావడం. 2012లో ఆయన ఈ బాధ్యతలు స్వీకరించారు. ఈ పదవిలో ఆయన ఎనిమిదేళ్లు పనిచేశారు.

ఆ సమయంలో దేశ రాజకీయాల్లో బలమైన మార్పులు చోటుచేసుకున్నాయి. పక్ష శక్తులు బలపడుతున్న వేళ, కమ్యూనిస్టు పార్టీలు క్షీణిస్తున్న దశలో కూడా ఆయన పార్టీని కాపాడి, ముందుకు నడిపారు. ఆయన వ్యూహాలు, ఐక్యతా ప్రయత్నాలు, ప్రజా ఉద్యమాలపై దృష్టి సారించడం - ఇవన్నీ CPIని నిలబెట్టాయి.

**ప్రజా సమస్యల పట్ల అంకితభావం**
సుధాకర్‌రెడ్డి ఎప్పటికీ ప్రజా సమస్యలే రాజకీయాల కేంద్రం కావాలి అని నమ్మేవారు. ఆయన కేవలం వేదికలపైనే కాకుండా, పల్లెల్లో ప్రజలతో కలసి తిరిగి, వారి బాధలు విన్నారు. రైతు ఆత్మహత్యలు, బీడీ కార్మికుల దౌర్భాగ్యం, గిరిజనుల భూమి సమస్యలు, కూలీల కష్టాలు - ఈ అన్నింటినీ ఆయన స్వయంగా పరిశీలించి, పోరాటాలకు నడిపించారు.

**సిద్ధాంతపరమైన క్రమశిక్షణ**
కమ్యూనిస్టు ఉద్యమంలో వర్గపోరాట సిద్ధాంతాన్ని, మార్క్సిస్టు-లెనినిస్టు ఆలోచనలను ఆయన ఎప్పటికీ విస్మరించలేదు. మారుతున్న రాజకీయ పరిస్థితులకు తగిన విధంగా వ్యూహాలను మార్చినా, మూల సిద్ధాంతాల విషయంలో ఎప్పటికీ రాజీ పడలేదు.

ఆయన ప్రసంగాలలో ఎప్పుడూ మార్క్స్, లెనిన్, భగత్‌సింగ్, పొట్టిశ్రీరాములు వంటి మహానుభావుల ప్రస్తావన తప్పక ఉండేది.

**అంతర్జాతీయ దృక్పథం**
సుధాకర్‌రెడ్డి కేవలం దేశీయ నాయకుడు కాదు, అంతర్జాతీయ కమ్యూనిస్టు వేదికలపై కూడా చురుకుగా పాల్గొన్నారు. ప్రపంచ కార్మిక ఉద్యమాలు, సోషలిస్టు దేశాల అనుభవాలు, కాపిటలిస్టు వలసవాద విధానాలపై ఆయన విశ్లేషణలు ఎల్లప్పుడూ లోతైనవి. చైనా, క్యూబా, వియత్నాం, రష్యా వంటి దేశాల ఉదాహరణలు తీసుకుని, భారత కమ్యూనిస్టు ఉద్యమానికి దిశా నిర్దేశం ఇచ్చేవారు.

**వ్యక్తిత్వం:** ఆయన వ్యక్తిత్వం చాలా నిరాడంబరమైనది, నిజాయితీతో నిండినది. వ్యక్తిగత జీవనశైలి సాదాసీదాగా ఉండేది. ఆయన ఎప్పుడూ ఆడంబరాన్ని ద్వేషించారు. ప్రజలతో మమేకం కావడమే ఆయనకు ఆనందం. అందుకే ఆయన ఎక్కడికెళ్లినా గౌరవం పొందేవారు.

**విమర్శలు.. సవాళ్లు**
సుధాకర్‌రెడ్డి ఎదుర్కొన్న ప్రధాన సవాళ్లలో ఒకటి - కమ్యూనిస్టు పార్టీల విభజనలు, బలహీనతలు. CPI, CPI(M), ఇతర ఎడమపక్ష శక్తుల మధ్య ఉన్న విభేదాలను తొలగించి, ఐక్యత కోసం ఆయన తీవ్రంగా కృషి చేశారు. అయితే పూర్తి ఫలితాలు రాకపోయినా, ఆయన ప్రయత్నాలు ఎడమపక్ష రాజకీయాలపై గణనీయమైన ప్రభావం చూపాయి.

మరో సవాలు - మారుతున్న రాజకీయ పరిస్థితుల్లో ప్రజలను కమ్యూనిజం వైపు మళ్లించడం. లిబరలైజేషన్, ప్రైవేటీకరణ, గ్లోబలైజేషన్ దశలో కమ్యూనిస్టు పార్టీలు క్షీణించాయి. అయినప్పటికీ ఆయన ఉద్యమాల ద్వారా ప్రజలకు ప్రత్యామ్నాయం చూపించారు.

**వారసత్వం..** సురవరం సుధాకర్‌రెడ్డి జీవితం నేటి తరాలకు ఒక గొప్ప ప్రేరణ. ఆయన చూపిన మార్గం -ప్రజా సమస్యలపై నిలబడటం, సమానత్వ సమాజం కోసం పోరాడటం, సిద్ధాంతపరమైన క్రమశిక్షణను పాటించడం.

ఆయన పేరు ఎల్లప్పుడూ భారత కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రలో నిలిచిపోతుంది. చరిత్రలో ఆయన కాలం ఒక స్థిరత్వం, ఆత్మవిశ్వాసం, ప్రజా ఉద్యమాలకు కొత్త ఊపిరి ఇచ్చిన కాలంగా గుర్తించబడుతుంది.

సురవరం సుధాకర్‌రెడ్డి నిజంగా ఒక కమ్యూనిస్టు యోధుడు. ఆయన పోరాటం కేవలం ఒక పార్టీ కోసం కాదు, సమాజం కోసం. ఆయన జీవితం మనకు చెబుతున్న సత్యం - ప్రజల కోసం నిలబడే నాయకుడు ఎప్పటికీ చరిత్రలో చెరిగిపోడు.

భారత రాజకీయాల్లో కమ్యూనిస్టు శక్తులు తగ్గుముఖం పట్టినప్పటికీ, ఆయన వారసత్వం నేటికీ దిశా నిర్దేశం చేస్తోంది. ఆయన జీవితం మనకు ఒక పాఠం - నిజమైన రాజకీయాలు అంటే ప్రజలతో మమేకం అవడం, వారి కష్టాల కోసం నిరంతరం పోరాటం చేయడం.

**-షహనాజ్**




## గణేశ వ్రత కథ మర్మం ఇదీ

భక్తి

ఎన్నో ఏళ్ళ నుంచి వినాయక చవితి రోజున మనం పూజ చేసుకొని, చివర్లో వ్రత కథలు వింటున్నాం. కానీ ఆ వ్రత కథలను సరిగ్గా అర్థం చేసుకోలేదేమో అనిపిస్తుంది. ఆ కథల్లో తెలుసుకోదగిన అంతరార్థాలు అనేకం ఉన్నాయి. ఆ విశేషాలన్నీ... లోతుగా పరిశీలించినప్పుడే తెలుస్తాయి. గజుడు అనేవాడు ఒక రాక్షసుడు. అతను శివుడి కోసం తపస్సు చేశాడు. ఆ బేల శంకరుడు (అమాయకుడైనవాడు... బోళా శంకరుడు కాదు) ప్రత్యక్షమై... "ఏ వరం కావాలి?" అని అడిగాడు. అప్పుడు గజుడు తన రాక్షస బుద్ధితో "నువ్వు నా పొట్టలో లింగ రూపంలో ఉండిపోవాలి" అని కోరాడు. శివుడు సరేనని అలాగే ఉండిపోయాడు. పార్వతీదేవి తన భర్త జాడ గురించి విష్ణువును ఆశ్రయించింది. తన భర్తను తనకు ఇప్పించవలసిందిగా కోరింది. శ్రీహరి దేవతలందరినీ పిలిచి... తలొక వాద్యాన్నీ ఇచ్చాడు. ఒకరు వేణువు ఊదేవారుగా, మరొకరు మద్దెల మోగించేవారుగా, నందీశ్వరుణ్ణి నృత్యం చేసేవాడిగా... ఇలా వేషాలు వేయించాడు. గజుడు ఉండే నగరానికి వారిని తనతో పాటు తీసుకువెళ్ళి, నృత్య గీత వినోదాన్ని ప్రదర్శించాడు. గజుణ్ణి మెప్పించి... అతని ఉదరంలో ఉన్న శంకరుణ్ణి బయటకు తెచ్చుకున్నాడు. శంకరుడు కైలాసానికి వస్తూనే... తనను కైలాస ముఖద్వారం వద్ద నిరోధించిన వినాయకుడి శిరస్సును శూలంతో ఖండించాడు. దుఃఖించిన పార్వతికి ఆనందాన్ని కలిగిస్తూ... ఆ గజుడి శిరస్సుని తెచ్చి... శిరస్సులేని వినాయకుడికి అతికించాడు. ఆ కారణంగా... వినాయకుడి శిరస్సు గజాసురుడి శిరస్సే అవుతోంది కదా! దానికే మనం పూజ చేస్తున్నాం!

**ఎన్నెన్నో సందేహాలు...**
ఊరకే కథ విని అక్షతలను తలపైన ధరించడం కాదు, కథలో విశేషాన్ని గమనించాలి. గజుడు రాక్షసుడు. అతను తపస్సు చేస్తే... దేవతా విరోధి అయిన అతనికి శివుడు ప్రత్యక్షం కావడం దేనికి? పోనీ ప్రత్యక్షమైనా... తన ఉదరంలో ఆత్మ లింగరూపంలో ఉండిపోవాలని ఆ రాక్షసుడు కోరినంత మాత్రాన... దానికి అంగీకరించడం దేనికి? 'లయం' అనే బాధ్యతను నిర్వర్తించేవాడు శివుడు. మరి ఆ బాధ్యతను మరెవరికైనా అప్పగించాలి కదా! భార్యకు కూడా ఒక్క మాట చెప్పకుండా... ఎంతకాలం గజుడి ఉదరంలో ఉండాలని కనీసం అడగనక్కరలేదా? తనకు లయం అనే బాధ్యతను అప్పగించిన ఆది పరాశక్తికైనా చెప్పి, అనుమతి పొందనక్కరలేదా? పైగా... లోకాలన్నిటినీ పరిపాలించే పార్వతీదేవికి తన భర్త జాడ తెలియలేదా? విష్ణువును ఆశ్రయించి ఆయనను ఇప్పించవలసిందిగా ఎందుకు కోరాలి? సరే... విష్ణువు సుదర్శన చక్రాన్ని పంపి ఉంటే... గజరాజు తల తెగి, శంకరుడు బయటకు రాగలిగేవాడు కదా! దేవతలందరితోనూ శ్రీహరి విచిత్ర వేషాలు వేయించడం ఏమిటి? వాళ్ళతో తనూ వెళ్ళడం ఏమిటి? నృత్యోత్సవం ఏమిటి? ఇలా ఆలోచించే కొద్దీ అసంబద్ధంగా అనిపించడం లేదూ? ఈ కథను తరచి తరచి చూస్తే... లోపలి విషయం అర్థమవుతుంది.

గజుడి తపశ్శక్తి...ఆ రాక్షసుడి పేరు గజుడు కాదు గ-జుడు. 'గ' అంటే గతించడం. 'జ' అంటే జన్మించడం. చాలామంది చావడం, పుట్టడం అనే జనన మరణ చక్రంలో పడిపోతూ ఉంటే... ఇతనికి తన జన్మను శాశ్వతం చేసుకోవాలని, పునర్జన్మ లేకుండా చేసుకోవాలని ఆలోచన కలిగింది. దాంతో అతను శంకరుడి గురించి తపస్సు చేశాడు. శంకరుడు అతని తపశ్శక్తి స్థాయిని గమనించాడు. తాను ప్రత్యక్షం అయి తీరాల్సినంత తపస్సు చేశాడని గుర్తించాడు. ఆయన పరమ ధర్మమూర్తి కాబట్టి... ఆత్మలింగ రూపంలో తన ఉదరంలో ఉండాలని గజుడు కోరగానే... అతని తపశ్శక్తి స్థాయి కారణంగా... తప్పనిసరి పరిస్థితుల్లో గజుడి ఉదరంలో ఉండిపోయాడు. శంకరుడు లింగరూపంలో తన ఉదరంలో ఉండిపోగానే... ఆ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనుకున్న గజుడు నిత్యం రుద్రాభిషేకాన్ని, మంత్ర సాధనను మరింత తీవ్ర నిష్ఠతో కొనసాగించాడు. పార్వతీదేవి ప్రార్థన మేరకు... 'శంకరుడు ఎక్కడ ఉన్నాడా?' అని శ్రీహరి దివ్య దృష్టితో గమనించి నివ్వెరపోయాడు. గజుడిది తాను సుదర్శనాన్ని పంపినా తల తెగిపడనంత తపశ్శక్తి అని తెలుసుకున్నాడు. అంతేకాదు... అంతకుముందు శంకరుణ్ణి మాత్రమే దర్శించగలిగే తపశ్శక్తి కాస్తా... శంకరుడు అతని ఉదరంలో ఉన్న సమయంలో చేసిన రుద్రాభిషేక, మంత్ర సాధనల కారణంగా దేవతలందరినీ దర్శించగలిగే స్థాయికి పెరిగిందని శ్రీహరి గ్రహించాడు. అందుకే దేవతలందరినీ వాద్యకారుల్ని చేశాడు. జన్మలక్షణం ప్రకారం గజుడు అహంకారి. తమోగుణం ఉండేవాడు. కాబట్టి అతణ్ణి ఎదిరించి, భయపెట్టడం వల్ల ప్రయోజనం ఉండదని, అతణ్ణి ఆనందపరచి, ఆ ఆనంద సమయంలో శంకరుణ్ణి బయటకు రప్పించాలని ప్రణాళిక వేశాడు. దేవతలందరూ అత్యద్భుతంగా నృత్య గీత వాద్య వినోదాల్ని ప్రదర్శించగానే... ఆ ఆనందంలో ఒళ్ళు మరచిన గజుడు ఏ వరం కావాలని అడిగాడు. విష్ణువు కోరాడు. ఆ తరువాత నందీశ్వరుడు తన కొమ్ములతో గజుడి ఉదరాన్ని చీల్చి... శంకరుణ్ణి బయటకు తెచ్చి, తన మీద ఎక్కించుకున్నాడు, కైలాసానికి చేర్చాడు. చివరకు గజుని తల వినాయకుడి ముఖం (గజముఖం) అయింది. ఆ భావన కలగాలి...శ్రీహరిని పార్వతి ఆశ్రయించడానికి కారణం... సృష్టి స్థితి లయాలనే మూడిటిలో స్థితి (దేవతా సమూహానికి ఏదైనా రక్షణ) విషయంలో ఇబ్బంది ఏర్పడితే... ఆశ్రయించాల్సింది శ్రీహరినే కాబట్టి! ఇక... కార్యాలయాల్లో అహంకారి, నిరంకుశుడు, పెద్దలతో బాగా పరిచయాలు ఉన్నవాడు మనకు అధికారిగా (అధిక=గొప్ప, అరి= శత్రువులా ప్రతిదానికీ 'కాదు, కూడదు, కుదరదు' అంటూ ఉండేవాడు) ఉంటే అతణ్ణి తోవలోకి తెచ్చుకొనే విధానాన్ని ఈ కథ చెబుతోంది. అతణ్ణి ఎదిరించి, బెదిరిస్తూ, లేఖలను పంపి, పై అధికారులకు చెప్పి ఏమాత్రమూ తోవలోకి తెచ్చుకోలేమట!




నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
9 హైదరాబాద్ సోమవారం 25 । ఆగస్టు । 2025

# భూసేకరణ సెగలు.. మాజీ ముఖ్యమంత్రి గృహ నిర్బంధం



**రాంచీ-నవభూమి:** ప్రభుత్వ ఆసుపత్రి కోసం భూసేకరణకు వ్యతిరేకంగా గిరిజన సంస్థలు నిరసనలకు పిలుపునివ్వడంతో జారా?ండ్ మాజీ ముఖ్యమంత్రి చంపయి సోరెన్ (%జష్ట్రఎజాఖఱ ాశీతీవఅ%)ను ఆదివారంనాడు గృహనిర్బంధం (%ఎశీబంవ ఖతీతీవర్%)లో ఉంచారు. రాంచీకి వెళ్తుండగా మార్గమధ్యంలోనే చంపయి సోరెన్ కుమారుడు బాబూలాల్ సోరెన్, అతని మద్దతుదారులను కూడా నిర్బంధంలోకి తీసుకున్నారు. గిరిజన సంస్థల నిరసనల నేపథ్యంలో శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా ముందస్తు జాగ్రత్తగా చంపయి సోరెన్‌ను హౌస్ అరెస్టు చేసినట్లు రాంచీ సిటీ డీఎస్పీ కేవీ రామన్ తెలిపారు. గిరిజన సంస్థల నిరసనలను దృష్టిలో ఉంచకుని రాంచీలో భద్రతను కట్టుదిట్టం చేశారు. వ్యూహాత్మక ప్రాంతాల్లో బారికేడ్లు ఏర్పాటు చేశారు. దీనికి ముందు చంపయి సోరెన్ మీడియా సమావేశంలో జేఎంఎం ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. గిరిజను భూములను ప్రభుత్వం ఆక్రమించుకుంటోందని ఆరోపించారు. రాంచీ నగ్రీ ఏరియాలో రూ.1000 కోట్లతో రిమ్స్-2 ఆసుపత్రి కోసం బలవంతంగా గిరిజనుల భూములు లాక్కున్నారని, వారికి పరిహారం కానీ, భూములు ఖాళీ చేయమని నోటీసులు ఇవ్వడం కానీ జరగలేదని చెప్పారు. తాము ఆసుపత్రి ప్రాజెక్టుకు వ్యతిరేకం కాదనీ, రాంచీలో నిరుపయోగంగా ఎన్నో ఎక్కరాల భూములున్నాయని, అక్కడ ఆసుపత్రి కట్టవచ్చని అన్నారు.

# శ్రీరాముడి వేషధారణలో పోస్టర్లు



**న్యూఢిల్లీ-నవభూమి:** హిందువుల ఆరాధ్యదైవం శ్రీరామచంద్ర మూర్తితో తనను పోల్చవద్దంటూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్ పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రి అమిత్‌షా తిరునల్వేలి పర్యటన సందర్భంగా శ్రీరాముడి వేషధారణతో తన ఫొటోలున్న పోస్టర్లను అతికించడమే కాకుండా ఆ రూపంతో ఉన్న జెండాలు కూడా కార్యకర్తలు ఎగురవేయడంపై తాను తీవ్ర ఆవేదన చెందానని ఓ ప్రకటనలో తెలిపారు. చెన్నై: హిందువుల ఆరాధ్యదైవం శ్రీరామచంద్రమూర్తితో తనను పోల్చవద్దంటూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్ పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రి అమిత్‌షాతిరునల్వేలి పర్యటన సందర్భంగా శ్రీరాముడి వేషధారణతో తన ఫొటోలున్న పోస్టర్లను అతికించడమే కాకుండా ఆ రూపంతో ఉన్న జెండాలు కూడా కార్యకర్తలు ఎగురవేయడంపై తాను తీవ్ర ఆవేదన చెందానని ఓ ప్రకటనలో తెలిపారు. దైవ శక్తిని మానవ శక్తితో పోల్చకూడదని, అవతారపురుషుడితో తనను పోల్చేలా ఇలాంటి పోస్టర్లు వేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. ఇకపై తనను దేవుళ్లతో పోల్చకూడదని, తనను దేవుడి రూపాలలో పోస్టర్లు ముద్రించకూడదని ఆయన పార్టీ శ్రేణులకు హెచ్చరించారు.

# కన్నీళ్లు పెట్టిన కిమ్: రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో అరుదైన సంఘటన



**ఉత్తర కొరియా -నవభూమి:** ప్రపంచంలోని అత్యంత కఠినమైన నియంతలలో ఒకరైన ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్, ఉక్రెయిన్ యుద్ధంలో ప్రాణాలు కోల్పోయిన తమ సైనికుల మరణంపై తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. బహిరంగంగానే కన్నీళ్లు పెట్టుకుని, అమరవీరుల కుటుంబాలను ఓదార్చడం ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచింది. ఈ సంఘటన కిమ్‌లో ఒక మానవీయ కోణాన్ని ప్రపంచానికి చూపించింది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో రష్యా తరపున పోరాడుతున్న ఉత్తర కొరియా సైనికుల మృతదేహాలకు నిర్వహించిన సైనిక గౌరవ సత్కార కార్యక్రమంలో ఈ అరుదైన దృశ్యం కనిపించింది. సైనికుల త్యాగానికి కిమ్ జోంగ్ ఉన్ కన్నీళ్లు రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో తమ దేశానికి మద్దతుగా ఉత్తర కొరియా వేలాది మంది సైనికులను పంపినట్లు నివేదికలు సూచిస్తున్నాయి. ఈ సైనికులలో వందలాది మంది ఉక్రెయిన్ యుద్ధంలో ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. ఇటీవల, మరణించిన సైనికుల మృతదేహాలను ప్రత్యేక విమానాల ద్వారా ఉత్తర కొరియాకు తరలించారు. ఈ సందర్భంగా నిర్వహించిన అంతిమ వీడ్కోలు కార్యక్రమంలో కిమ్ జోంగ్ ఉన్ పాల్గొన్నారు. అమరవీరుల చిత్రాల ముందు మోకాళ్లపై కూర్చుని పతకాలను ఉంచి ఆయన బోరున విలపించారు. ఒక అమరవీరుడి చిన్నారి కుమార్తె నుదిటిపై ముద్దు పెట్టి, ఆమెను ఓదార్చడం అక్కడ ఉన్నవారందరినీ కదిలించింది. -కఠినమైన నియంతలో మానవీయ కోణం కిమ్ జోంగ్ ఉన్ తన క్రూరమైన పాలనకు, కనికరం లేని శిక్షలకు పేరుగాంచారు. గతంలో ఆయన తన ప్రత్యర్థులను, కుటుంబ సభ్యులను కూడా బహిరంగంగా ఉరితీయించిన సంఘటనలు ఉన్నాయి. ఇలాంటి కఠినమైన నియంత బహిరంగంగా కన్నీళ్లు పెట్టుకోవడం చాలా అరుదు. గతంలో ఆయన దేశంలో జననాల రేటు తగ్గుదల గురించి ప్రసంగిస్తున్నప్పుడు, తన తండ్రి కిమ్ జోంగ్ ఇల్ మరణించినప్పుడు కూడా కన్నీళ్లు పెట్టుకున్న సందర్భాలు ఉన్నాయి. అయితే ఈసారి సైనికుల మరణంపై ఆయన చూపిన భావోద్వేగం, వారి కుటుంబాలను ఓదార్చడం, ఆయనలో ఒక మానవీయ కోణాన్ని ప్రదర్శించింది. ఇది అంతర్జాతీయంగా విస్తృత చర్చకు దారితీసింది. -బలపడుతున్న రష్యా-ఉత్తర కొరియా బంధం ఈ సంఘటన రష్యా, ఉత్తర కొరియా మధ్య బలపడుతున్న స్నేహాన్ని కూడా స్పష్టం చేస్తుంది. ఉక్రెయిన్‌తో యుద్ధంలో రష్యాకు ఆయుధాలు, సైనికులను పంపించడం ద్వారా కిమ్ జోంగ్ ఉన్ రష్యాకు తన నిబద్ధతను ప్రదర్శించారు. రష్యా అధ్యక్షుడు పుతిన్ కూడా ఉత్తర కొరియా సైనికులను 'హీరోలు'గా అభివర్ణించారు. రష్యా, ఉత్తర కొరియా మధ్య రక్షణ ఒప్పందాలు మరింత బలపడటానికి ఈ సంఘటన ఒక నిదర్శనంగా మారింది. ఈ కన్నీళ్లు ఒక నిజమైన భావోద్వేగమా లేక రాజకీయ వ్యూహమా అనే చర్చలు నడుస్తున్నప్పటికీ, కిమ్ జోంగ్ ఉన్ తీసుకున్న ఈ అసాధారణ చర్య ప్రపంచ దృష్టిని ఆకర్షించింది.

# పుతిన్ మంట.. రగిలిపోతున్న ట్రంప్

**న్యూఢిల్లీ-నవభూమి:** ఉక్రెయిన్-రష్యా యుద్ధం మరింత సంక్లిష్ట దశలోకి ప్రవేశించింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా చేసిన వ్యాఖ్యలు ఇందుకు నిదర్శనం. పుతిన్ తీసుకుంటున్న నిర్ణయాలతో తాను సంతోషంగా లేనని ఆయన స్పష్టం చేశారు. రష్యా%-%ఉక్రెయిన్ అధ్యక్షులు పుతిన్, జెలెన్స్కీల మధ్య శాంతి చర్చలు జరిపించడం చాలా కష్టమైన పని అని ట్రంప్ పేర్కొన్నారు. "నూనె, వెనిగర్‌లను కలపడం లాంటిదే ఈ ప్రక్రియ" అని ఆయన వ్యాఖ్యానించారు. రాబోయే రెండు వారాల్లో పుతిన్, జెలెన్స్కీ వైఖరిని సమీక్షిస్తానని, అప్పటికీ శాంతి ఒప్పందం కుదరకపోతే తానే నిర్ణయం తీసుకుంటానని తెలిపారు. ఆ నిర్ణయం భారీ ఆంక్షల రూపంలోనా.. లేక సుంకాల రూపంలోనా ఉంటుందో తరువాత ప్రకటిస్తానని ట్రంప్ హెచ్చరించారు. రష్యా ఉక్రెయిన్‌లోని అమెరికా సంస్థలపై దాడి జరిపిన విషయంపై కూడా ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యలు కొనసాగితే మాస్కోకు మరింత గట్టి ఆంక్షలు తప్పవని ఆయన అన్నారు. -ఫర్నీచర్ దిగుమతులపై సుంకాల పరిశీలన అంతర్జాతీయ యుద్ధ పరిస్థితులపై హెచ్చరికలు జారీ చేసిన ట్రంప్, ఆర్థిక రంగంలో కూడా దూకుడు చూపిస్తున్నారు. అమెరికాలోకి దిగుమతి అవుతున్న ఫర్నీచర్‌పై భారీ సుంకాలు విధించే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నట్టు ఆయన ప్రకటించారు. "మేము ఫర్నీచర్ దిగుమతులపై సుంకాల విధింపు అంశంపై దర్యాప్తు ప్రారంభించాం. 50 రోజుల్లో విచారణ పూర్తవుతుంది" అని ట్రంప్ తన సోషల్ మీడియా పోస్టులో వెల్లడించారు. అయితే సుంకాల శాతం ఎంతమేరకు ఉంటుందన్నది ఇంకా నిర్ణయించలేదన్నారు. నార్త్ కరోలినా, సౌత్ కరోలినా, మిషిగన్‌లలో తిరిగి ఫర్నీచర్ పరిశ్రమకు ఊపునిచ్చేందుకే ఈ చర్యలు చేపడుతున్నామని ట్రంప్ వివరించారు. పుతిన్ చర్యలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన ట్రంప్.. రష్యా, ఉక్రెయిన్ మధ్య శాంతి చర్చలు విఫలమైతే భారీ ఆంక్షలు తప్పవని హెచ్చరించారు.

# అబార్షన్ చేయించుకోకపోతే నిన్ను చంపేస్తా.. మహిళను బెదిరించిన కాంగ్రెస్ ఎమ్మెల్యే



**న్యూఢిల్లీ-నవభూమి:** కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓ ఎమ్మెల్యే దారుణాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. ఇప్పటికే ఓ సినిమా నటి.. తనను ఓ యువ ఎమ్మెల్యే వేధించాడని ఆరోపణలు చేయగా.. బీజేపీ సదరు వ్యక్తి పేరును వెలుగులోకి తెచ్చింది. నటిని వేదించింది ఎమ్మెల్యే రాహుల్ మామ్‌కూటథిల్ అంటూ పెద్ద ఎత్తున ధర్నాలు, రాస్తారోకోలు చేయగా ఆయన కేరళ యూత్ కాంగ్రెస్ అధ్యక్ష పదవితో పాటు అన్ని పార్టీ పదవుల నుంచి రాజీనామా చేశారు. అయితే తాజాగా ఈయనకు సంబంధించిన మరో ఆడియో క్లిప్ వెలుగులోకి వచ్చింది. అందులో ఎమ్మెల్యే రాహుల్ మామ్‌కూటథిల్ ఓ మహిళను బెదిరించాడు. ఆమె గర్భం దాల్చగా.. అబార్షన్ చేయించుకోమంటూ వేధించాడు. ఆమె అందుకు ఒప్పుకోకపోవడంతో చంపేస్తానని కూడా బెదిరింపులకు పాల్పడ్డాడు. ప్రస్తుతం కేరళ రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతున్న ఈ ఆడియో క్లిప్‌లో ఏముందంటే..? రాజకీయ వర్గాల్లో, సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఈ ఆడియో క్లిప్‌లో ఒక మహిళ, ఎమ్మెల్యే రాహుల్ మామ్‌కూటథిల్ మధ్య జరిగిన సంభాషణగా తెలుస్తోంది. అందులో మహిళ.. నా అనుమతి లేకుండానే నన్ను వదిలించుకోవాలనుకుంటున్నావేంటి అని అడగడంతో ప్రారంభం అవుతుంది. దీనికి ఎమ్మెల్యే.. నా అనుమతి గురించి కాదు, అసలువిషయం గురించే మీరు ఆలోచించడం మానేస్తే మంచిదని, దీని పరిణామాలు మీకు తెలియవని చెబుతారు. కానీ ఆమె మాత్రం ఎలాంటి పరిణామాల్ని అయినా నేను ఎదుర్కొంటానని అంటుంది. నువ్వు ఒంటరిగా ఎదుర్కోలేవు, నాకు కోపం వస్తే ఎలా ఉంటుందో నీకు బాగా తెలుసని ఎమ్మెల్యే బెదిరించాడు. ఆ గర్భమే నీ జీవితాన్ని నాశనం చేస్తుందని కూడా హెచ్చరించాడు. అంతటితో ఆగకుండా చెప్పినట్లు వినకపోతే మిమ్మల్ని చంపేందుకు కూడా నేను వెనుకాడనని.. దానికి నాకు కొన్ని సెకన్లు మాత్రమే పడుతుందంటూ వివరిస్తాడు. నేనిప్పటికే నీతో ప్రశాంతంగా మాట్లాడుతున్నానని.. చెబుతాడు. దానికి ఆమె నాకు బిడ్డ పుడితే మీరేం చేస్తారని అనగా.. అబార్షన్ చేయించుకోమంటాడు. బిడ్డ పుడితే మీరు చంపేస్తారు, నా బిడ్డను మీకు దొరకనివ్వను, నేనొక్క దాన్నే చక్కగా పెంచుకుంటానని మహిళ చెబుతుంది. ఏం మాట్లాడుతున్నావు, నీకేమైనా పిచ్చి పట్టిందా అంటూ ఎమ్మెల్యే అంటాడు. ఇక్కడితో ఈ ఆడియో అయిపోయింది. అయితే ప్రస్తుతం ఈ ఆడియో క్లిప్ సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతుండగా.. రాజకీయంగా తీవ్ర దుమారం రేగుతోంది. ముఖ్యంగా ఈ ఆడియో క్లిప్ బయటకు వచ్చిన తర్వాత ప్రధాన ప్రతిపక్షమైన బీజేపీ తీవ్రంగా స్పందించింది. కేరళ బీజేపీ నాయకులు, అధికార పార్టీ కాంగ్రెస్‌ను ముఖ్యంగా రాహుల్ మామ్‌కూటథిల్ రక్షించడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఈ దారుణమైన ఘటనపై స్పందించి.. ఆయన వెంటనే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ పాలక్కడ్‌లో పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. ఈ నిరసనల్లో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజాప్రతినిధి అయ్యుండి.. ఓ మహిళ పట్ల అది కూడా ఒక గర్భిణీ పట్ల ఇంత అమానవీయంగా వ్యవహరించడం దారుణమని, వెంటనే ఆయనపై కఠిన చర్యలు తీసుకోవాలని బీజేపీ డిమాండ్ చేసింది.

# వీధి కుక్కలపై ప్రేమ.. 38 సెకన్లలోనే 8 చెంప దెబ్బలు

## అయినా భోజనం పెట్టిన మహిళ



**న్యూఢిల్లీ-నవభూమి:** వీధి కుక్కల వ్యవహారం ప్రస్తుతం దేశవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీస్తోంది. వీధి కుక్కల దాడుల్లో చిన్నారులు, పెద్దలు తీవ్ర గాయాలపాలవుతుండటం, ప్రాణాలు కోల్పోతుండటం తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది. ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు వీధి కుక్కల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై పెద్ద ఎత్తున డిమాండ్లు వెల్లువెత్తుతుంటాయి. అదే సమయంలో జంతు ప్రేమికులు మాత్రం.. వీధి కుక్కలకు మద్దతుగా నిలుస్తూ ఉంటారు. ఇటీవల సుప్రీంకోర్టు.. వీధి కుక్కల విషయంలో ఇచ్చిన తీర్పు దేశవ్యాప్తంగా చర్చల్లో నిలిచింది. వీధుల్లో ప్రమాదకరంగా తిరిగే కుక్కలను గుర్తించి.. వాటిని షెల్టర్లకు తరలించాలని ఇటీవలె ఢిల్లీ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఢిల్లీతోపాటు ఢిల్లీ ఎన్‌సీఆర్ పరిధిలోనూ ఈ ఆదేశాలు వర్తిస్తాయని కోర్టు స్పష్టం చేసింది. ఈ క్రమంలోనే తాజాగా ఓ ఘటన తీవ్ర దుమారానికి కారణం అవుతోంది. ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లో శుక్రవారం సాయంత్రం ఓ మహిళ కుక్కకు ఆహారం పెట్టింది. అయితే అలా కుక్కకు భోజనం పెట్టడం చూసిన ఓ వ్యక్తి.. వద్దని ఆమెను వారించాడు. అయినప్పటికీ ఆమె అదేమీ పట్టించుకోకుండా.. ఆ కుక్కకు ఆహారం పెట్టింది. అది చూసి తీవ్ర ఆగ్రహానికి గురైన ఆ వ్యక్తి.. ఆ మహిళ చెంప చెళ్లుమనిపించాడు. ఒకసారి కాదు రెండుసార్లు కాదు.. ఏకంగా 8 సార్లు ఆమె చెంపపై కొట్టాడు. ఇదంతా కేవలం 38 సెకన్లలోనే జరిగిపోవడం గమనార్హం. ఘజియాబాద్‌లోని విజయ్ నగర్ ప్రాంతంలో ఉన్న బ్రహ్మపుత్రా ఎన్‌క్లేవ్ సొసైటీలో ఈ సంఘటన చోటు చేసుకుంది. ఇక ఆ మహిళను కొట్టిన వ్యక్తిని కమల్ ఖన్నా అని గుర్తించారు. ఆ మహిళను యషికా శుక్లా అని తెలిపారు. ఆ అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లో ఉన్న వీధి కుక్కకు.. యషికా శుక్లా ఆహారం పెడుతుంటే.. దాన్ని చూసిన కమల్ ఖన్నా. అడ్డుకున్నాడు. అపార్ట్‌మెంట్ వద్ద కుక్కకు ఎందుకు ఆహారం పెడుతున్నావు అని ప్రశ్నించాడు. అందుకు ఆమె ఇందులో తప్పేముంది అంటూ సమాధానం ఇచ్చింది. దీంతో తీవ్ర ఆగ్రహానికి గురైన కమల్ ఖన్నా.. యషికా శుక్లాను చెంప దెబ్బ కొట్టాడు. అయినా ఆమె ఆగకుండా కుక్కకు ఆహారం పెడుతూనే ఉండటంతో.. కమల్ ఖన్నా చెంప దెబ్బలు కొడుతూనే ఉన్నాడు. అయితే అది కుక్కలకు ఆహారం పెట్టేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రదేశమని యషికా శుక్లా పేర్కొంది. ఇక యషికా శుక్లాపై కమల్ ఖన్నా దాడి చేయడాన్ని ఆమె ఫ్రెండ్ తన సెల్‌ఫోన్‌లో రికార్డ్ చేసింది. ఆ వీడియోలో "అక్కా.. వీడియో రికార్డ్ చేయి.. ఇతను నన్ను కొడుతున్నాడు" అంటూ యషికా శుక్లా అరవడం వినిపిస్తుంది. దానికి "అవును, రికార్డ్ చేసుకో" అని కమల్ ఖన్నా ధైర్యంగా సమాధానం చెప్పడం కూడా రికార్డ్ అయింది. ఇక ఈ వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో తీవ్ర దుమారం రేపింది. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు కేసు నమోదు చేసి.. నిందితుడు కమల్ ఖన్నాను అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటన జరగడానికి కొన్ని గంటల ముందే.. ఢిల్లీతోపాటు రాజధాని ప్రాంతాల్లోని వీధి కుక్కలను తరలించాలని గతంలో ఇచ్చిన ఆదేశాలను సుప్రీంకోర్టు కొద్దిగా సవరించింది. మొదట్లో వీధి కుక్కలను పట్టుకుని షెల్టర్లకు తరలించాలని ఆదేశించిన సుప్రీంకోర్టు.. అది చాలా కఠినమైన ఆదేశాలు అని తాజాగా అభివర్ణించింది. ఈ నేపథ్యంలోనే వీధి కుక్కలకు వ్యాక్సిన్, స్టెరిలైజేషన్ చేసి వాటిని మళ్లీ ఆ ప్రాంతాల్లోనే వదిలివేయాలని తాజా ఉత్తర్వుల్లో సుప్రీంకోర్టు వెల్లడించింది. అయితే రేబిస్ లేదా ఇతర హింసాత్మక ప్రవర్తన ఉన్న వీధి కుక్కలను మాత్రమే పట్టుకుని షెల్టర్లలో ఉంచాలని స్పష్టం చేసింది. వీధి కుక్కలకు ఆహారం పెట్టేందుకు ప్రత్యేక ఫీడింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించింది.

# ప్లస్-సైజ్ ప్రయాణికులకు ఎయిర్‌లైన్స్ కొత్త నిబంధనలు..

## ఒక్కరైనా సరే రెండు సీట్లు కొనాల్సిందే..!




**న్యూఢిల్లీ-నవభూమి:** ప్రయాణికులకు సేవలు అందించడంలో ఎయిర్‌లైన్స్ తమ విధానాలను తరచుగా మారుస్తూ ఉంటాయి. అయితే సౌత్‌వెస్ట్ ఎయిర్‌లైన్స్ ఇటీవల తీసుకొచ్చిన ఒక కొత్త నిబంధన తీవ్ర వివాదానికి, ప్రజాగ్రహానికి దారితీసింది. ప్లస్-సైజ్ ప్రయాణికులకు సంబంధించిన ఈ కొత్త విధానంపై నెటిజన్లు, పలు సంఘాలు తీవ్రంగా మండిపడుతున్నాయి. గతంలో ప్లస్-సైజ్ ప్రయాణికులకు అనుకూలంగా ఉన్న సౌత్‌వెస్ట్ ఎయిర్‌లైన్స్ ఇప్పుడు తమ పాత పాలసీకి పూర్తిగా విరుద్ధమైన నిర్ణయాలను తీసుకుంది. ముఖ్యంగా ప్లస్ సైజ్ ఉన్న వారంతా ఒక్క సీటు కాకుండా రెండు సీట్లు ముందుగానే బుక్ చేసుకోవాలని ఎయిర్‌లైన్స్ నిర్ణయించింది. ఈ కొత్త మార్పులను జనవరి 27వ తేదీ 2026 నుంచి అమల్లోకి తీసుకురాబోతున్నట్లు కూడా ప్రకటించింది.

అసలేమిటీ కొత్త విధానం?

సౌత్‌వెస్ట్ ఎయిర్‌లైన్స్ తీసుకొచ్చిన కొత్త విధానం ప్రకారం.. ఒక ప్రయాణికుడు తన పక్క సీటులోకి 'చొచ్చుకుపోయినట్లు' కనిపిస్తే.. వారు స్వచ్ఛందంగా ఒక అదనపు టికెట్‌ను కొనుగోలు చేయాలి. సీట్లకు మధ్య ఉన్న హ్యాండ్‌రెస్ట్‌ను (చేతులు పెట్టుకునే భాగం) సరిహద్దుగా ఎయిర్‌లైన్స్ పరిగణనలోకి తీసుకుంటుంది. ఈ కొత్త నిబంధనలో అదనపు సీటుకు రీఫండ్ పొందే ప్రక్రియను కూడా చాలా కఠినతరం చేశారు. రీఫండ్ పొందాలంటే మూడు షరతులను తప్పనిసరిగా పాటించాలి. అందులో మొదటిది ప్రయాణించిన విమానంలో కనీసం ఒక సీటైనా ఖాళీగా ఉండాలి. ఇక రెండోది రెండు సీట్లను ఒకే ఛార్జీల తరగతిలో కొనుగోలు చేయాలి. అలాగే మూడోది రీఫండ్ కోసం ప్రయాణం చేసిన 90 రోజుల్లోగా దరఖాస్తు చేసుకోవాలి. ఒకవేళ ప్లస్-సైజ్ ప్రయాణికుడు ముందుగా అదనపు సీటు బుక్ చేసుకోకపోతే.. వారు విమానం బయలుదేరే గేటు వద్ద కస్టమర్ సర్వీస్ ఏజెంట్ అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. విమానంలో ఖాళీ సీట్లు ఉంటే మాత్రమే వారికి అదనపు సీటును ఉచితంగా కేటాయిస్తారు. ఒకవేళ విమానం పూర్తిగా నిండిపోయి ఉంటే.. సదరు ప్రయాణికుడిని మరొక విమానంలో రీ-బుక్ చేస్తారు. దీని వల్ల ప్లస్ సైజ్ ఉన్న వారంతా తమ కోసం రెండు సీట్లను బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. తర్వాత ఒక సీటుకు సంబంధించిన డబ్బులను రీఫండ్ చేసినప్పటికీ.. అందుకు చాలానే సమయం పడుతుంది. గతంలో సౌత్‌వెస్ట్ ఎయిర్‌లైన్స్ ప్లస్-సైజ్ ప్రయాణికులకు అనుకూలమైన విధానాలను కలిగి ఉండేది. వారు అదనపు సీటును ముందుగానే కొనుగోలు చేసి.. విమానంలో ఖాళీ సీటు ఉంటే దాన్ని ఉచితంగా పొందవారు. లేదా ఎయిర్‌పోర్టులో ఉచిత అదనపు సీటును అభ్యర్థించే అవకాశం ఉండేది. అందుకే చాలామంది ప్లస్-సైజ్ ప్రయాణికులకు సౌత్‌వెస్ట్ ఎయిర్‌లైన్స్ ఒక మంచి ప్రత్యామ్నాయం అని అంతా అనుకునే వాళ్లు. అయితే ఇప్పుడు తీసుకొచ్చిన మార్పులపై నేషనల్ అసోసియేషన్ టు అడ్వాన్స్ ఫ్యాట్ యాక్సెప్టెన్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ టైగ్రెస్ ఓస్బోర్న్ తీవ్రంగా స్పందించారు.

ఈ మార్పులు ప్లస్-సైజ్ ప్రయాణికులకు "విషాదకరమైనవి" అని అభివర్ణించారు. సాధారణంగా ప్రయాణించలేని చాలామందికి సౌత్‌వెస్ట్ ఒక ఆశాకిరణంలా ఉండేదని.. కానీ ఇప్పుడు ఆ ఆశాకిరణం ఆరిపోయిందని ఆమె అన్నారు. ఈ కొత్త విధానం ప్రయాణికులను అవమానించేలా ఉందని, భేదభావం చూపిస్తోందని విమర్శలు వస్తున్నాయి. ఈ నిబంధనల వల్ల ప్లస్-సైజ్ ప్రయాణికులు మరింత ఇబ్బందులు పడతారని, వారి మానసిక స్థితిపై ప్రతికూల ప్రభావం చూపుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# ట్రంప్ ఆందోళనను సీరియస్‌గా తీసుకోండి... భారత్‌కు నిక్కీ హేలీ హెచ్చరిక




**న్యూఢిల్లీ-నవభూమి:** ట్రంప్ టారిఫ్‌లపై ఐక్యరాజ్యసమితిలో అమెరికా మాజీ రాయబారి, భారత సంతతికి చెందిన నిక్కీ హేలీ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. చైనాను ఎదుర్కోవడానికి అమెరికాకు భారత్ స్నేహం అవసరమని రిపబ్లికన్ పార్టీ నాయకురాలు వ్యాఖ్యానించారు. అదే సమయంలో రష్యా నుంచి చమురు కొనుగోలుపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆందోళనలను న్యూఢిల్లీ సీరియస్‌గా తీసుకోవాలని ఆమె సూచించారు. ఇటీవల న్యూస్‌వీక్‌కు రాసిన వ్యాసంలో ట్రంప్ టారిఫ్‌లపై తన అభిప్రాయం వ్యక్తం చేసిన ఆమె.. 'అమెరికాకు భారత్ స్నేహం అవసరం.. న్యూఢిల్లీని ప్రజాస్వామ్య భాగస్వామిగా పరిగణించాలి' అని ఆమె కోరారు. అయితే, భారత్ విషయంలో డొనాల్డ్ ట్రంప్ వైఖరిని, సుంకాలను తప్పుబడుతుం డటంతో సొంత పార్టీలోని నేతల నుంచి నిక్కీ హేలీ తీవ్ర విమర్శలను ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా రాసిన ఒపీనియన్‌లో హేలీ స్వరం మార్చారు. భారత్ కూడా అమెరికా ఆందోళనలను పరిగణనలోకి తీసుకోవాలని అందులో హెచ్చరించడం గమనార్హం. 'రష్యా నుంచి చమురు కొనుగోలు విషయంలో ట్రంప్ ఆందోళనను భారత్ పరిగణనలోకి తీసుకుని, పరిష్కారం కోసం వైట్‌హౌస్‌తో కలిసి పనిచేయాలి.. ప్రపంచంలోని రెండు అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాల మధ్య దశాబ్దాల స్నేహం, సద్భావన ప్రస్తుత ప్రతిష్టంభనను అధిగమించడానికి బలమైన ఆధారాన్ని అందిస్తాయి.. రష్యా ఆయిల్ దిగుమతులు, వాణిజ్య ఒప్పందం వంటి అంశాలను చర్చల ద్వారా పరిష్కరించుకోవాలి.. కానీ, మన ఉమ్మడి లక్ష్యం ముఖ్యమైందనే విషయాన్ని మరిచిపోకూడదు' అని భారత సంతతి రిపబ్లికన్ నాయకురాలు సూచించారు. గత మూడున్నరేళ్లుగా ఉక్రెయిన్‌పై రష్యా కొనసాగిస్తోన్న యుద్ధానికి నిధుల సేకరణకు సహాయపడేలా మాస్కో నుంచి భారత్ చమురు కొనుగోళ్లను ట్రంప్ లక్ష్యంగా చేసుకోవడం 'సరైంది' అని నిక్కీ హేలీ అనడం గమనార్హం. కానీ భారత్ ప్రత్యర్థి కాదు, అమెరికా తన కీలకమైన సప్లయ్ చైన్‌ను చైనాకు ప్రత్యామ్నాయంగా సహాయం చేయడంలో

# దుడుమా జలపాతం విషాదం: ప్రాణాలను బలిగొన్న రీల్స్ మోజు



**న్యూఢిల్లీ-నవభూమి:** కొన్నిసార్లు సరదాగా మొదలైన పనులు తీరని విషాదాన్ని మిగులుస్తాయి. ఇటీవల ఒడిశాలోని కొరాపుట్ జిల్లాలో ఉన్న ప్రసిద్ధ దుడుమా జలపాతం వద్ద జరిగిన విషాదకర సంఘటన కూడా అలాంటిదే. కేవలం కొన్ని వ్యూస్, లైకుల కోసం ప్రాణాలను పణంగా పెట్టిన ఒక యువ యూట్యూబర్ విషాదాంతం చెందాడు. ఏం జరిగింది? ఒడిశా రాష్ట్రంలోని సుంకి ప్రాంతానికి చెందిన ప్రముఖ యూట్యూబర్ సగర్, తన స్నేహితులతో కలిసి దుడుమా జలపాతాన్ని సందర్శించాడు. సోషల్ మీడియాలో తన ఫాలోవర్స్ కోసం ఒక ఆసక్తికరమైన వీడియో లేదా రీల్స్ తీయాలనే ఉద్దేశంతో అతను జలపాతం మధ్యలో ఉన్న ఒక బండరాయిపైకి వెళ్ళాడు. చూడటానికి చాలా ప్రమాదకరంగా కనిపించే ఆ ప్రదేశంలో, అతను జాగ్రత్తగా నిలబడి వీడియో చిత్రీకరణ మొదలుపెట్టాడు. అయితే, విధి వక్రించింది. అప్పటివరకు ప్రశాంతంగా ఉన్న జలపాతం ఒక్కసారిగా ఉధృతమైంది. పైన కురిసిన వర్షాల వల్ల నీటి ప్రవాహం అకస్మాత్తుగా పెరిగింది. ఈ అనూహ్య ప్రవాహంలో సగర్ తన సమతుల్యం కోల్పోయి జారిపడిపోయాడు. ఆ సమయంలో అతడి స్నేహితులు, అక్కడున్న పర్యాటకులు ఎంతగా ప్రయత్నించినా ఫలితం దక్కలేదు. కళ్లముందే నీటి ప్రవాహంలో కొట్టుకుపోయిన సగర్‌ను రక్షించలేక వారంతా నిస్సహాయంగా ఉండిపోయారు. -గాలింపు చర్యలు.. దొరకని ఆచూకీ ఈ సంఘటనతో అక్కడున్న వారంతా భయాందోళనకు గురయ్యారు. స్థానికులు వెంటనే పోలీసులకు, రెస్క్యూ టీమ్‌లకు సమాచారం అందించారు. అగ్నిమాపక, రెస్క్యూ బృందాలు సంఘటనా స్థలానికి చేరుకుని, గాలింపు చర్యలు ప్రారంభించాయి. ఆ ప్రాంతం చాలా లోతుగా ఉండటం, నీటి ప్రవాహం ఎక్కువగా ఉండటంతో గాలింపు చర్యలు కష్టంగా మారాయి. అధికారులు తమ ప్రయత్నాలు కొనసాగిస్తున్నప్పటికీ, సగర్ ఆచూకీ ఇప్పటికీ లభించలేదు. ఈ సంఘటన ఆ ప్రాంతంలో తీవ్ర విషాదాన్ని నింపింది. సోషల్ మీడియాలో చర్చ ఈ విషాదకర సంఘటన గురించి తెలిసిన తర్వాత, సోషల్ మీడియాలో తీవ్ర చర్చ మొదలైంది. నెటిజన్లు, ఇతర కంటెంట్ క్రియేటర్లు ఈ ఘటనపై తమ స్పందనలు తెలియజేశారు. చాలామంది ప్రాణాల కంటే కంటెంట్ గొప్పది కాదని, లైకుల కోసం ప్రాణాలను పణంగా పెట్టడం అవివేకమని అభిప్రాయపడ్డారు. "కేవలం కొన్ని లైకుల కోసం ఇలా ప్రాణాలను పోగొట్టుకోవడం చాలా బాధాకరం. యువత ఇలాంటి ప్రమాదకర ప్రదేశాల్లో వీడియోలు చేయడం మానుకోవాలి." "ప్రాణాలు అమూల్యమైనవి. కంటెంట్ క్రియేటర్లు తమ సురక్షితకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలి. ఇలాంటివి మళ్లీ జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి." ఇలాంటి కామెంట్లు సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున షేర్ అవుతున్నాయి. దిగ్గజ క్రికెటర్ రిటైర్మెంట్ సురక్షితమే ముఖ్యం: ఇది ఒక హెచ్చరిక ఈ సంఘటన కేవలం ఒక విషాదం మాత్రమే కాదు, సోషల్ మీడియాలో ప్రచారం కోసం ప్రాణాలను రిస్కులో పెడుతున్న యువతకు ఇది ఒక గట్టి హెచ్చరిక. వ్యూస్, లైకులు తాత్కాలికమే కానీ, ప్రాణాలు శాశ్వతమైనవి. ఒక వీడియో తీసే ముందు, అది ఎంత రిస్కీగా ఉంటుందో ఆలోచించుకోవాలి. ముఖ్యంగా ప్రకృతి ప్రదేశాలైన జలపాతాలు, నదులు, కొండలు వంటి చోట్ల చాలా జాగ్రత్తగా ఉండాలి. ప్రకృతి అందాలను ఆస్వాదించవచ్చు, కానీ దాని శక్తిని తక్కువ అంచనా వేయకూడదు. చివరగా, గుర్తుంచుకోండి.. మీ ప్రాణాల కంటే విలువైన కంటెంట్ ఏదీ లేదు. సురక్షితంగా ఉండండి!

# కేంద్రమా.. ఇది న్యాయమా..

**చెన్నై:-నవభూమి:** కేంద్ర రాష్ట్రాల మధ్య సన్నిహిత సంబంధాలను పెంపొందించేదిశగా ఎన్నో కమిటీలు ఏర్పాటైనా కేంద్రం రాష్ట్రాల హక్కులను హరించివేయడమే పనిగా పెట్టుకుందని, జీఎస్టీ ద్వారా ఎక్కువగా ఆదాయం ఇచ్చే రాష్ట్రాలకు సరిపడా నిధులను విడుదల చేయకుండా ముప్పుతిప్పలు పెట్టడం భావ్యమేనా అని ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్(మండిపడ్డారు. కొత్త చట్టాలు తీసుకొచ్చి, రాష్ట్రాల హక్కులన్నింటినీ గుప్పిట్లో పెట్టుకుని ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉండే రాష్ట్రాలపై పెత్తనం చెలాయిస్తోందని ఆరోపించారు. చేపాక్‌లోని కలైవానర్ అరంగంలో కేంద్ర, రాష్ట్రాల సంబంధాలపై శనివారం జరిగిన జాతీయ సదస్సులో పాల్గొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంబంధాలపై ప్రజాభిప్రాయ సేకరణ కోసం ప్రత్యేక వెబ్‌సైట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల హక్కులను హరించకూడదనే స్ఫూర్తితో 50 యేళ్ళలో సమాఖ్యవాదానికి వ్యతిరేకంగా జరిగిన సంఘటనలను అధ్యయనం చేసి, అవసరమైన రాజ్యాంగ సవరణలు చేయడానికి కేంద్ర రాష్ట్రాల మధ్య సన్నిహిత సంబంధాలను పెంపొందించే దిశగా విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ కురియన్ జోసెఫ్ నేతృత్వంలో ఉన్నత స్థాయి కమిటీని తమ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు. 1983లో కర్ణాటకలో జరిగిన దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం తర్వాత అప్పటి కేంద్రం సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి సర్కారియా నేతృత్వంలో ఓ కమిటీని ఏర్పాటు చేసిందని, ఆ కమిషన్ రాష్ట్రాలకు మరిన్ని అధికారులు కల్పించేలా తగని సిఫారసులు చేయలేదని తాను భావిస్తున్నట్లు చెప్పారు. ఆ తర్వాత ఏర్పాటైన జస్టిస్ పుంఛీ కమిషన్ కూడా నిష్పక్షపాతంగా వ్యవహరించే వారినే గవర్నర్లుగా నియమించాలని సిఫారసు చేసిందని, ఇలా వరుసగా కమిటీలు చేసిన ప్రతిపాదనలు అమలుకు నోచుకోకపోగా కేంద్రం కొత్త చట్టాలు తీసుకువచ్చి రాష్ట్రాల హక్కులను హరించి వేస్తోందని స్టాలిన్ ఆరోపించారు.

## అమెరికాకు పోస్టల్ సేవలు నిలిపివేత..ఏం జరిగింది, ఇప్పుడు ఏం చేయాలి?



అమెరికాలోని మీ కుటుంబానికి, మిత్రులకు పార్సల్స్ పంపించాలనుకుంటున్నారా? అయితే, ఈ సమాచారం మీరు తప్పక తెలుసుకోవాలి. ఎందుకంటే భారత ప్రభుత్వ పోస్టల్ శాఖ అమెరికాకు పంపే పోస్టల్ సేవలను తాత్కాలికంగా నిలిపివేసింది ఈ నెలాఖరులో అమల్లోకి వచ్చే కస్టమ్స్ కొత్త నియమాల నేపథ్యంలో తపాలా శాఖ ఆగస్టు 25 నుంచి యునైటెడ్ స్టేట్స్‌కు పంపించే అన్ని పోస్టల్ సేవలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు శనివారం ప్రకటించింది. జూలై 30న ట్రంప్ ప్రభుత్వం జారీ చేసిన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ ప్రకారం, ఇప్పటి వరకూ %ఖూణ% 800 వరకు వస్తువులకు ఇచ్చిన సుంకం మినహాయింపును తొలగించారు. దీంతో అమెరికా వెళ్లే పోస్టల్ సర్వీసులు సుంకాలకు లోబడి ఉంటాయని అధికారులు ప్రకటించారు. కానీ లెటర్స్, డాక్యుమెంట్స్ 100 విలువలోపు గిఫ్ట్ ఐటెమ్స్ మాత్రం పంపేందుకు అనుమతి ఉంది.అమెరికా కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ ఆగస్టు 15న కొన్ని గైడ్‌లైన్స్ జారీ చేసినా, అవి పూర్తిగా స్పష్టంగా లేవు. ఈ అస్పష్టత వల్ల అమెరికాకు వెళ్లే ఎయిర్ క్యారియర్స్ ఆగస్టు 25 తర్వాత పోస్టల్ కన్సైన్‌మెంట్స్‌ను స్వీకరించడానికి నిరాకరిస్తున్నాయి. టెక్నికల్, ఆపరేషనల్ సమస్యలు కూడా ఉన్నాయని వాళ్లు చెబుతున్నారు.



# విమెన్ జస్టిస్‌లో తెలంగాణ టాప్



మహిళా న్యాయమూర్తుల సంఖ్యలో తెలంగాణ హైకోర్టు దేశంలోనే మొదటి స్థానంలో నిలిచింది. మొత్తం 30 మంది జడ్జిలకు గాను.. 10 మంది మహిళా న్యాయమూర్తులున్నారు. అంటే.. జడ్జిల సంఖ్యలో మహిళల వాటా 33.3%. ఆ తర్వాతి స్థానంలో సిక్కిం హైకోర్టు ఉంది. అక్కడ ముగ్గురు జడ్జిల్లో ఒకరు మహిళ (33.3%). ఈ జాబితాలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు 9వ స్థానంలో ఉంది. ఏపీలో 30 మంది జడ్జిల్లో ఐదుగురు మహిళలున్నారు. సుప్రీంకోర్టులో 33 మంది న్యాయమూర్తుల్లో ఇద్దరు(6.06%) మాత్రమే మహిళలు ఉండడం గమనార్హం..! ఈ మేరకు 'సెంటర్ ఫర్ లా అండ్ పాలసీ రిసెర్చ్" అనే సంస్థ 'ఈక్వల్ జస్టిస్' పేరుతో ఓ నివేదికను విడుదల చేసింది.

సుప్రీంకోర్టు ఏర్పాటైనప్పటి నుంచి ఇప్పటివరకు ప్రస్తుతం ఉన్నవారితో కలిపి మొత్తం 279 మంది జడ్జిలు పనిచేస్తే.. వారిలో మహిళల వాటా 11 మాత్రమే..! 1989లో జస్టిస్ ఫాతిమా సుప్రీంకోర్టు జడ్జిగా సేవలందించిన తొలి మహిళ కాగా.. 58 సంవత్సరాల వయసులో సర్వోన్నత న్యాయస్థానంలో న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేసిన జస్టిస్ రూమాపాల్ అతి పిన్నవయస్కురాలైన జడ్జిగా చరిత్ర పుటల్లో నిలిచిపోయారు. 2013లో తొలిసారి జస్టిస్ రంజనా దేశాయ్, జస్టిస్ సుధామిశ్రాతో మొదటి మహిళా బెంచ్ ఏర్పాటైంది. జస్టిస్ ఎన్వీ రమణ హయాంలో మాత్రమే ఏకకాలంలో సుప్రీంకోర్టులో ముగ్గురు మహిళా న్యాయమూర్తులు జస్టిస్ హిమాకోహ్లి, జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ బేలా.ఎం.త్రివేది పనిచేశారు. ఈ ముగ్గురితో 2021 ఆగస్టు 31న జస్టిస్ ఎన్వీ రమణ ప్రమాణస్వీకారం చేయించారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా(బీసీఐ) నుంచి ఇప్పటి వరకు నేరుగా తొమ్మిది మంది సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా ప్రమాణస్వీకారం చేయగా.. వారిలో జస్టిస్ ఇందు మల్హోత్రా(2018) మాత్రమే మహిళా జడ్జి. ఇప్పటి వరకు 51 మంది భారత ప్రధాన న్యాయమూర్తులు(సీజేఐ)గా సేవలందిస్తే.. వారిలో ఒక్క మహిళ కూడా లేరు. 2027లో జస్టిస్ బీవీ నాగరత్నకు సీజేఐగా అవకాశం దక్కనుంది. 36 రోజుల పాటు సీజేఐగా ఉండనున్నారు. ఆమె తొలి మహిళా సీజేఐగా చరిత్రకెక్కనున్నారు.

1937లో జస్టిస్ అన్నాచాందీ దేశంలోనే మొదటి న్యాయమూర్తిగా ఉన్నారు. ఆమె కేరళలోని ఓ జిల్లా కోర్టులో న్యాయమూర్తిగా సేవలందించారు. హైకోర్టుకు సీజే అయిన మొదటి మహిళగా జస్టిస్ లీలాసేథ్(1991) ఉన్నారు. ఆమె హిమాచల్‌ప్రదేశ్ హైకోర్టులో సేవలందించారు. సిక్కిం, మణిపూర్, హిమాచల్‌ప్రదేశ్, ఝూర?ండ్, ఛత్తీసగఢ్, ఒడిసా, మధ్యప్రదేశ్, బిహార్ హైకోర్టుల్లో ఒక్కొక్కరు చొప్పున మహి ళా న్యాయమూర్తులు సేవలందిస్తున్నారు. ఉత్తరాఖండ్, త్రిపుర, మేఘాలయ హైకోర్టుల్లో అసలు మహిళా జడ్జిలే లేరు. మధ్యప్రదేశ్, బిహార్, ఛత్తీసగఢ్, గువాహటి, సిక్కిం, మణిపూర్ హైకోర్టులలో ఇప్పటి వరకు ఒక్కరు కూడా బార్ కౌన్సిల్(న్యాయవాద వృత్తి) నుంచి నేరుగా మహిళా న్యాయమూర్తులుగా నియమితులవ్వకపోవడం గమనార్హం..!

## వనాన్ని కాపాడుకుందాం



మా భూములు మాకేనని హెచ్‌సీయూ విద్యార్థులు మర్లబడ్డారు. పోలీసులు లాఠీలతో విరుచుకుపడుతున్నారు. బంతిని ఎంత బలంగా తన్నితే అంతెత్తుకు లేచినట్టేఎంతటి నిర్బంధం ప్రయోగిస్తే.. అంతకంతా ప్రతిఘటిస్తున్నది తెలంగాణ. ప్రకృతి వైవిధ్యం, జీవవైవిధ్యం ఉన్న కంచె గచ్చిబౌలి వనాన్ని కాపాడుకుందాం అంటున్నారు విశ్రాంత ప్రొఫెసర్, రామన్ మెగసెసే అవార్డ్ గ్రహీత ప్రొఫెసర్ శాంతా సిన్హా, ఆ నేల, ఆ అడవి విశేషాలు, ఆ కానతో అక్కడి ప్రజలకు ఉన్న అనుబంధాన్ని ఇలా పంచుకున్నారు.

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో నేచర్ క్లబ్ ఉండేది. ఇంగ్లిష్ ప్రొఫెసర్ సుధాకర్ మరాఠే దానిని ప్రారంభించారు. ఈ క్లబ్ తరఫున నెలనెలా ఒక న్యూస్ లెటర్ వచ్చేది. చేతితో రాసిన ఆ న్యూస్ లెటర్‌లో హైదరాబాద్ విశ్వవిద్యాలయంలో ఉన్న వృక్ష జాతులు, చేపలు, తాబేళ్లు, కీటకాలు, జంతువులు, పాములు, పక్షులు, వలస పక్షుల గురించి చాలా ఆసక్తిగా రాసేవారు. చీమల నుంచి దుప్పుల దాకా ఎన్నో రకాల జంతువుల గురించి అందులో ఆయన చక్కగా తెలియజేసేవారు. అవన్నీ చదువుతుంటే ఇవన్నీ చూడాల్సిందేననే ఆసక్తి కలిగేది. నేచర్ క్లబ్ ఆధ్వర్యంలో నెలనెలా నేచర్ వాక్ ఉండేది. మా పిల్లల్ని వెంటబెట్టుకుని నేచర్ వాక్‌కి వెళ్లేది. చాలామంది ఉద్యోగులు, వాళ్ల పిల్లల్ని తీసుకుని వచ్చేవాళ్లు. స్టూడెంట్స్ కూడా జాయిన్ అయ్యేవాళ్లు. అందరం అక్కడ ఆహ్లాదంగా తిరుగుతూ రకరకాల చెట్ల గురించి తెలుసుకున్నాం. రకరకాల పక్షుల్ని గమనించాం. ఆ రోజుల్లో జరిగిన బర్డ్ వాచ్‌లో యాభై తొమ్మిది రకాల పక్షుల్ని గుర్తించాం. అందులో వలస పక్షులూ ఉన్నాయి. ఆ తర్వాత కాలంలో అక్కడ ఎనభై రకాల పక్షులు ఉంటున్నట్టుగా తేలింది. బర్డ్ వాచ్‌కి వెళ్లడం వల్ల పక్షుల్ని లెక్కగట్టడం అలవాటైంది.

హైదరాబాద్ విశ్వవిద్యాలయం చుట్టుపక్కల గ్రామాల్లో ఒకప్పుడు కట్టు బానిసత్వం ఉండేది. ముఖ్యంగా దళితులు, కొంతమంది ఇతర కులాల పేదలు జీతం చేసేవాళ్లు. వాళ్లకు రోజుకు అయిదు రూపాయల కూలీ వచ్చేది. ఇది చాలా తక్కువ మొత్తం. వాళ్లు ఆ పని కాదని వేరే పనికి పోలేరు. చిన్న మొత్తంలో అప్పు ఇచ్చి, అది తీరేదాకా యజమాని పని చేయించుకునేవాడు. స్వేచ్ఛ రాజ్యాంగ హక్కు. దానికి వ్యతిరేకంగా ఉన్న కట్టుబానిసత్వాన్ని ప్రభుత్వం నిషేధించింది. అలా పని చేయించుకోవడం నేరం. అయినా గ్రామాల్లో ఆ అమానుషం అమలవుతూనే ఉండేది. ఆ సందర్భంలోనే శ్రామికుల్లో చైతన్యం పెంపొందించేందుకు హైదరాబాద్ విశ్వవిద్యాలయంలో శ్రామిక్ విద్యాపీఠం ఏర్పాటైంది. దానికి నన్ను డైరెక్టర్‌గా నియమించారు. అప్పుడు హెచ్‌సీయూ చుట్టుపక్కల ఉండే అయిదారు గ్రామాల్లో ఎంతమంది జీతగాళ్లు (కట్టు బానిసలు) ఉన్నారో సర్వే చేశాం. వాళ్లకు చట్టాల గురించి అవగాహన కల్పించాం. మేమింక జీతాలు చేయమని వాళ్లంతా ఒక్కటయ్యారు. జీతం (కట్టు బానిసత్వం) నుంచి విముక్తి కల్పించాలని వాళ్లందరితో కలెక్టర్‌కి దరఖాస్తు చేయించాం. ఈ చట్టం ద్వారా జీతం నుంచి విముక్తితోపాటు అప్పు కూడా రద్దయిపోయింది. అలా విముక్తి పొందిన దళితులకు ఊళ్లో ఉపాధి లేకుండా చేశారు. వాళ్లకే కాదు ఆ కుటుంబాల ఆడవాళ్లను పొలం పనుల్లో పెట్టుకోవట్లేదని తెలిసింది. ఒత్తిడిని ఎదుర్కొంటున్న ఆ మహిళల్ని కలిశాం. వాళ్లకు ఉపాధి కల్పించడం గురించి మాట్లాడుతుంటే.. 'అమ్మా.. యూనివర్సిటీలో గడ్డి ఉంది. ఆ గడ్డిని అమ్ముకుని బతుకుతాం' అని అడిగారు.

ఊరి జనం చెప్పిన జాడల్లో గడ్డిని చూసి ఆశ్చర్యపోయాం. ఆరు అడుగుల పొడవైన గడ్డి ఉంది. దాన్ని వ్యవసాయ విశ్వవిద్యాలయానికి తీసుకుపోయి 'ఈ గడ్డి విలువేమిటి? ఇందులో ఏముంటాయి?' అని చెప్పమన్నాం. 'ఇది చాలా శ్రేష్ఠమైన గడ్డి. ఆసియాలోనే ఇలాంటి గడ్డి దొరకడం అరుదు. దక్కన్ పీఠభూమిలో తప్ప మరెక్కడా లేని ఈ గడ్డిలో ప్రొటీన్ అధికంగా ఉంటుంది. గుర్రాలు దీనిని ఇష్టంగా తింటాయి' అని వ్యవసాయ విశ్వవిద్యాలయం రిపోర్ట్ ఇచ్చింది. ఈ గడ్డిని ఎక్కడ అమ్మాలి? ఎవరు కొంటారనే సందేహాలొచ్చాయి. గుర్రాలను పెంచేవాళ్లు ఎక్కడెక్కడున్నారో ఆరా తీశాం. వాళ్లకు గడ్డిని అమ్మేందుకు మహిళలు లేబర్ కో ఆపరేటివ్ సొసైటీని ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాం. దీని ద్వారా గడ్డి అమ్ముకున్నారు. చుట్టుపక్కల దళిత మహిళలతోపాటు మరికొంతమందికి ఉపాధి లభించింది. మూడేండ్ల తర్వాత నా పదవీ కాలం ముగిసింది. ఆ తర్వాత కూడా యూనివర్సిటీ పేదలకు అన్నం పెట్టింది.

## ముందే పసిగడదాం..



మహిళల్లో హృద్రోగ బాధితులు పెరుగుతున్నారు. ప్రారంభంలోనే లక్షణాలు బయటపడుతున్నా.. వాటిని తప్పుగా అర్థం చేసుకుంటున్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ.. ప్రాణాలమీదికి తెచ్చుకుంటున్నారు. అయితే.. మహిళల్లో గుండె జబ్బుల ముప్పును ముందుగానే పసిగట్టొచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. సరైన సమయంలో స్పందిస్తే.. ఆకస్మిక మరణాల నుంచి బయటపడొచ్చనీ అంటున్నారు.

కడుపులో అసౌకర్యం: చాలామంది మహిళలు గుండెజబ్బు లక్షణాలను జీర్ణ సమస్యలుగా పొరబడుతుంటారు. వికారంగా ఉండటం, వాంతులు, ఛాతీలో మంటను గ్యాస్, అల్సర్‌గా భావిస్తారు. అయితే, ఇలా కడుపులో అసౌకర్యంగా ఉండటం కూడా గుండె సమస్యకు సంకేతమే!

చల్లని చెమటలు: ఎలాంటి శారీరక శ్రమ లేకపోయినా.. కొందరిలో అకస్మాత్తుగా చల్లని చెమటలు పడుతుంటాయి. కానీ, చాలామంది దీనిని వేడి ఆవిర్లు, ఆందోళనతో వచ్చే చెమటగా భావిస్తుంటారు. గుండెపోటు వచ్చేముందు చల్లని చెమటలు పడుతుంటాయి.

శరీర భాగాల్లో నొప్పి: గుండెనొప్పి ఎప్పుడూ ఛాతీలోనే రాదు. మహిళల్లో ఎక్కువగా మెడ, దవడ, వీపు పైభాగంలో, భుజాలలో అసౌకర్యాన్ని కలిగిస్తుంది. కానీ, చాలామంది కండరాల ఒత్తిడిగా భావిస్తుంటారు. చికిత్సలో నిర్లక్ష్యం చేస్తుంటారు.


శ్వాస ఆడకపోవడం: తేలికపాటి శ్రమ చేసినా.. కొందరిలో శ్వాస ఆడదు. ఈ సమస్యను ఆందోళన, శ్వాసకోశ సమస్యగా పొరపాటు పడుతుంటారు. వైద్య సేవలకు నిరాకరిస్తారు. ఇదికూడా గుండె సమస్యకు సంకేతమే!

తలతిరగడం: బలహీనంగా ఉండటం, తల తిరగడం, స్పృహ కోల్పోతున్నట్లు అనిపించడం కూడా గుండె సమస్యను సూచిస్తుంది. సరిగ్గా తినకపోయినా ఇలాంటి సమస్యలే కనిపిస్తాయని అనుకుంటారు.

కాళ్లలో వాపులు: కాళ్లు, చీలమండలు, పాదాలలో వాపు వస్తే.. మధుమేహం, గాయాలుగా భావిస్తారు. కానీ, గుండె రక్తాన్ని సమర్థంగా పంప్ చేయకపోయినా.. ఇలా కాళ్లలో వాపు వస్తుంది.

అలసట: కొందరు చీటికీమాటికీ అలసిపోతుంటారు. దాన్ని నిస్సత్తువగా పొరబడుతుంటారు. కానీ, తగినంత విశ్రాంతి దొరికినా శరీరం అలసిపోతున్నదంటే.. అంతర్లీనంగా మీ గుండె సమస్యల్లో ఉన్నట్లే! అలాంటివారు గుండె ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాల్సిందే!

## లైంగిక శక్తిని పెంచే దొండకాయ కూర!



పాక శాస్త్రవేత్త క్షేమశర్మ కూరగాయల్లో రెండో స్థానాన్ని బింబీఫలం... అంటే దొండకాయకు ఇచ్చాడు. మనం కూడా వంకాయ తరువాత అంతటి ప్రాముఖ్యతని దొండకాయకే ఇస్తాం. ఆరోగ్యం విషయంలో వంకాయంటే కొందరికి భయం ఉండవచ్చు... పడుతుందో పడదో అని! కానీ, దొండకాయతో **అలాంటి భయం ఎవరికీ ఉండదు.**

**బింబీ ఫలం స్వాదు శీతం రక్తపిత్తప్రణాశనం!**
**స్తంభనం లేఖనం చాతివిబంధాధ్మానకారకమ్!!**

అంటే దొండకాయ వల్ల ఎటువంటి హాని ఉండదని ఈ శ్లోకార్థం. లేత దొండకాయల్నే కూరకి ఎంచుకోండి. ఉప్పు కలిపిన నీళ్లలో కొద్దిసేపు నానబెట్టి, బాగా కడగండి. పొడి వస్త్రంతో తుడిచాకే ముక్కలు తరగండి. చక్రాల్లా, నిలువుగా, చిన్నచిన్న ముక్కల్లా... కూర వండే తీరునుబట్టి దొండను ఎలాగైనా తరగొచ్చు. అలా తరిగిన ముక్కల్ని ఉప్పు వేసి పిండితే అందులో నీరు పోయి, కూర పొడిపొడిగా ఉంటుంది. నీటిని తీసేయటం అనేది తప్పనిసరేమీ కాదు. నేతిలోనో, నూనెలోనో వేయించేటప్పుడు నీటిని పిండిన ముక్కలైతే నూనెని పీల్చకుండా, మెత్తగా తినడానికి అనుకూలంగా ఉంటాయి. పిండకుండా వేయిస్తే నూనె పీలుస్తాయి. గట్టి చెక్కల్లా ఉంటాయి. ఇలాంటి ఇంకొన్ని కూరలు ఎలా చేయాలో చూద్దాం...

**ఇంగువ- మిరియాలతో కూర...**

బాండీలో కాగుతున్న నూనెలో కొద్దిగా ఇంగువనీ, లేత దొండ ముక్కల్ని వేసి దోరగా పైపైన వేగనివ్వండి. నల్లగా మాడేలా వేగితే అది అనారోగ్యకరం. బ్లాటింగ్ పేపర్ లేదా టిష్యూ పేపర్ మీద ఈ ముక్కలుంచి నూనెని తుడిచేస్తే మరీ మంచిది. ఈ ముక్కల్ని మళ్లీ బాండీలోకి తీసుకుని కొద్దిగా నెయ్యి వేసి, మిరియాల పొడి, ఉప్పు ఈ ముక్కల మీద చల్లి, తేలికగా వేయించి దించేయండి. ఇలా వండిన దొండకాయ వేపుడు కూర జీర్ణ శక్తిని పెంచుతుంది. ఏ కూరగాయనైనా దానికి మించిన ఉష్ణోగ్రత ఇచ్చి వేయించినా, ఉడికించినా అది హానికరం అవుతుందని, సన్న సెగన తేలికగా వండాలని గుర్తుంచుకోవాలి.

**మజ్జిగతో ముద్ద కూర...**

ఒక చిన్న కప్పులోకి వేడివేడి నెయ్యి తీసుకుని, అందులో ఒక్కొక్క దొండకాయని రెండుమూడుసార్లు ముంచి తీయండి. బాండీలోకి ఈ నేతి దొండకాయల్ని తీసుకుని, సన్న సెగన కలియబెడుతూ పైపైన వేగనివ్వండి. మూడు వంతులు వేగిన తరువాత మీకు కావలసిన సుగంధ ద్రవ్యాలు, సైంధవ లవణం తగు మోతాదులో కలిపి మరికొద్దిసేపు వేయించండి. ఇప్పుడు చక్కగా చిలికిన చిక్కటి మజ్జిగని ఈ ముక్కలు మునిగేవరకూ పోసి, తడి ఆరేదాకా ఉడకనివ్వండి. ముద్ద కూరలాగా దగ్గరకు వచ్చాక కొత్తిమీర వగైరా కలిపి పొయ్యి మీద నుంచి దించేయండి. ఇలా చేసిన దొండ కాయకూర జాఠరాగ్నిని పెంచుతుందన్నాడు క్షేమశర్మ.


**దొండకాయ పెరుగుపచ్చడి...**

వంకాయతో బజ్జీ పెరుగు పచ్చడి చేసుకున్నట్టే లేత దొండకాయతోనూ చేసుకోవచ్చు. దొండకాయల తల, తోక భాగాలు తరిగి, నూనె లేదా నెయ్యి పట్టించి 'అంగారభర్జితం బింబీఫలం'... అంటే ఈ దొండకాయల్ని నిప్పుల మీద లేదా గ్రిల్ సాయంతో గ్యాసు పొయ్యి మంట మీద ఉంచి, మరీ నల్లగా మాడకుండా లోపలి భాగం సమంగా ఉడికేలా తిప్పుతూ కాల్చండి. ఉడికిన తరువాత మెత్తగా నూరి, పెరుగులో ఉంచి తగినంత ఉప్పు, కొత్తిమీర, ఆవపిండి వగైరా కలిపి, ఇంగువ తాలింపు పెట్టిన కమ్మని పెరుగు పచ్చడి జీర్ణశక్తిని పెంచుతుంది. అమీబియాసిస్ లాంటి వ్యాధులు, అల్సర్లతో బాధపడేవారికి ఇది మేలు చేస్తుంది.

నిప్పుల మీద కాల్చే అవసరం లేకుండా దొండకాయ ముక్కల్ని ఉప్పు కలిపిన నీళ్లలో ఉడికించి, పెరుగులో కలిపి కొద్దిగా ఆవపిండి, కొత్తిమీర వగైరా చేర్చి, ఇంగువ తాలింపు పెట్టిన పెరుగు పచ్చడి కూడా కమ్మగా ఉంటుంది. పై గుణాలనే కలిగి ఉంటుంది. దొండకాయ కూరకు నెయ్యి, ఇంగువ, పెరుగు... ఈ మూడూ ఆరోగ్యదాయక సహచరులు.

దొండకాయ చాలా రుచిగా ఉంటుంది. చలవనిస్తుంది. రక్తస్రావం అయ్యే జబ్బుల్లో తప్పనిసరిగా తినదగిన ఔషధం. పురుషుల్లో లైంగిక శక్తిని పెంచుతుంది. దీనికి లేఖనం (జిడ్డుని తొలగించే) గుణం ఉంది. అంటే, రక్తనాళాల్లో కొవ్వు పేరకుండా చేస్తుంది. గుండె జబ్బులున్నవారు, బీపీ, మధుమేహం వ్యాధులున్నవారికి మేలు చేస్తుంది. అతిగా తింటే విరేచనాన్ని బంధిస్తుంది... ఉబ్బరాన్ని కలిగిస్తుందని క్షేమశర్మ హెచ్చరించాడు. చింతపండు, అల్లంవెల్లుల్లి మసాలాలు లేకుండా క్షేమశర్మ చెప్పిన పద్ధతిలో దొండకాయల్ని వండుకుంటే ఉబ్బరంలాంటి చెడు కలగకుండా ఉంటుంది.

## నేను సగం.. నువ్వు సగం!




ఆభరణాలు ధరించడంలో అందం ఉంది, ఆనందమూ ఉంది. స్నేహితులు, ప్రేమికులు, భార్యాభర్తలు, తల్లీకొడుకులు, తండ్రీకూతుళ్లు.. ఒక్కో బంధానిది ఓ ప్రత్యేకత. ఆ అనుబంధంతో ముడిపడిన జ్ఞాపకాలను ఆభరణాలుగా మలుచుకుంటున్నారు చాలామంది. ఈ నగలు ఫ్రెండ్స్ జువెలరీ, కపుల్ జువెలరీ, బెస్టీ జువెలరీ పేరున అలరిస్తున్నాయి.

పెండ్లి, ఉద్యోగం, వ్యాపారం.. ఇలా రకరకాల కారణాలతో స్నేహితులు, తోబుట్టువులు, ప్రేమికులు, కొన్నిసార్లు దంపతులు కూడా దూరంగా బతకాల్సి వస్తున్నది. 'భౌతికంగా మనమధ్య ఎడబాటు అనివార్యమైనా, మానసికంగా మాత్రం అతిదగ్గరగా ఉంటున్నాం' అని చాటుకోవడానికి 'సగం..సగం' తరహా నగలను ఎంచుకుంటున్నారు చాలామంది. నువ్వు సగం, నేను సగం.. అన్న విషయాన్ని ప్రతీకాత్మకంగా చాటుకోవడానికి ఒకే నగను రెండు ముక్కలుగా చేసుకుని.. చెరొకటి ధరిస్తున్నారు. పేర్లు, పదాల లాకెట్స్ కూడా వస్తున్నాయి.

సీతాకోక చిలుక, తాళంచెవి, పూలు, ఆకులు.. ఇలా రకరకాల డిజైన్లతో పెండెంట్లు వస్తున్నాయి. ఎన్ని ఉన్నా ఈ జువెలరీలో హృదయాకారానిదే హవా. స్నేహితులంటే ఇద్దరే కాకపోవచ్చు. ముగ్గురు, నలుగురు కూడా ఉండవచ్చు. ఆ మిత్రబృందం కోసం కూడా అందమైన పెండెంట్లు లభిస్తున్నాయి. ఉంగరాలు, బ్రేస్‌లెట్లు, గాజుల్లోనూ ఈ చిహ్నాలు ఒదిగిపోతున్నాయి. బంగారం, వెండి, ప్లాటినం వంటి ఖరీదైన లోహాల్లోనే కాదు, ఈతరానికి నప్పేలా.. థ్రెడ్, ఫ్యాబ్రిక్, లైట్‌వెయిట్, వన్‌గ్రామ్ గోల్డ్ వంటి వాటిలోనూ అందుబాటులో ఉన్నాయి.. ఫిఫ్టీ ఫిఫ్టీ ఆభరణాలు.



## ముడతలు పోవడానికి మార్గమిదే!



35 ఏళ్ల వయసు నుంచి ముఖం మీద గీతలు ఏర్పడడం సహజం. చర్మాన్ని బిగుతుగా ఉంచే చర్మం అడుగున కొల్లాజెన్ ఈ వయసు నుంచి తరిగిపోతూ ఉంటుంది. దీన్ని శరీరం స్వతఃసిద్ధంగా తయారు చేసుకునే సామర్థ్యాన్ని కోల్పోతుంది. కాబట్టి చర్మం మీద సన్నని గీతలు, ముడతలు లాంటి వయసు పైబడే ఛాయలు కనిపించడం మొదలవుతుంది. ఇలాంటి సందర్భాల్లో కొల్లాజెన్ సప్లిమెంట్స్‌ను వాడుకోవచ్చు. ఇవి పౌడర్, ద్రవ రూపంలో ఉంటాయి. అయితే నిజానికి ఇవి కొల్లాజెన్ ఉత్పత్తికి తోడ్పడతాయే తప్ప స్వచ్ఛమైన కొల్లాజెన్స్ కావు. వీటిని ఆహారంతో లేదా పానీయాలతో కలుపుకుని తీసుకోవచ్చు. ఇలా రోజుకు ఐదు గ్రాముల కొల్లాజెన్ తీసుకుంటే సరిపోతుంది. ప్రస్తుతం మార్కెట్లో అందుబాటులో ఉన్న కొల్లాజెన్ సప్లిమెంట్స్ అన్నీ జంతు ఆధారితమైనవే! వృక్షసంబంధ కొల్లాజెన్లు త్వరలో అందుబాటులోకి రాబోతున్నాయి. ఈ కొల్లాజెన్ సప్లిమెంట్లలో అదనంగా జింక్, విటమిన్ సి కూడా ఉంటాయి కాబట్టి చర్మ పోషణకు కూడా ఇవి ఉపయోగపడతాయి. అలాగే కొల్లాజెన్ సప్లిమెంట్లు కేవలం చర్మానికే కాదు వెంట్రుకలకూ, కీళ్లకూ కూడా ఎంతో మేలు చేస్తాయి.

**ఆహారం ద్వారా...**

కొల్లాజెన్ సప్లిమెంట్లతో పాటు, చికెన్, చేపలు, గుడ్లు, బోన్ బ్రాత్, నట్స్, బెర్రీలు, వెల్లుల్లి, బీన్స్, బెల్ పెప్పర్స్ కూడా కొల్లాజెన్ ఉత్పత్తికి సహాయపడతాయి. కాబట్టి వాటిని కూడా ఆహారంలో చేర్చుకుంటూ ఉండాలి. వీటితో పాటు కొల్లాజెన్ పౌడర్‌ను 35 ఏళ్ల వయసు నుంచే తీసుకోవడం మొదలుపెట్టాలి. అలాగే ఈ పౌడర్లను కొన్ని నెలల పాటు వాడుకుని తర్వాత కొంత కాలం పాటు యాంటీఆక్సిడెంట్లు వాడుకోవచ్చు. లేదంటే ప్రతి రోజూ క్రమం తప్పకుండా 6 నెలల పాటు కొల్లాజెన్ పౌడర్లను వాడుకుని, ఆ తర్వాత వారానికి రెండు సార్లు చొప్పున వాడుకోవచ్చు. ఇలా చేయడం ద్వారా ఓవర్‌డోస్ సమస్యను అరికట్టవచ్చు. ఈ కొల్లాజెన్ పౌడర్లను 35 ఏళ్లు పైబడిన వాళ్లు కూడా వాడుకోవచ్చు.

## ఇలా చేస్తే ఇంట్లోకి బల్లులు రావు..!



సాధారణంగా కిటికీలు, వెంటిలేటర్ల నుంచి బల్లులు ఇంట్లోకి వచ్చేస్తూ ఉంటాయి. వీటిని సులువుగా బయటికి పంపేందుకు నిపుణులు ఈ చిట్కాలు చెబుతున్నారు.

బల్లి ఉన్న గదిలో కొన్ని వెల్లుల్లి రెబ్బలు లేదా సన్నగా తరిగిన ఉల్లిపాయ ముక్కలను ఓ గిన్నెలో వేసి ఉంచితే వాటి ఘాటుకి బల్లులు బయటికి వెళ్లిపోతాయి.

గిన్నెలో పది నుంచి పన్నెండు మిరియాలు వేసి అవి మునిగేదాకా నీళ్లు పోసి రాత్రంతా నానబెట్టాలి. ఈ నీటిని స్ప్రే బాటిల్‌లో పోసి బల్లులు ఉన్నచోట పిచికారీ చేస్తే బల్లులు వెళ్లిపోతాయి.

ఒక గిన్నెలో రెండు చెంచాల కాఫీ పొడి, కొద్దిగా పొగాకు వేసి కొన్ని నీళ్ల చుక్కలు చల్లి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని చిన్న ఉండలుగా చేసి గది మూలల్లో ఉంచితే బల్లులు వెళ్లిపోతాయి. మళ్లీ రావు

కలరా వుండలను ఇంట్లో అక్కడక్కడ ఉంచితే వాటి వాసనకు బల్లులు వెళ్లిపోతాయి. ఇంట్లో బూజులు లేకుండా తరచూ శుభ్రం చేసుకుంటూ ఉంటే బల్లులు రావు.


# ఈక్విటీ క్యాష్ మార్కెట్లో సీఏఎస్‌కు కొత్త నియమావళి



న్యూఢిల్లీ-నవభూమి: ఈక్విటీ క్యాష్ మార్కెట్లో క్లోజింగ్ యాక్షన్ సెషన్ (సీఏఎస్)కు సెబీ కొత్త నియమావళిని ప్రతిపాదించింది. దశల వారీగా అమలు చేయనున్న కొత్త విధానంలో తొలుత అధిక లిక్విడిటీ కలిగిన డెరివేటివ్ స్టాక్స్ ముగింపు ధరను నిర్ణయించనున్నారు. తద్వారా గడించే అనుభవం ఆధారంగా అన్ని స్టాక్స్‌కు ఈ విధానాన్ని వర్తింపజేయాలని సెబీ ప్రతిపాదించింది. మార్కెట్లో ఒడుదుడుకులు తగ్గించేందుకు, పారదర్శకత పెంచేందుకు, పెద్ద ఇన్వెస్టర్లు సులువుగా ట్రేడింగ్ చేపట్టేందుకు ఇది దోహదపడవచ్చని సెబీ భావిస్తోంది. ఏదైనా షేరు ముగింపు ధరను నిర్ణయించేందుకు చివర్లో నిర్వహించే స్వల్పకాలిక ట్రేడింగ్ సెషనే సీఏఎస్. గతంలో ప్రతిపాదించిన 3.30-3.45 గంటల మధ్య 15 నిమిషాల పాటు కాకుండా ఈ సెషన్‌ను 3.15-3.35 గంటల మధ్య 20 నిమిషాల పాటు నిర్వహించాలని సెబీ తాజాగా ప్రతిపాదించింది. బ్లాక్ డీల్ విండో ద్వారా చేపట్టే ట్రేడింగ్ కనీస ఆర్డర్ సైజును ప్రస్తుత రూ.10 కోట్ల నుంచి రూ.25 కోట్లకు పెంచాలని సెబీ ప్రతిపాదించింది. ప్రస్తుత పరిమితి 2017 నుంచి కొనసాగుతోంది. స్టాక్ ఎక్స్ఛేంజీలో కొనుగోలుదారు, విక్రేత మధ్య ఒకే లావాదేవీ ద్వారా భారీ సంఖ్యలో జరిగే షేర్ల విక్రయాన్నే బ్లాక్ డీల్ అంటారు. స్టాక్ ఎక్స్ఛేంజీలు రోజులో రెండుసార్లు కల్పించే 15 నిమిషాల ప్రత్యేక ట్రేడింగ్ విండో ద్వారానే ఈ బ్లాక్ డీల్స్ చేపట్టేందుకు వీలుంటుంది.

## ఉద్యోగులు, పెన్షనర్లకు కేంద్రం శుభవార్త..

### 5 రోజుల ముందే అకౌంట్లలోకి డబ్బులు.. పండగ స్పెషల్



న్యూఢిల్లీ-నవభూమి: ప్రస్తుతం మన దేశంలో పండగల సీజన నడుస్తోంది. ఈనెలలోనే వినాయక చవితి, ఓనమ్ పండగలు ఉన్నాయి. ఈ క్రమంలో ఉద్యోగులు, పెన్షనర్లకు అదిరే శుభవార్త అందించింది కేంద్ర ప్రభుత్వం. ఆగస్టు, 2025 నెలకు సంబంధించిన శాలరీ, వేతనాలు, పెన్షన్లు ముందస్తుగా విడుదల చేస్తామని తెలిపింది. అయితే, గణేశ్ చతుర్థి, ఓనమ్ పండగ సందర్భంగా మహారాష్ట్ర, కేరళ రాష్ట్రాల్లోని ఉద్యోగులు, పెన్షనర్లకు మాత్రమే ఈ అడ్వాన్స్ శాలరీ వస్తుందని తెలిపింది. రెండు రాష్ట్రాల ఉద్యోగులు, పెన్షనర్లకు పండగ ముందే వస్తుందని చెప్పవచ్చు. 5 రోజులు ముందుగానే ఖాతాలోకి డబ్బులు వస్తాయి.మహారాష్ట్రలోని ఉద్యోగులకు ఎప్పుడొస్తాయి?

కేంద్ర ప్రభుత్వం తెలిపిన వివరాల ప్రకారం.. మహారాష్ట్రలోని కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులందరికీ ఆగస్టు, 2025 శాలరీలు ఆగస్టు 26, 2025 మగంళవారం రోజున విడుదల చేస్తామని తెలిపింది. గణపతి ఫెస్టివల్ సందర్భంగా డిఫెన్స్, పోస్ట్, టెలీకమ్యూనికేషన్స్ రంగాల్లో పని చేస్తున్న వారందరికీ అడ్వాన్స్‌గా ఖాతాలో డబ్బులు వేయనున్నట్లు తెలిపింది. గణేశ్ చతుర్థి ఆగస్టు 27, 2025 రోజున వస్తోంది. అంతకు ఒక రోజు ముందుగానే శాలరీ ఖాతాల్లో పడిపోనుంది. ఈ మేరకు ఆగస్టు 22, 2025 రోజునే కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆఫీస్ మెమోరండమ్ జారీ చేసింది.కేరళలో రక్షణ శాఖ, తపాలా, టెలీకమ్యూనికేషన్స్ శాఖల్లో పని చేస్తున్న కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఆగస్టు 2025 శాలరీని అడ్వాన్స్‌గా జారీ చేయనుంది కేంద్రం. ఓనమ్ ఫెస్టివల్ పురస్కరించుకుని ఆగస్టు 25, 2025 సోమవారం రోజున విడుదల చేయనుంది. ఆర్‌బీఐ హాలీడే క్యాలెండర్ ప్రకారం సెప్టెంబర్ 4, 5 తేదీల్లో ఈ ఏడాది ఓనమ్ పండగ వస్తోంది. ఈ సందర్భంగా ముందస్తుగా శాలరీ ఇవ్వనున్నారు. ఈ మేరకు ఆగస్టు 21, 2025 రోజునే కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆఫీస్ మెమోరండం జారీ చేసింది.అలాగే కేరళ రాష్ట్రంలో పని చేస్తున్న కేంద్ర ప్రభుత్వ పారిశ్రామిక ఉద్యోగుల వేతనాలను కూడా పైన ఇచ్చిన తేదీల ప్రకారం ముందుగానే చెల్లించవచ్చని ఆర్థిక శాఖ విడుదల చేసిన సర్క్యులర్ పేర్కొంది. ఇంకా, జీతం, వేతనం, పెన్షన్ చెల్లింపులను ముందస్తు చెల్లింపులుగా పరిగణిస్తామని మంత్రిత్వ శాఖ తన ప్రకటనలో తెలిపింది.కేరళ, మహారాష్ట్రలోని అన్ని బ్యాంకుల చెల్లింపు శాఖల దృష్టికి ఈ సూచనలను తీసుకురావాలని, అవసరమైన చర్యలు వెంటనే తీసుకోవాలని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ భారతీయ రిజర్వ్ బ్యాంక్‌ను అభ్యర్థించింది.

## ఆన్‌లైన్ గేమింగ్ నుంచి ఆర్థిక సేవల వైపు.. డ్రీమ్11 కొత్త బిజినెస్



న్యూఢిల్లీ-నవభూమి:చాలా మందికి డ్రీమ్11 ఫాంటసీ స్పోర్ట్స్ ప్లాట్‌ఫామ్ గురించి తెలిసే ఉంటుంది. ఇప్పుడు ఈ సంస్థ కొత్త రంగంలోకి అడుగుపెడుతోంది. ఎందుకంటే ఆన్‌లైన్ గేమింగ్‌పై ప్రభుత్వం నిషేధం విధించిన తర్వాత, డ్రీమ్11 మాతృ సంస్థ డ్రీమ్ స్పోర్ట్స్ ఇప్పుడు ఆర్థిక సేవల రంగంలోకి ఎంట్రీ ఇవ్వడానికి సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో డ్రీమ్ మనీ పేరుతో కొత్త యాప్‌తో వచ్చేస్తోంది.డ్రీమ్ 11 స్పోర్ట్స్ భారతదేశంలో మనీ ఆధారిత ఆన్‌లైన్ గేమ్‌లలో కీలకంగా ఉండేది. కానీ, ప్రభుత్వం డబ్బు ఆధారిత ఆన్‌లైన్ గేమ్‌లపై నిషేధం విధించడంతో, వాళ్లు ఆ గేమ్‌లను మూసివేయాల్సి వచ్చింది. అయినా, డ్రీమ్ స్పోర్ట్స్ అక్కడితో ఆగిపోకుండా కొత్త బిజినెస్ చేసేందుకు సిద్ధమైనట్లు తెలిసింది. ఈ యాప్ గత కొన్ని నెలలుగా పైలట్ ప్రాజెక్ట్‌గా నడుస్తోంది. ఇంకా అధికారికంగా లాంచ్ కాలేదు.గూగుల్ ప్లే స్టోర్‌లో అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం, ఈ యాప్‌లో చిన్న మొత్తం రూ.10 నుంచి బంగారం కొనుగోలు చేయొచ్చు. రూ.1,000 నుంచి ఫిక్స్‌డ్ డిపాజిట్ సేవలు కూడా అందుబాటులో ఉంటాయి. అంటే, ఇది ఒక సరికొత్త ఆర్థిక సేవల ప్లాట్‌ఫామ్‌గా రూపొందుతోందని చెప్పవచ్చు. డ్రీమ్ మనీ యాప్‌ని డ్రీమ్ స్పోర్ట్స్‌లో ఒక భాగమైన డ్రీమ్‌సూట్ అనే యూనిట్ అభివృద్ధి చేస్తోంది. డ్రీమ్‌సూట్ వెబ్‌సైట్‌లో వాళ్లు చెప్పిన ప్రకారం, త్వరలోనే సజావుగా ఆర్థిక సేవలు అందించే ప్లాట్‌ఫామ్‌ని లాంచ్ చేయబోతున్నారు. అంటే, డ్రీమ్11 ఇప్పుడు గేమింగ్ నుంచి ఫైనాన్షియల్ సర్వీసెస్ వైపు మళ్లుతోందని స్పష్టమవుతోంది. ఈ కొత్త వెంచర్ ద్వారా డ్రీమ్ స్పోర్ట్స్ సామాన్యులకు సులువైన ఆర్థిక సేవలను అందించాలని చూస్తోంది. బంగారం కొనుగోలు, ఫిక్స్‌డ్ డిపాజిట్‌లు వంటి సేవలతో యూజర్లకు స్మార్ట్ నిర్ణయాలు తీసుకునే అవకాశం కల్పించాలని భావిస్తోంది.ఇంకా ఏం చేస్తోంది?డ్రీమ్ స్పోర్ట్స్ కేవలం డ్రీమ్11 గేమింగ్ ప్లాట్‌ఫామ్‌కే పరిమితం కాదు. వాళ్లు ఇప్పటికే ఎన్నో రంగాల్లో తమ వ్యాపారాన్ని విస్తరించింది. వాటిలో స్పోర్ట్స్ ఎక్స్‌పీరియన్స్, ట్రావెల్ ప్లాట్‌ఫామ్, స్పోర్ట్స్ ఈవెంట్ టికెటింగ్, వ్యాపార సేవలు, గేమ్ డెవలప్‌మెంట్ యూనిట్ ఉన్నాయి.దీంతోపాటు లాభాపేక్ష రహిత సంస్థ, సామాజిక సేవల కోసం కూడా పనిచేస్తోంది. ఈ విధంగా డ్రీమ్ స్పోర్ట్స్ ఒక్క గేమింగ్‌కే కాకుండా, వివిధ రంగాల్లో తమ వ్యాపారాన్ని విస్తరిస్తోంది. ఆన్‌లైన్ గేమింగ్ నిషేధం డ్రీమ్ స్పోర్ట్స్‌కి ఒక పెద్ద షాక్ ఇచ్చినా, మరో వ్యాపారం పేరుతో కస్టమర్లకు సేవలను అందించేందుకు సిద్ధమవుతోంది.


## సెప్టెంబర్ 2025లో బ్యాంక్ సెలవుల పూర్తి లిస్ట్..ఎన్ని రోజులు వచ్చాయంటే..

న్యూఢిల్లీ-నవభూమి:సెప్టెంబర్ నెల వచ్చేందుకు ఇంకా కొన్ని రోజులే ఉంది. అయితే సెప్టెంబర్ నెలలో బ్యాంకింగ్ కార్యకలాపాలకు కొన్ని రోజులు బ్రేక్ పడనుంది. ఎందుకంటే ఈ నెలలో కొన్ని ముఖ్యమైన తేదీల్లో బ్యాంకులు బంద్ ఉంటాయి. అందులో దేశవ్యాప్తంగా జరుపుకునే ఈద్ మిలాద్ (సెప్టెంబర్ 5), ప్రతి నెలా వచ్చే రెండో శనివారం (సెప్టెంబర్ 13), నాలుగో శనివారం (సెప్టెంబర్ 27) కూడా బ్యాంకు సెలవులుగా ఉన్నాయి. దీంతోపాటు మరికొన్ని పండుగ రోజుల్లో కూడా బ్యాంకులకు సెలవులు ఉన్నాయి. ఆ వివరాలేంటో ఇక్కడ చూద్దాం.

సెప్టెంబర్ 2025లో బ్యాంక్ సెలవుల పూర్తి లిస్ట్సెప్టెంబర్ 3 (బుధవారం): కర్మ పూజ సందర్భంగా రాంచీలో బ్యాంకులు బంద్సెప్టెంబర్ 4 (గురువారం): ఓనం పండుగ నేపథ్యంలో కొచ్చి, తిరువనంతపురంలో బ్యాంకులకు హాలిడే

సెప్టెంబర్ 5 (శుక్రవారం): ఈద్ మిలాద్ (మిలాద్-ఉన్-నబీ) సందర్భంగా అగర్తలా, భువనేశ్వర్, చంఢీగఢ్, గ్యాంగ్ టక్, గౌహతి, జైపూర్, కోల్?కత్తా, పనాజీ, పాట్నా, సిమ్లా, షిల్లాంగ్ ప్రాంతాలు కాకుండా, ఇతర ప్రాంతాల్లో హాలిడే

# బ్యాంకు లోన్‌కు ఇక 'సిబిల్' స్కోర్ అవసరం లేదు.. కేంద్రం బిగ్ అప్డేట్..!




న్యూఢిల్లీ-నవభూమి: బ్యాంకులో లోన్ తీసుకోవాలంటే మంచి క్రెడిట్ స్కోర్ ఉండాలని చెబుతుంటారు. వ్యక్తిగత రుణాల వంటి అన్‌సెక్యూర్డ్ రుణాలకు ఈ స్కోర్ కచ్చితంగా అడుగుతాయి బ్యాంకులు. 650 ఆపైన స్కోర్ ఉండి, లోన్ డీఫాల్ట్ కాని వారికి మాత్రమే లోన్ ఇచ్చేందుకు బ్యాంకులు ముందుకొస్తాయి. అయితే, మరి క్రెడిట్ స్కోర్ లేకుండా లోన్ ఇవ్వరా? క్రెడిట్ స్కోర్ గురించి తెలియని, అసలు స్కోర్ లేని వారి పరిస్థితి ఏంటి? అనే సందేహాలు చాలా మందిలోనే ఉంటాయి. ఈ విషయం తాజాగా కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ క్లారిటీ ఇచ్చింది. మరి ఆ వివరాలు తెలుసుకుందాం.

మొదటి సారి లోన్ కోసం దరఖాస్తు చేసుకుంటున్న వారికి కనీస సిబిల్ స్కోర్ (%జ×దీ×రా%) అవసరం లేదని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రకటించింది. గత వారం లోక్‌సభ సమావేశాల్లో ఈ విషయాన్ని వెల్లడించారు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌధరీ. తొలిసారి లోన్ కోసం అప్లై చేసిన వారికి క్రెడిట్ స్కోరు తక్కువగా ఉన్నా లేదా సున్నాగా ఉన్నప్పటికీ బ్యాంకులు వారి లోన్ దరఖాస్తులను తిరస్కరించలేవని గతంలో ఆర్‌బీఐ చేసిన వ్యాఖ్యలను కేంద్ర మంత్రి పునరుద్ఘాటించారు. ఆర్‌బీఐ 2025, జనవరి 6వ తేదీన జారీ చేసిన మాస్టర్ డైరెక్షన్ ప్రకారం, క్రెడిట్ ఇన్‌స్టిట్యూషన్లు తొలిసారి లోన్ కోసం దరఖాస్తు చేసుకునే వారికి కేవలం క్రెడిట్ హిస్టరీ లేదనే కారణంతో తిరస్కరించరాదని ఆర్‌బీఐ సూచించినట్లు పేర్కొన్నారు. లోన్ దరఖాస్తు కోసం ఆర్‌బీఐ లాంటి కనీస క్రెడిట్ స్కోర్ నిర్దేశించలేదన్నారు.అయితే, రుణ దాతలు (బ్యాంకులు) తమ వాణిజ్య అవసరాలు, వారి బోర్డు ఆమోదించిన విధానాలు, రిజర్వ్ బ్యాంక్ నియంత్రణ మార్గదర్శకాలు, క్రెడిట్ ఇన్ఫర్మేషన్ నివేదికల వంటి కీలక అంశాలను పరిగణనలోకి తీసుకుని లోన్ మంజూరు చేయాలా వద్దా అనే అంశంపై నిర్ణయం తీసుకుంటాయని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. తొలిసారి లోన్ తీసుకునే వారికి కనీస సిబిల్ స్కోర్ అనేది తప్పనిసరి కాదని నొక్కి చెప్పారు. బ్యాంకులు సైతం క్రెడిట్ హిస్టరీ లేదని అప్లికేషన్ తిరస్కరించరాదన్నారు.

సిబిల్ స్కోర్ అంటే ఏంటి?

క్రెడిట్ స్కోర్ అంటే ఒక వ్యక్తి క్రెడిట్ అర్హతను సూచించే ఒక ప్రమాణికత. ఇది సాధారణంగా 300 నుంచి 900 మధ్య ఉంటుంది. మన దేశంలో క్రెడిట్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ఆఫ్ ఇండియా లిమిటెడ్ సిబిల్ ఈ స్కోరును లెక్కిస్తుంది. సిబిల్ స్కోర్ ఆధారంగానే బ్యాంకులు, ఫైనాన్షియల్ సంస్థలు వ్యక్తిగత లోన్స్, బంగారంపై రుణాలు, హోమ్ లోన్స్, వెహికల్ లోన్స్ వంటి రుణాలు ఇస్తుంటాయి.

# రూ.1 కోటి సంపాదించడం ఇంత సులువా



న్యూఢిల్లీ-నవభూమి:మీరు కోటీశ్వరులు కావాలని కలలుగంటున్నారా? ఎలాగైనా ఒక కోటి సంపాదించి చూపించాలనుకుంటున్నారా? అయితే మీకు ఉండాల్సిన ప్రధాన లక్షణం ఆర్థిక క్రమ శిక్షణ. ఒక సరైన పథకాన్ని ఎంచుకుని దీర్ఘకాలం పాటు పెట్టుబడి పెట్టగలిగే సహనం మీలో ఉండాలి. అధిక రాబడి అందించే పెట్టుబడి పథకాలు ఎంచుకోవాలి. అయితే, ఎక్కువ శాతం మంది మ్యూచువల్ ఫండ్ సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ వైపే మొగ్గు చూపుతారు. వీటి ద్వారా దీర్ఘకాలంలో అధిక రాబడులు వస్తుండడమే ఇందుకు కారణంగా చెప్పవచ్చు.ఒక వేళ మీరు సైతం మ్యూచువల్ ఫండ్ సిప్ విధానంలో పెట్టుబడి పెట్టాలని నిర్ణయించుకుంటే మరి నెలకు ఎంత మొత్తం ఆదా చేయడం ద్వారా కోటీశ్వరులు కావచ్చు? ఎన్నేళ్ల సమయం పడుతుంది? మ్యూచువల్ ఫండ్ సిప్ ద్వారా ఎంత మేర రాబడులు అంచనా వేయవచ్చు? అనే పూర్తి వివరాలను తెలుసుకుందాం. మీరు నెలకు రూ.20 వేల చొప్పున మ్యూచువల్ ఫండ్స్‌లో సిప్ విధానం ద్వారా పెట్టుబడి పెట్టారు అనుకుందాం. ప్రస్తుతం చాలా ఫండ్స్ ఏడాదికి సగటున 12 శాతం రాబడులు ఇస్తున్నాయి. మీకు కూడా 12 శాతం వార్షిక రాబడి వచ్చింది అనుకుంటే మీరు కోటీశ్వరులు అయ్యేందుకు 16 ఏళ్ల సమయం పడుతుంది. 16 సంవత్సరాల పాటు మీరు నెలకు రూ.20 వేల చొప్పు సిప్ చేస్తూ వెళ్తే మీ చేతికి రూ.1,09,16,193 వరకు అందుకోవచ్చు. ఇక తక్కువ మొత్తంలో ఇన్వెస్ట్ చేయాలనుకుంటే నెలకు రూ.10 వేలతోనూ పెట్టుబడి ప్రారంభించవచ్చు. అయితే, ప్రతి సంవత్సరం మీ జీతం పెరిగినప్పుడు 10 శాతం సిప్ పెట్టుబడి పెంచుకుంటూ వెళ్తే తక్కువ సమయంలోనే లక్ష్యాన్ని చేరుకోవచ్చు. అలా మీరు ప్రతి ఏటా సగటున 12 శాతం రాబడి అందుకోగలిగితే 17 సంవత్సరాల్లోనే మీ చేతికి రూ.1,15,63,706 వరకు అందేందుకు అవకాశం ఉంది.చాలా మంది మ్యూచువల్ ఫండ్స్‌లో సిప్ పెట్టుబడి నెలకు రూ.2 వేలు, రూ.3 వేల చొప్పున ప్రారంభిస్తుంటారు. తక్కువ ఆదాయం ఉన్న వారు ఇలా కూడా ఇన్వెస్ట్ చేస్తూ కోటీశ్వరులు కావచ్చు. ఒక వేళ ఏడాది ఆదాయం రూ.50 వేలకు పైగా ఉంటే వారు నెలకు కచ్చితంగా రూ.8 వేల నుంచి రూ.10 వేల వరకు సిప్ ద్వారా మదుపు చేస్తే మంచిదని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు.

అయితే సిప్ పెట్టుబడులపై రాబడులు అనేవి మార్కెట్ పనితీరుపై ఆధారపడి ఉంటాయి. ఎంత మదుపు చేయాలి అనే విషయం నియంత్రణలో ఉంటుంది కానీ, ఎంత రాబడి వస్తుందో మన చేతుల్లో ఉండదని గమనించాలి. స్వల్పకాలికంగా మార్కెట్ హెచ్చుతగ్గులు ప్రభావం చూపిస్తాయి. కనీసం 10-15 ఏళ్ల వరకు పెట్టుబడి కొనసాగిస్తే మంచిది. అప్పుడే అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవచ్చు.

# రియల్ ఎస్టేట్.. ఈ 'ఏరియా' మరో కేపీహెచ్‌బీ కావడం పక్కా.. ఎక్కడో తెలిస్తే ఇప్పుడే కొనేస్తారు!



హైదరాబాద్-నవభూమి: భాగ్యనగరం నలువైపులా విస్తరిస్తోంది. మల్టీనేషనల్ కంపెనీలు ఇక్కడ వ్యాపార విస్తరణ చేపడుతుండడం, ప్రభుత్వం మౌలిక వసతుల కల్పనకు ప్రాధ్యాన్య ఇస్తున్న క్రమంలో భూములు, ఇళ్ల ధరలకు రెక్కలొస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో ఎకరం భూమి వంద కోట్ల రూపాయలు ఆపైన పలుకుతుండడమే అందుకు నిదర్శనం. అయితే నాలుగు వైపులా నగరం విస్తరిస్తున్నా ఎక్కువ పశ్చిమ ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందుతోందని రియల్ ఎస్టేట్ వర్గాలు చెబుతున్నాయి. హైటెక్ సిటీ, గచ్చిబౌలి, మాదాపూర్ వంటి ప్రాంతాల్లో ఎక్కువగా ఆఫీస్ స్పేస్, కో వర్కింగ్ హబ్స్ అందుబాటులోకి వస్తుండడంతో అత్యంత వేగంగా అభివృద్ధి జరుగుతోంది. ఈ ప్రాంతాలతో పోలిస్తే ఇతర ప్రాంతాలు కాస్త వెనకబడ్డాయని చెప్పవచ్చు. మధ్య తరగతి ప్రజలు ఇప్పుడు అలాంటి ప్రాంతాల వైపే చూస్తున్నారు.కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ కాలనీల వంటి ప్రాంతాల్లోనూ వేగంగా రెసిడెన్షియల్ ప్రాజెక్టులు విస్తరించాయి. కమెర్షియల్ గానూ ఈ ప్రాంతాలు అభివృద్ధి చెందాయి. దీంతో ఇక్కడ ఇళ్లు, భూముల ధరలు విపరీతంగా పెరిగాయి. ఈ ప్రాంతాలు రెసిడెన్షియల్ గా, కమెర్షియల్‌గా చూస్తే వేగంగా అభివృద్ధి చెందుతున్న ఏరియాలుగా చెప్పవచ్చు. భవిష్యత్తులో ఇదే మాదిరిగా ఓ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని స్థిరాస్తి వర్గాలు చెబుతున్నాయి. అదే కొంపల్లి- మేడ్చల్ ఏరియా. ఈ ప్రాంతం రానున్న కొద్ది సంవత్సరాల్లోనే మరో కూకట్‌పల్లి అవుతుందంటున్నారు.

హైదరాబాద్‌కు గేట్ వేగా పిలిచే కొంపల్లి-మేడ్చల్ హైవే మార్గం వేగంగా విస్తరిస్తోంది. దీంతో ఈ ప్రాంతంలో కొత్త రెసిడెన్షియల్ అపార్ట్మెంట్లు, ఇండిపెండెంట్ ఇళ్లు, విల్లాలు వంటివి పెద్ద ఎత్తున నిర్మాణం జరుగుతున్నాయి. నగరంలో ఉత్తరం వైపుగా భావించే మేడ్చల్ రైల్వే కనెక్టివిటీ సైతం కలిగి ఉంది. పచ్చని ఆహ్లాదకరమైన వాతావరణ సైతం ఉంటుంది. సమీపంలోని షామీర్ పేట చెరువు ప్రధాన ఆకర్షణగా చెప్పుకోవచ్చు. ఈ చుట్టు పక్కల ప్రాంతాల్లో రిసార్టులు వెలుస్తున్నాయి. మేడ్చల్ కొంపల్లి రహదారి వెంబడి అభివృద్ధి వేగంగా జరుగుతోంది. ముఖ్యంగా ఫార్మా రంగానికి చెందిన కంపెనీలు, ఇంజనీరింగ్ కంపెనీలు వస్తున్నాయి.గోదావరి జలాలు ఈ ప్రాంతం గుండానే హైదరాబాద్ నగరానికి చేరుకుంటాయి. భవిష్యత్తులో జూబ్లీ బస్ స్టాండ్ నుంచి మేడ్చల్ వరకు మెట్రో రైలు 25 కిలో మీటర్ల మేర నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. దీనికి సంబంధించిన ప్రతిపాదనలపై చర్చలు కొనసాగుతున్నాయి. ఈ ప్రాజెక్టు పూర్తయితే మేడ్చల్ చుట్టు పక్కల ప్రాంతాలు వేగంగా అభివృద్ధి చెందుతాయి. అలాగే ఈ ప్రాంతం ఔటర్ రింగ్ రోడ్డుకు సమీపంలో ఉంటుంది. దీంతో నగరంలోని ఏ ప్రాంతానికైనా వేగంగా చేరుకునే అవకాశం ఉంటుంది.గమనిక: ఈ కథనం సమాచారం కోసమే. రియల్టీ నిపుణుల అంచనాల మేరకు వివరాలు అందించడం జరిగింది. ఏదైనా భూమి, ఇల్లు, ఫ్లాట్ కొనుగోలు చేసే ముందు అక్కడి పరిస్థితులు, భవిష్యత్తులో ప్రాంత అభివృద్ధి గురించిన పూర్తి వివరాలు తెలుసుకోవాలి. సరైన అవగాహన లేకుండా కొనుగోలు చేస్తే ఇబ్బందులు పడాల్సి వస్తుంది.


### లక్షకు రూ.2 లక్షలు.. 5 లక్షలకు రూ.10 లక్షలు..

# ఈ పోస్టాఫీస్ స్కీమ్‌తో మీ పెట్టుబడి డబుల్!



హైదరాబాద్-నవభూమి: కష్టపడి సంపాదించిన డబ్బుల్లో కొంత భవిష్యత్తు కోసం దాచుకోవాలి. దీర్ఘకాలిక ఆర్థిక లక్ష్యాలు నెరవేర్చుకునేందుకు పెట్టుబడులు పెట్టాలి. అలా చేసినప్పుడే ఆర్థిక ఒత్తిడి లేకుండా జీవితం సాఫీగా సాగుతుంది. ప్రస్తుతం పెట్టుబడికి ఎన్నో మార్గాలు ఉన్నాయి. అయితే, చాలా మంది రిస్క్ తీసుకునేందుకు ఇష్టపడరు. అలాంటి వారికి పోస్టాఫీసు చిన్న మొత్తాల పొదుపు పథకాలు మంచి మార్గంగా ఆర్థిక నిపుణులు సూచిస్తుంటారు. వీటికి కేంద్ర ప్రభుత్వ హామీ ఉంటుంది కాబట్టి ఎలాంటి ఆందోళన అవసరం లేదు. అయితే, తమ లక్ష్యాలకు అనుగుణంగా ఏ పథకం ఎంచుకోవాలి అనేది చాలా కీలకంగా మారుతుంది.ఎలాంటి రిస్క్ లేకుండా మంచి రిటర్న్ అందించే పథకం కోసం మీరు చూస్తుంటే కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పొదుపు పథకాల్లో ఒకటైన కిసాన్ వికాస్ పత్ర ( ను ఎంచుకోవచ్చు. ఏదైనా పోస్టాఫీసులో ఈ కేవీపీ అకౌంట్ తీసి డిపాజిట్ చేయవచ్చు. కిసాన్ అని పేరు ఉన్నప్పటికీ ఈ పథకంలో భారతీయ పౌరులు ఎవరైనా ఇన్వెస్ట్ చేయవచ్చు. ఇది పూర్తిగా పోస్టాఫీసులోనే అందుబాటులో ఉంటుంది. కేంద్ర ప్రభుత్వ మద్దతు ఉంటుంది కాబట్టి రిస్క్ అనే భయమే ఉండదు. మీ పెట్టుబడి, దానిపై వచ్చే వడ్డీకి పూర్తి హామీ ఉంటుంది. ఎలాంటి నష్ట భయం ఉండదు.ప్రస్తుతం కిసాన్ వికాస్ పత్ర స్కీమ్ ద్వారా 7.5 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది కేంద్ర ప్రభుత్వం. ప్రతి ఏడాది వడ్డీ పైన వడ్డీ జనరేట్ అవుతూ ఎక్కువ లాభం వస్తుంది. డబ్బు వేగంగా పెరుగుతుంది. ఇందులో మీ పెట్టుబడి ప్రస్తుత వడ్డీ రేటుతో చూసుకుంటే 9 సంవత్సరాల 7 నెలలు అంటే 115 నెలల్లో రెట్టింపు అవుతుంది. మీరు ఇందులో లక్ష పెడితే దాదాపు 10 ఏళ్ల తర్వాత రూ.2 లక్షలు వస్తాయి. అదే రూ.5 లక్షలు పెడితే మీరు రూ. 10 లక్షలు అందుకుంటారు.18 సంవత్సరాల వయసు నిండిన భారతీయ పౌరులు ఎవరైనా ఇందులో ఇన్వెస్ట్ చేయవచ్చు. మైనర్ల పేరుపై తల్లిదండ్రులు, సంరక్షకులు ఖాతా తెరవవచ్చు. అలాగే ఇద్దరు, ముగ్గురు కలిసి ఉమ్మడి ఖాతానూ తీసుకోవచ్చు. మీ సమీపంలోని పోస్టాఫీసులోకి వెళ్లి కేవీపీ ఫారం నింపాలి. ఆధార్, పాన్ కార్డ్ వంటి కేవైసీ డాక్యుమెంట్లను అందించాలి. మీరు ఎంత ఇన్వెస్ట్ చేయాలనుకుంటున్నారో చెల్లించాలి. ఆ తర్వాత మీకు కిసాన్ వికాస్ పత్ర సర్టిఫికేట్ ఇస్తారు. ఇందులో కనీస పెట్టుబడి రూ.1000గా ఉంది. గరిష్ఠంగా ఎంతైనా ఇన్వెస్ట్ చేయవచ్చు. నామినీని సైతం ఎంచుకోవచ్చు. అలాగే ఈ పత్రాన్ని తాకట్టు పెట్టి బ్యాంకులో లోన్ సైతం తీసుకోవచ్చు. ఇన్వెస్ట్ చేసిన 2 సంవత్సరాల 6 నెలల తర్వాత ప్రీ మెచ్యూర్ విత్ డ్రా చేసుకోవచ్చు.

## ధర రూ.15లోపే.. 5 రోజుల్లో 21 శాతం లాభాలు.. ఆ కారణంతో ఫోకస్‌లోకి వచ్చిన స్టాక్ ఇదే



న్యూఢిల్లీ-నవభూమి:దేశీయ స్టాక్ మార్కెట్లు ఒడుదొడుకులకు లోనవుతున్నాయి. ఈ ఏడాదిలో అమెరికా తీసుకుంటున్న నిర్ణయాలు, పలు దేశాల మధ్య యుద్ధాలు, భౌగోళిక రాజకీయ అంశాలు మార్కెట్లపై ప్రతికూల ప్రభావం చూపిస్తున్నాయి. అయితే, ఇలాంటి పరిస్థితుల్లోనూ కొన్ని పెన్నీ స్టాక్స్ రాణిస్తున్నాయి. అందులో ఒకటే ఓసియా హైబర్ రిటైల్ . సోమవారం ఆగస్టు 25వ తేదీ నాటి స్టాక్ మార్కెట్ ట్రేడింగ్‌లో ఈ స్టాక్ ఫోకస్‌లో నిలవనుంది. అందుకో ప్రధాన కారణం ఉంది. ఆగస్టు 23వ తేదీ శనివారం రోజున కంపెనీ ఓ కీలక ప్రకటన చేసింది. ఆ వివరాలు తెలుసుకుందాం.రు ధర 4.95 శాతం పెరిగి రూ.14.41 వద్ద ముగిసింది. ఈ స్మాల్ క్యాప్ స్టాక్ గడిచిన 5 ట్రేడింగ్ సెషన్లలోనే ఏకంగా 21.40 శాతం లాభాలు అందించింది. వరుస సెషన్లలో లాభాల్లో కొనసాగుతూ ఇన్వెస్టర్లను ఆకర్షిస్తోంది. దానికి తోడు కంపెనీ కీలక ప్రకటనలు చేయడం మళ్లీ ఫోకస్‌లోకి తీసుకొచ్చాయి.ఓసియా హైపర్ రిటైల్ కంపెనీ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్ ప్రకారం.. కంపెనీ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు కంపెనీ షేర్ క్యాపిటల్ రూ. 500,00,00,000కు పెంచేందుకు ఆమోదం తెలిపారు. క్యూఐపీ ద్వారా ఈక్విటీ షేర్ల జారీ, ప్రిఫెరెన్షియల్ బేసిస్ షేర్ల కేటాయింపు, కన్వర్టబుల్ వారెంట్స్ జారీ చేసేందుకు అంగీకరించింది. 'కంపెనీ ఆథరైజ్డ్ షేర్ క్యాపిటల్ రూ.5 వందల కోట్లకు పెంచాలనే ప్రతిపాదనకు సంస్థ బోర్డు నుంచి ఆమోదం లభించింది. ఇందుకు ఇతర అప్రూవల్స్, అనుమతులు, ప్రభుత్వ, రెగ్యులేటరీ, చట్టపరమైన అనుమతులు పొందాల్సి ఉంటుంది' అని కంపెనీ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో పేర్కొంది.వీటితో పాటుగా క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ ప్లేస్‌మెంట్ (క్యూఐపీ) ద్వారా రూ. 200 కోట్లు విలువైన షేర్లు జారీ చేయడం, రూ. 100 కోట్లు విలువైన ప్రిఫెరెన్షియల్ బేసిస్ షేర్ల జారీ చేసేందుకు సైతం బోర్డు ఆమోదం తెలిపినట్లు పేర్కొంది. అలాగే రూ. 350 కోట్లు విలువైన కన్వర్టిబుల్ వారెంట్స్ జారీకి సైతం ఆమోదం తెలిపినట్లు పేర్కొంది. మరోవైపు.. కంపెనీ ఎక్స్ట్రార్డినరీ జనరల్ మీటింగ్ సెప్టెంబర్ 22, 2025 రోజున నిర్వహించనున్నట్లు ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో పేర్కొంది.ఈ కథనం సమాచారం అందించేందుకే తప్ప ఎవరినీ పెట్టుబడులు పెట్టాలని ప్రోత్సహించేందుకు కాదు. స్టాక్ మార్కెట్లో పెట్టుబడులపై హైరిస్క్ ఉంటుంది. ఎంచుకునే స్టాక్ గురించి ముందే పూర్తి వివరాలు తెలుసుకోవాలి. నిపుణుల సలహాలు తీసుకుని ఇన్వెస్ట్ చేస్తే మంచిది. లేదంటే నష్టపోయే ప్రమాదం ఉంటుంది.


## పసిడి ధరల్లో పెరుగుదల.. నేటి రేట్స్ ఎలా ఉన్నాయంటే..

న్యూఢిల్లీ-నవభూమి: కొన్ని రోజులుగా తగ్గుతూ వస్తున్న బంగారం ధరలు నేడు స్వల్పంగా పెరిగాయి. గుడ్ రిటర్న్స్ వెబ్ సైట్ ప్రకారం, నేడు 10 గ్రాముల 24 క్యారెట్ బంగారం ధర రూ.1,01,620గా ఉంది . 22 క్యారెట్‌ల పది గ్రాముల బంగారం ధర రూ.93,150గా ఉంది. ఇక 10 గ్రాముల18 క్యారెట్ బంగారం ధర రూ.76,210గా ఉంది. వెండి ధరల్లో కూడా స్వల్ప పెరుగుదల కనిపించింది. కిలో వెండి రేట్ రూ.1,20,000కు చేరుకుంది. 10 గ్రాముల ప్లాటినం ధర రూ.38,240గా ఉంది.

వివిధ నగరాల్లోని బంగారం (24కే, 22కే, 18కే) ఇవీ

చెన్నై: 1,01,620 93,150బీ 77,050
ముంబయి: 1,01,620బీ 93,150బీ ?76,210
ఢిల్లీ: 1,01,770బీ 93,300బీ 76,340
కోల్‌కతా: 1,01,620బీ 93,150బీ 76,210
బెంగళూరు: 1,01,620బీ 93,150బీ 76,220
హైదరాబాద్:1,01,620బీ ?93,150బీ 76,210
కేరళ: 1,01,620బీ ?93,150బీ 76,210
పుణె: 1,01,620బీ ?93,150బీ 76,210
వడోదరా: 1,01,670బీ 93,200బీ 76,260
అహ్మదాబాద్: 1,01,670బీ 93,200బీ 76,260

## ఆరోగ్య బీమా ప్రీమియం పెంపుదలను IRDAI నియంత్రిస్తుందా..



న్యూఢిల్లీ-నవభూమి:ప్రస్తుత రోజుల్లో ఆరోగ్య బీమా ప్రతి ఒక్కరి జీవితంలో చాలా అవసరంగా మారింది. చిన్న ఆరోగ్య సమస్య వచ్చినా ఆస్పత్రి ఖర్చులు వందల్లో కాదు, వేలల్లో, లక్షల్లో ఉంటున్నాయి. అందుకే చాలా మంది ఆరోగ్య బీమా పాలసీలు తీసుకుంటున్నారు. అయితే, మీరు ఎప్పుడైనా గమనించారా, మొదట పాలసీ తీసుకున్నప్పుడు బీమా ప్రీమియం తక్కువగా ఉంటుంది. కానీ తర్వాత కొన్ని సంవత్సరాల్లో అది భారీగా పెరిగిపోతుంది. ఈ సమస్యకు చెక్ పెట్టేందుకు ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా కొత్త నిబంధనలు తీసుకొస్తోందని తెలుస్తోంది.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
12 | హైదరాబాద్ సోమవారం 25 । ఆగస్టు । 2025



## వాళ్లకి నడుము, బొడ్డు పిచ్చి ఉంది.. సౌత్ ఇండస్ట్రీపై నటి

సౌత్ ఫిల్మ్ ఇండస్ట్రీలో హీరోయిన్ల నడుము అందాలను, బొడ్డును చూపించే 'పిచ్చి' ఉందంటూ బాలీవుడ్ నటి డైసీ షా సంచలన వ్యాఖ్యలు చేసింది. ఒక కన్నడ సినిమాలో హీరోయిన్‌గా నటించిన టైంని గుర్తు చేసుకుంటూ తన అనుభవాలను పంచుకుంది. బాలీవుడ్ కంటే సౌత్‌లో బొడ్డు, నడుమును ఎక్కువగా చూపించడం చూశానని ఆమె చెప్పింది. ముఖ్యంగా, ఒకసారి తాను కన్నడ ఛానెల్ చూస్తుండగా, అందులో ఒక నటుడు హీరోయిన్ నడుముపై పండ్లు వేసి, ఆమె నడుముని సలాడ్‌గా మార్చాడని డైసీ చెప్పుకొచ్చింది.

హీరోయిన్ల నడుము, పొట్టపై కెమెరా క్లోజప్ షాట్లు ఎక్కువగా పెట్టడం అన్ని ఇండస్ట్రీల్లో సాధారణమే అయినా, సౌత్‌లో అవి చాలా ఎక్కువగా ఉంటాయని ఆమె అభిప్రాయపడింది. డైసీ షా వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో విభిన్న స్పందనలు వ్యక్తమవుతున్నాయి. గతంలో నటీమణులు తాప్సీ పన్ను మరియు పూజా హెగ్డే కూడా ఇలాంటి అంశాలపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు.



## శ్రీలీల డ్యాన్స్ నేర్చుకోవడానికి ఇతడే స్ఫూర్తి




టాలీవుడ్ లో టాప్- 5 బెస్ట్ డ్యాన్సర్ల గురించి ప్రస్తావిస్తే, అందులో ఎన్టీఆర్, అల్లు అర్జున్, చరణ్, శ్రీలీల, సాయిపల్లవి పేర్లు ప్రముఖంగా జాబితాలో ఉంటాయి. అయితే జగపతిబాబు జయమ్ము నిశ్చయమ్మురా షోలో డ్యాన్సింగ్ క్వీన్ శ్రీలీల తల్లి గారైన డాక్టర్ స్వర్ణలత కుమార్తెకు సంబంధించిన ఒక ఆసక్తికర విషయం రివీల్ చేసారు. శ్రీలీలను డ్యాన్స్ శిక్షణలో చేర్పించడానికి జూనియర్ ఎన్టీఆర్ ఎలా స్ఫూర్తి నింపారో వెల్లడించారు. షోలో ఎన్టీఆర్ కూచిపూడి నేర్చుకుంటున్నప్పటి ఒక అందమైన స్టిల్ ని షేర్ చేయగా, ఆ ఫోటో వెనక స్టోరీని స్వర్ణలత వివరించారు. నాకు అమ్మాయి పుడితే డ్యాన్స్ నేర్పించాలని స్ఫూర్తి నింపిన క్షణానికి సంబంధించిన ఫోటో ఇది! అని గుర్తు చేసుకున్నారు. అప్పట్లో ఎన్టీఆర్ ని కలిసారా? అని ప్రశ్నించగా, 1997లో అమెరికా లాస్ ఏంజెల్స్- తానా సభల్లో ఒకసారి ఎన్టీఆర్ ని కలిసి మాట్లాడిన విషయాన్ని స్వర్ణలత గుర్తు చేసుకున్నారు. తాను అనుకున్నట్టే శ్రీలీలకు డ్యాన్సులు నేర్పించానని తెలిపారు. చాలా మంది అవకాశాల్ని లాగేసుకుంటున్నావు కదా! అని షో హోస్ట్ జగపతిబాబు శ్రీలీలను ఆటపట్టించారు. ఈ షో ఆద్యంతం శ్రీలీల, ఆమె తల్లిగారైన స్వర్ణలత ఎన్నో ఆసక్తికర విషయాలను మాట్లాడారు. జీ5 ఓటీటీలో ఇది స్ట్రీమింగ్ అవుతోంది. నాగార్జున మొదటి అతిథిగా ప్రారంభమైన ఈ షోని జగపతిబాబు విజయవంతంగా నడిపిస్తున్నారు. శ్రీలీల ప్రస్తుతం టాలీవుడ్, బాలీవుడ్ లో బిజీ ఆర్టిస్ట్. మాస్ జాతర, పరాశక్తి లాంటి చిత్రాల్లో నటిస్తున్న ఈ బ్యూటీ తదుపరి పవన్ కల్యాణ్ సరసన ఉస్తాద్ భగత్ సింగ్‌లోను ఆడిపాడుతోంది. అలాగే బాలీవుడ్ క్రేజీ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఓ ప్రేమకథా చిత్రంలోను శ్రీలీల నటిస్తోంది. యంగ్ హీరో కార్తీక్ తో తెలుగు బ్యూటీ డేటింగ్ గురించి పుకార్లు వచ్చాయి.

## బిగ్ బాస్ 9.. ఈసారి టఫ్ ఫైట్ పక్కా..!




బిగ్ బాస్ సందడి మొదలైంది. బిగ్ బాస్ సీజన్ 9 మొదలవ్వడానికి ముందే బిగ్ బాస్ అగ్నిపరీక్ష అంటూ హౌస్ లోకి వెళ్లే అర్హత ఉన్న కామన్ మ్యాన్ ఎంపిక జరుగుతుంది. దాదాపు వచ్చిన లక్షల కొద్దీ అప్లికేషన్స్ లో బిగ్ బాస్ టీం చాలా కష్టపడి వడకట్టి 45 మందిని సెలెక్ట్ చేశారు. వారిలో 15 మందిని ఫైనల్ చేస్తారు. ఆ 15 మెంబర్స్ లో డిఫరెంట్ టాస్కులు పెట్టి ఫైనల్ 5 ని తీస్తారు. ఆ ఐదుగురు బిగ్ బాస్ హౌస్ లోకి వెళ్లే ఛాన్స్ ఉంటుంది. . బిగ్ బాస్ అగ్నిపరీక్ష షో 3 రోజులుగా నడుస్తుంది. మొత్తం 3 ఎపిసోడ్స్ లో అందరు జడ్జిలు ముందుకొచ్చి వారి టాలెంట్ చూపించారు. కామన్ మ్యాన్ అని చెప్పడమే కానీ రాబోతున్న ఈ ఐదుగురు కామన్ మ్యాన్ ఆల్రెడీ అగ్నిపరీక్షలో తమ టాలెంట్ చూపించడంతో ఫ్యాన్ బేస్ పెరుగుతుంది. తప్పకుండా ఏమాత్రం ఛాన్స్ ఉన్నా వాళ్లకి మంచి ఓటింగ్ వచ్చే అవకాశం కనిపిస్తుంది. బిగ్ బాస్ అగ్నిపరీక్ష షోలో మొదటి 3 ఎపిసోడ్స్ ముగిశాక మొత్తం 45 మందిలో 15 మెంబర్స్ ని ఎంపిక చేయాల్సి ఉంది. ఐతే అందులో ఆరుగురు ఆల్రెడీ 15 మెంబర్స్ లో స్థానం సంపాదించుకున్నారు. జడ్జిలు ఎవరైతే డిజర్వ్ అనిపించారో అలా సిక్స్ మెంబర్స్ ని 15 ప్లేస్ లో పంపించారు. ఆ ఆరుగురికి ముగ్గురు జడ్జిలు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. . ఐతే మిగతా వాళ్లలో కొందరికి రెండు గ్రీన్, ఒక రెడ్.. రెండు రెడ్ ఒక గ్రీన్ వచ్చిన వారున్నారు. వారిలో నుంచి మరో 9 మందిని సెలెక్ట్ చేయాల్సి ఉంది. సో ఇప్పుడు బిగ్ బాస్ అగ్నిపరీక్ష సెకండ్ గేర్ లోకి వెళ్లింది. హెూల్డ్ లో ఉన్న కంటెస్టెంట్స్ కి టాస్కులు పెట్టి వాళ్లలో నుంచి 9 మందిని సెలెక్ట్ చేస్తారు. మరి ఇంతకీ ఆ ఛాన్స్ ఎవరికి వస్తుది.. నెక్ట్ ఏం జరుగుతుంది అన్నది చూడాలి. బిగ్ బాస్ అగ్నిపరీక్ష ద్వారా ఇప్పుడు సెలెక్ట్ అయ్యే ఐదుగురు కామన్ మ్యాన్ కూడా ఈ అగ్నిపరీక్షలో గెలిచారు కాబట్టి వారికి ఫ్యాన్ బేస్ పెరిగే ఛాన్స్ ఉంది. సో హౌస్ లోకి వచ్చే సెలబ్రిటీస్ కి తప్పకుండా వీళ్లు కూడా టఫ్ ఫైట్ ఇస్తారని అనిపిస్తుంది. ఈ సీజన్ సెలబ్రిటీస్ వర్సెస్ కామన్ మ్యాన్ అన్నారు. కానీ చూస్తుంటే అగ్నిపరీక్ష అయ్యే సరికి వీళ్లు కూడా సెలబ్రిటీస్ అయ్యేలా ఉన్నారు.

## నలుగురు సీనియర్లు అలా డివైడ్ అయ్యారా?



సీనియర్ హీరోలు చిరంజీవి, నాగార్జున సినిమాల పరంగా స్టైల్ మార్చిన సంగతి తెలిసిందే. సరికొత్త కాన్సెప్ట్ లతో అలరించే ప్రయత్నం చేస్తున్నారు. స్టోరీల పరంగా పాత ఫార్మెట్ ని వదిలేసి ట్రెండ్ ని ట్టుకుని సినిమాలు చేయడం మొదలు పెట్టారు. అలాగని పూర్తిగా వాటికి దూరం కాలేదు. వాటిని అప్పు డప్పుడు టచ్ చేస్తూ రెండింటిని బ్యాలెన్స్ చేస్తున్నారు. ప్రస్తుతం చిరంజీవి హీరోగా వశిష్ట దర్శకత్వంలో %-%విశ్వంభర తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఇదో సోషియా పాంటసీ థ్రిల్లర్. చిరంజీవికి ఇలాంటి కాన్సెప్ట్ లు కొత్తేం కాదు. గతంలో చేసిన అనుభవం ఉంది. ఇప్పుడదే కథని అడ్వాన్స్ డు టెక్నాలజీతో కొత్తగా చూపించబోతు న్నారు. ఇంట్రెస్టింగ్ స్టోరీ, గ్రిప్పింగ్ స్క్రీన్ ప్లే తో చెప్పబోతున్నారు. ఇప్పుడిదే ట్రెండ్ గా మారింది. సీజీ, విజువల్ ఎఫెక్ట్ కు అధిక ప్రాధాన్యత ఉన్న సినిమా ఇది. రిలీజ్ పరంగా ఆలస్యానికి కారణం కూడా బెస్ట్ క్వాలిటీ ఇవ్వడంలోనే జాప్యం జరుగుతోంది. ఈ కథ కోసం చిరంజీవి లుక్ కూడా మార్చారు. అవసరమైన డైట్...వర్కౌట్లు చేసి లుక్ లో చాలా మార్పులు చేసారు. ఈ సినిమాతో పాటే అనీల్ రావిపూడితో 157వ చిత్రాన్ని పక్కా కమర్శియల్ సినిమాగానూ పూర్తి చేస్తున్నారు. పాత్ర నచ్చితే గ్రీన్ సిగ్నెల్: మరో సీనియర్ నాగార్జున కూడా సినిమాలు చేసే విధానం మార్చారు. కుబేర, కూలీతో తనలో కొత్త యాంగిల్ ని తట్టిలేపిన సంగతి తెలిసిందే. తాను కేవలం హీరో పాత్రలు మాత్రమే కాదు. స్టార్ హీరోల చిత్రాల్లో మనసుకు నచ్చితే కీలక పాత్రలు కూడా పోషిస్తాను? అని ఆ రెండు సినిమాల ద్వారా చెప్పకనే చెప్పారు. నటుడిగా అన్ని రకాల పాత్రల్లో కనిపించాలన్నది నాగ్ ఆశయంగా కనిపిస్తోంది. అలాగని హీరో పాత్రలకు దూరం కాలేదు. ఓవైపు కీలక పాత్రలతో పాటు, హీరోగానూ కొనసాగుతారు? అన్నది నాగ్ లో ఛేంజ్ ని సూచిస్తుంది. బాలయ్య, వెంకీ మార్చాల్సిందే: నాగ్, చిరు తరహాలో ప్రయోగాలు చేయాల్సిన సీనియర్లు మరో ఇద్దరున్నారు. వారే బాలయ్య, వెంకటేష్ లు. స్టోరీల పరంగా వీరిద్దరు ఇంకా ఓల్డ్ ఫార్మెట్ లోనే సినిమాలు చేస్తున్నారనే విమర్శ వినిపిస్తోంది. కొత్త కాన్సెప్టుల్లో కనిపించడంలో ఇద్దరు వెనుకబడే ఉన్నారు అనే వాదన నెట్టింట గట్టిగానే జరుగుతోంది. కొత్త ప్రయోగాల వైపు ఆసక్తి చూపించడం లేదనే విమర్శలొస్తున్నాయి. కలిసొచ్చిన కథలతో పాటు, వైవిధ్యమై కథ, పాత్రల వైపు అడుగులు వేస్తే బాగుంటుంది అన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. దీంతో చిరు, నాగ్ లు ఒకలా...బాలయ్య, వెంకీ రూట్లు మరోలా ఉన్నాయనే చర్చ నెట్టింట మొదలైంది.

## విజువల్ వండర్‌గా జటాధర



సుధీర్‌బాబు, సోనాక్షి సిన్హా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సూపర్ నాచురల్ మైథలాజికల్ థ్రిల్లర్ 'జటాధర'. ఈ పాన్ ఇండియా ద్విభాషా చిత్రానికి వెంకట్ కల్యాణ్, అభిషేక్ జైస్వాల్ దర్శకత్వం వహించారు. పౌరాణిక ఇతివృత్తాలతో గ్రేట్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌ని ఈ సినిమా అందివ్వబోతున్నదని మేకర్స్ చెబుతున్నారు. ఇందులో 'సితార' అనే కీలక పాత్ర పోషిస్తున్నారు నటి దివ్య ఖోస్లా.

ఆమె లుక్‌ను శనివారం మేకర్స్ విడుదల చేశారు. ఈ ఏడాది మోస్ట్ అవైటెడ్ థియేట్రికల్ రిలీజుల్లో 'జటాధర' ఒకటి కానున్నదని, బౌండరీలు చెరిపేసే కాన్సెప్ట్‌తో ఈ సినిమా తెరకెక్కుతున్నదని నిర్మాతలు ఉమేష్‌కుమార్ బన్సాల్, ప్రేర్ణా అరోరా అన్నారు. దేశంలోనే ఓ మైథలాజికల్ ఎపిక్‌గా ఈ సినిమా నిలుస్తుందని మేకర్స్ చెబుతున్నారు.

## పూజా పాపను కాపాడే నాథుడే లేడా..




ఇండస్ట్రీ.. ఒక రంగుల ప్రపంచం. ఇక్కడ ఎవరు ఎప్పుడు గోల్డెన్ లెగ్ అవుతారో.. ఎవరు ఎప్పుడు ఐరెన్ లెగ్ అవుతారో అనేది చెప్పడం ఎవరి వలన కాదు. ఒకప్పుడు గోల్డెన్ లెగ్ అనిపించుకున్నవారే.. ఆ తరువాత ఐరెన్ లెగ్ అనిపించుకుంటారు. ప్రస్తుతం ఇండస్ట్రీలో పూజా హెగ్డే పరిస్థితి అలానే ఉంది. స్టార్ హీరోయిన్ గా ఒక వెలుగు వెలిగిన ఈ చిన్నది.. ఇప్పుడు ఒక్క సినిమా లేక అల్లాడిపోతోంది. మాస్క్ అనే సినిమాతో ఇండస్ట్రీ ఎంట్రీ ఇచ్చింది పూజా. ఆ తరువాత ఒక లైలా కోసం అంటూ నాగచైతన్యతో జత కట్టింది. దువ్వాడ జగన్నాథం సినిమాతో అమ్మడి రేంజ్ మారిపోయింది. ఆ సినిమా ఎలాంటి విజయం అందుకుంది అనేది పక్కనపెడితే పూజా అందానికి ఇండస్ట్రీనే ఫిదా అయ్యింది. ఆ తరువాత నుంచి ఈ ముద్దుగుమ్మ ఏది పట్టుకుంటే అది బంగారం అవ్వడం మొదలుపెట్టింది. అలా అనతి కాలంలోనే స్టార్ హీరోయిన్ గా మారింది. అది మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ వరకు మాత్రమే. ఆ తరువాత సడెన్ ఆమె డౌన్ ఫాల్ మొదలయ్యింది. పాన్ ఇండియా సినిమాల నుంచి చిన్న సినిమాల వరకు.. తెలుగు నుంచి హిందీ వరకు అమ్మడు ఏది ముట్టుకుంటే అది ఫ్లాప్ అవుతూ వచ్చాయి. ౧అరడజనుకు పైగా సినిమాల్లో పూజా నటించింది. ఏ ఒక్కటి ఆమెను మళ్లీ బౌన్స్ బ్యాక్ చేయించలేకపోయాయి. చివరికీ కూలీ కూడా. మోనికా సాంగ్ తో పూజా మళ్లీ రీఎంట్రీ ఇస్తుంది అనుకున్నారు. అందుకు తగ్గట్టే చిన్నది పావులు కూడా కదిపింది. అందులో భాగంగానే దుల్కర్ సల్మాన్ సరసన నటించే ఒక లక్కీ ఛాన్స్ పట్టేసింది. సుధాకర్ చెరుకూరి నిర్మాణంలో దుల్కర్ హీరోగా రవి నేలకుడితి అనే కొత్త దర్శకుడిని పరిచయం చేస్తూ ఒక సినిమా చేస్తున్నారు. ఆ సినిమాకు పూజా సైన్ చేసినట్లు తెలిపింది. గుంటూరు కారం నుంచి తప్పుకున్నాకా పూజా తెలుగులో ఒక్క ప్రాజెక్ట్ కూడా ఓకే చెప్పలేదు. దీంతో దుల్కర్ సినిమాపై అమ్మడు ఎన్నో ఆశలు పెట్టుకుంది. అందుతున్న సమాచారం ప్రకారం దుల్కర్ సినిమా నుంచి కూడా పూజా తప్పుకుందని టాక్. ఆమె తప్పుకోలేదు.. వారే తీసేశారని ఇండస్ట్రీ వర్గాల గుసగుస. పూజా ప్లేస్ లో శృతి హాసన్ ను అనుకుంటున్నారని, త్వరలోనే అధికారికంగా కూడా ప్రకటించనున్నారని టాక్ నడుస్తోంది. ఇదే కనుక నిజమైతే పూజా బ్యాడ్ లక్ ఇంకా కంటిన్యూ అవుతున్నట్టే. ఈ రేంజ్ గా ఫ్లాపుల్లో కూరుకుపోయిన పూజా పాపను పైకి లాగే నాథుడు ఎవరు అని అటు ఇండస్ట్రీ.. ఇటు అభిమానులు వెయ్యి కళ్ళతో ఎదురుచూస్తున్నారు.

## ప్రముఖ కార్టూనిస్ట్, డాక్యుమెంటరీ ఫిల్మ్ మేకర్ శంకు కన్నుమూత




ప్రముఖ కార్టూనిస్టు, డాక్యుమెంటరీ ఫిల్మ్ మేకర్ ఎస్.బి. శంకర్ కుమార్ ఆదివారం ఉదయం కన్నుమూశారు. 1972లో హైదరాబాద్ లో ఏపీ ఎస్.ఎఫ్.సి. (స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్)లో జూనియర్ అసిస్టెంట్ గా కెరీర్ ప్రారంభించారు. బిఎస్సీ, ఎం.ఎ. మేథమెటిక్స్, ఆపై సి.ఎ. చేసిన శంకర్ కుమార్ పిన్నవయసులోనే కార్టూన్లు వేయడం ప్రారంభించారు. అప్పటి ఆంధ్రజ్యోతి సంపాదకులు పురాణం సుబ్రహ్మణ్యం శర్మ ఈయన పేరును షార్ట్ కట్ చేసి 'శంకు'గా మార్చారు. అదే పేరుతో వేల కార్టూన్లు గీసిన శంకు... పలు అంతర్జాతీయ అవార్డులనూ అందుకున్నారు. పశ్చిమ గోదావరి జిల్లా తణుకు కు చెందిన శంకు పూర్తి పేరు సంపర భీమ శంకర కుమార్. ఆయన 1946 డిసెంబర్ 16న జన్మించారు. డాక్యుమెంటరీ ఫిల్మ్ మేకర్స్ గానూ శంకు జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు. దూరదర్శన్ కోసం ఆయన భారతదేశంలో పేరెన్నికన్న కార్టూనిస్టులందరిపై డాక్యుమెంటరీలు తీశారు. బాపు, ఆర్కే లక్ష్మణ్ ), శంకర్ పిళ్ళై, మారియో మిరాండా తదితరులపై 'ఎమినెంట్ కార్టూనిస్ట్స్ ఆఫ్ ఇండియా' పేరుతో లఘు చిత్రాలు తీశారు. అలానే పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ కోసం 'తెలుగు వెలుగులు' పేరుతో గాయని రావు బాలసరస్వతి దేవి, మల్లు స్వరాజ్యం, పాలగుమ్మి విశ్వనాథం, కాపు రాజయ్య, వెంపటి చినసత్యం తదితరులపై వృత్త చిత్రాలను నిర్మించారు. శంకరమంచి సత్యం 'అమరావతి కథలు' లను స్వీయ దర్శకత్వంలో రూపొందించారు. అలానే నేషనల్ ఛానెల్ కోసం మునిమాణిక్యం నరసింహారావు 'కాంతం కథలు' ను 13 ఎపిసోడ్స్ గా రూపొందించారు. దీనికి నాలుగు నంది అవార్డులు వచ్చాయి. ప్రముఖ దర్శకుడు వంశీ రాసిన 'మా పసలపూడి కథలు' ను టీవీ ధారావాహిక రూపొందించారు. ఇది మాటీవీలో ప్రసారమైంది. ప్రముఖ రచయిత సలీం రచనల ఆధారంగా 26 ఎపిసోడ్స్ తో 'సలీం కథలు'ను రూపొందించారు. దీనికి రెండు నంది అవార్డులు వచ్చాయి. అలా మొత్తం ఆయన తొమ్మిది నంది అవార్డులను అందుకున్నారు. బహుముఖ ప్రజ్ఞావంతుడైన శంకు... ప్రముఖ దర్శకుడు బాపు రూపొందించిన 'మిస్టర్ పెళ్ళాం' సినిమాకు సహ నిర్మాతగా వ్యవహరించారు. బాపుతో కలిసి తొమ్మిది చిత్రాలకు పనిచేశారు. వివిధ పత్రికలలో వచ్చిన సీరియల్స్ కూ ఆయన ఇన్ స్ట్రేషన్స్ గీశారు. కార్టూనిస్టుగానూ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న శంకు... 'ఏపీ క్రోక్విల్ అకాడమి'ని స్థాపించి, 'క్రోక్విల్ హాస్యప్రియ' పేరుతో మాస, పక్షపత్రికను పన్నెండేళ్ళ పాటు వెలువరించారు. ఆయన గీసిన కార్టూన్లు సైతం సంకలనంగా వెలువడ్డాయి. ఆగస్ట్ 15న రామసత్యనారాయణ ఏకంగా 15 చిత్రాల నిర్మాణానికి పూనుకున్న సందర్భంలో ఆయన్ని శంకు కలిసి అభినందించారు. డీడీ యాదగిరిలో ఆదివారం ఉదయం శంకు ఇంటర్వ్యూ ఒక పక్క ప్రసారం అవుతున్న సమయంలోనే ఆయన మరణవార్త కార్టూనిస్టులను చేరింది. ఆయన భార్య శోభా శంకర్, ఆంధ్రాబ్యాంక్ లో పదవి విరమణ చేశారు. దూరదర్శన్ లో ఆమె కొంతకాలం న్యూస్ రీడర్ గా సేవలు అందించారు. శంకు మృతికి పలువురు కార్టూనిస్టులు, రచయితలు తీవ్ర దిగ్భాంతిని వ్యక్తం చేశారు.

## ఎవరిదో ఆఖరి పంచ్



**న్యూయార్క్-నవభూమి:** పురుషుల డిఫెండింగ్ చాంపియన్ యానిక్ సినర్, రెండో సీడ్ కార్లోస్ అల్కారజ్ యూఎస్ ఓపెన్‌లో మరోసారి ఫేవరెట్‌లుగా బరిలోకి దిగనున్నారు. ఫ్రెంచ్ ఓపెన్ ఫైనల్లో సినర్‌పై అల్కారజ్ గెలిస్తే.. వింబుల్డన్‌లో అల్కారజ్‌కు సినర్ షాకిచ్చాడు. మరి.. ఆదివారం నుంచి జరిగే ఈ సీజన్ చివరి గ్రాండ్‌స్లామ్‌లో ఎవరిది పైచేయిగా అవుతుందో చూడాలి. అయితే, రెండో పార్శ్వంలో ఉన్న అల్కారజ్‌కు మెద్వెదెవ్, నొవాక్ జొకోవిచ్ రూపంలో కఠిన సవాల్ ఎదురవనుంది. మెయిన్ డ్రాలో తొలి రౌండ్‌లో రిల్లీ ఓప్లేకాతో కార్లోస్ తలపడనున్నాడు. క్వార్టర్స్‌లో మాజీ చాంపియన్ మెద్వెదెవ్‌ను ఎదుర్కోవాల్సి రావచ్చు. మరోవైపు ఏడోసీడ్ జొకోవిచ్ తన 25వ గ్రాండ్‌స్లామ్ కలను నెరవేర్చుకోవాలనే పట్టుదలతో ఉన్నాడు. ఒకవేళ జొకో, అల్కారజ్ ఇద్దరూ ముందుకు సాగితే.. సెమీస్‌లో ఒకరితో ఒకరు తలపడాల్సి ఉంటుంది. గతంలో ఇద్దరి ముఖాముఖిలో జొకో 5-3తో కార్లోస్‌పై పైచేయిగా నిలిచాడు. ఈ ఏడాది ఆస్ట్రేలియన్ ఓపెన్ క్వార్టర్స్‌లో కూడా అల్కారజ్‌ను నొవాక్ ఓడించాడు. మరోవైపు టాప్ సీడ్ సినర్.. తొలి రౌండ్‌లో విట్ కోప్రివా (చెక్)తో ఆడనున్నాడు. అయితే, క్వార్టర్స్‌లో గతేడాది సెమీఫైనలిస్ట్ జాక్ డ్రేపర్‌తో ఆడే చాన్సున్న సినర్‌కు సెమీస్‌లో మూడో సీడ్ జ్వెరెవ్ రూపంలో ముప్పుపొంచి ఉండొచ్చు. నాలుగో సీడ్ టేలర్ ఫ్రిట్జ్, ఐదో సీడ్ డ్రేపర్, బెన్ షెల్టన్, కచనోవ్ కూడా టైటిల్ వేటలో ఉన్నారు.

## ఆదుకొన్న రాఘవి షఫాలీ



**బ్రిస్బేన్-నవభూమి:** రాఘవి బిస్త్ (86), షఫాలీ వర్మ (52) అర్థ శతకాలతో ఆదుకోవడంతో.. ఆస్ట్రేలియా-ఎతో అనధికార టెస్టులో భారత్-ఎ మహిళల జట్టు 254 పరుగుల ఆధిక్యంలో నిలిచింది. మూడో రోజైన శనివారం ఆట ముగేసిసరికి భారత్ రెండో ఇన్నింగ్స్‌లో 260/8 స్కోరు చేసింది. జోషిత (9), టిటాస్ సాధు (2) క్రీజులో ఉన్నారు. అమీ ఎడ్గర్ నాలుగు వికెట్లు పడగొట్టింది. అంతకుముందు ఓవర్‌నైట్ స్కోరు 158/5తో తొలి ఇన్నింగ్స్‌ను కొనసాగించిన ఆస్ట్రేలియా-ఎ 305 పరుగులకు ఆలౌటైంది. మొదటి ఇన్నింగ్స్‌లో భారత్ (299) స్కోరుకు ఆరు పరుగుల ఆధిక్యం నమోదు చేసింది. సియన్నా జింజర్ (103) సెంచరీ సాధించగా.. సైమా 3 వికెట్లు పడగొట్టింది.

## అంతర్జాతీయ క్రికెట్‌కు పుజారా గుడ్‌బై.. హెడ్‌కోచ్ గంభీర్ సహా ఎవరు ఏమన్నారంటే..?



**న్యూఢిల్లీ-నవభూమి:** భారత జట్టు సీనియర్ బ్యాట్స్‌మెన్ ఛతేశ్వర్ పుజారా అంతర్జాతీయ క్రికెట్‌కు ఆదివారం వీడ్కోలు ప్రకటించాడు. సోషల్ మీడియా వేదికగా క్రికెట్‌కు వీడ్కోలు పలుకుతున్నట్లు వెల్లడించాడు. భారత జెర్సీ ధరించడం, జాతీయ గీతం పాడడం, ప్రతిసారీ మైదానంలో అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వడం తనకు ఎంత ప్రత్యేకమైనదో మాటల్లో చెప్పలేనని.. కానీ ప్రతిదానికి ముగింపు ఉంటుందని.. భారత క్రికెట్ నుండి రిటైర్ కావాలని నిర్ణయించుకున్నానని పేర్కొన్నారు. ఇటీవల ఇంగ్లాండ్ పర్యటనలో పుజారా కామెంటేటర్‌గా కనిపించిన విషయం తెలిసిందే. ఇక పుజారా చివరిసారిగా జూన్ 2023లో ఇంగ్లండ్‌లోనే చివరి టెస్ట్ ఆడాడు.



Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**